ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 18.04.2025 | సంపుటి : 11 సంచిక : 269 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



జేఈఈ మెయిన్ సెషన్-2

## ఫైనల్ కీ విడుదల

న్యూఢిల్లీ(జనంసాక్షి):జేఈఈ మెయిన్ సెషన్ 2 ఫైనల్ 'కీ'ని ఎన్‌టీఏ విడుదల చేసింది. ఈ మేరకు ఫైనల్ 'కీ'ని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) ప్రకటించింది. రెండో విడత పరీక్షలను ఏప్రిల్ 2 నుంచి 9 వరకు ఎన్‌టీఏ నిర్వహించిన సంగతి తెలిసిందే. గత జనవరి, ఇటీవల జరిగిన రెండు విడతల పరీక్షల్లోని ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకొని ర్యాంకులు కేటాయిస్తారు. అయితే, జేఈఈ-మెయిన్ పరీక్ష సమాధానాల్లో పలు తప్పిదాలు ఉన్నాయని

మిగతా 2లో..

## ఫ్యూచర్ సిటీలో 'మారుబెనీ' పెట్టుబడి

# రూ.1000 కోట్లు

తెలంగాణలో కార్యకలాపాలకు జపాన్ దిగ్గజ కంపెనీ ఆసక్తి

ఆ దేశ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం

సుమారు 30 వేల మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు

సీఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ



### 'సోనీ'ని సందర్శించిన సీఎం రేవంత్ బృందం

కొత్త ఉత్పత్తుల గురించి ఆసక్తిగా తెలుసుకున్న ముఖ్యమంత్రి

హైదరాబాద్(జనంసాక్షి): సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబెని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబ డితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ-లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం-టె-ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు-ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో

మిగతా 2లో..



వక్ఫ్ ఆస్తుల్లో ఎలాంటి

# మార్పు చేయొద్దు

వక్ఫ్‌కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించొద్దు

పిటిషనర్లు లేవనెత్తిన అంశాలకు వారంరోజుల్లో సమాధానమివ్వాలి

సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

చట్టసవరణపై సమాధానం ఇచ్చేందుకు వారం గడువు కోరిన కేంద్రం

న్యూఢిల్లీ(జనంసాక్షి): వక్ఫ్ సవరణ చట్టం 2025పై దేశసర్వోన్నత న్యాయస్థానం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వక్ఫ్‌పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా..న్యాయస్థానం అందుకు అంగీకరించింది. వక్ఫ్ ఆస్తులు, నియామకాలపై సుప్రీంకోర్టు స్టేటస్ కో విధిస్తూ తదుపరి విచారణను మే 5వ తేదీకి వాయిదా వేసింది.వక్ఫ్ (సవరణ) చట్టం 2025ను సవాల్ చేస్తూ 73 పిటిషన్లు నమోదు కాగా.. గురువారం వరుసగా రెండో రోజూ సుప్రీం కోర్టు వాదనలు వింది. కొన్ని అంశాలతో ప్రాథమిక సమాధానం ఇవ్వడానికి కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వారం గడువు కోరారు.

మిగతా 2లో..

- పోర్టల్‌లో తమ భూమి నమోదు కాలేదని వారే స్వయంగా చెబుతున్నారు
- దేశంలోనే రోల్‌మోడల్‌గా 'భూ భారతి' చట్టం: మంత్రి పొంగులేటి
- పేదలకు చెందిన వేల ఎకరాలను గత ప్రభుత్వం కొల్లగొట్టింది
- గతంలో కాజేసిన భూములపై ఆడిట్ చేసి పేదలకు పంచుతాం
- అసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు ఇస్తామని వెల్లడి

## ధరణిని భారాస నేతలే తప్పుపడుతున్నారు



నారాయణపేట(జనంసాక్షి):ధరణి చట్టం ద్వారా రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు భవిష్యత్తులో రాకుండా భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రైతులకు భద్రత కల్పిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నా రు. భూములున్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రిపొంగులేటి

మిగతా 2లో..



## గ్రూప్-1 నియామకాలు ఆపండి

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక ప్రక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్-1 నియామక ప్రక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్

మిగతా 2లో..

పాతబస్తీలో మెట్రో నిర్మాణంలో చారిత్రక కట్టడాలకు నష్టం కలిగించొద్దు : హైకోర్టు

2లో



## కాశ్మీర్ మా జీవనాడి.. దానిని మర్చిపోలేం

పాక్ ఆర్మీచీఫ్ అసిమ్ మునీర్

ఇస్లామాబాద్(జనంసాక్షి):అంతర్జాతీయ వేదికలపై ఎన్ని మొట్టికాయలు పడినా పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదు. జమ్మూకశ్మీర్ పేరు చెప్పి, భారత్‌ను నిందలపాలు చేయాలని పాకులాడి బోర్లా పడుతున్నా దాని బుద్ధి మారడం లేదు. తాజాగా దాయాది దేశం ఆర్మీచీఫ్ అసిమ్ మునీర్ మళ్లీ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. అది తమ

మిగతా 2లో..

## వట్టిమాటలు కట్టిపెట్టండి

ఆక్రమించుకున్న భూభాగాన్ని ఖాళీచేయండి

పాక్‌కు భారత్ స్ట్రాంగ్ కౌంటర్

2లో

రాహుల్ ఇమేజీని తట్టుకోలేకే

# కుట్ర కేసులు

హైదరాబాద్(జనంసాక్షి):నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు

సోనియా, రాహుల్‌లపై ఈడీ ఛార్జ్‌షీటు నమోదుపై మండిపడ్డ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్

హైదరాబాద్ ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా

మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన

మిగతా 2లో..



దేశంలో కులగణన అడ్డుకోవడానికే సోనియా, రాహుల్‌పై అక్రమ కేసులు

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలే కాంగ్రెస్‌ను గెలిపించుకుంటారు : ఉప ముఖ్యమంత్రి భట్టి

2లో



# 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్

మొదటి దశలో పుప్పాలగూడ పరిసరాల్లో ఏర్పాటుకు చర్యలు

5 లక్షల మంది యువతకు ఉపాధి కల్పన ప్రభుత్వ లక్ష్యం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి

హైదరాబాద్(జనంసాక్షి):పుప్పాలగూడ పరిసరాల్లో సుమారు 450 ఎకరాల్లో మొదటి దశలో ఐటి నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, పరిశ్రమల, రెవెన్యూ శాఖ కీలక అధికారులతో వారు సమావేశం నిర్వహించారు. పుప్పాలగూడ పరిసరాల్లో ఎమ్మెల్యే లు, ఎంపీలు, ఐఏఎస్ అధికారుల కోసం ప్రభుత్వం గతంలో స్థలాలు కేటాయించింది. వీరితోపాటు రెవిన్యూ అధికారులు, స్పెషల్ పోలీస్ మ్యూచువల్ కో-ఆపరేటివ్ సొసైటీ తదితర సొసైటీలకు సుమారు 200 ఎకరాలకు పైచిలుకు భూమిని ప్రభుత్వం కేటాయించింది. పుప్పాలగూడ పరిధిలో సొసైటలకు కేటాయించిన భూములను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అధికారులు సబ్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ భూమికి పక్కనే ఇండస్ట్రియల్

మిగతా 2లో..

## రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదు

సుప్రీం కోర్టు వ్యాఖ్యలపై స్పందించిన ధన్‌ఖడ్

న్యూఢిల్లీ(జనంసాక్షి):శాసనసభలు ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతికి గడువు విధిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ స్పందించారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని వ్యాఖ్యానించారు.శాసనసభలు ఒకటికి రెండు సార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఇటీవల సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా

మిగతా 2లో..



# ప్రభుత్వాన్ని కూలగొట్టం

ఆ అవసరం కూడా మాకు లేదు: కేటీఆర్

ఆ సంస్కృతి కాంగ్రెస్‌దేనని వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి):ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన ఖర్మ తమకు లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."బంగ్లా తరహాలో జనమే రోడ్లపైకి వచ్చి ప్రభుత్వాన్ని పడగొడతారు. ఎంతో మంది నియంతలకు ప్రజలకు గుణపాఠం చెప్పారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నా. మళ్లీ 20 ఏళ్ల వరకు ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయరు. ప్రజలకు కూడా అన్ని విషయాలు అర్థం కావాలి. సీఎం ఆర్థిక దోపిడీ, పర్యావరణ విధ్వంసంపై సిట్టింగ్ జడ్జి లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ చేయాలి. మరొకరు సీఎం స్థానంలో ఉంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో రాజీనామా చేసేవారు. రేవంత్‌రెడ్డికి ధైర్యం ఉంటే భద్రత లేకుండా జనంలోకి వెళ్లాలిమాటల వేట సీఎందే కానీ.. సీఎస్, అధికారులు

మిగతా 2లో..




కొత్త నియామక ప్రక్రియ పూర్తయ్యేవరకు

## వారు బోధన కొనసాగించొచ్చు

పశ్చిమబెంగాల్‌లో టీచర్ల తొలగింపు కేసులో సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ(జనంసాక్షి):పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న 25,753 మంది టీచర్లు, ఇతర సిబ్బంది నియామకం చెల్లుబాటు కాదంటూ ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే అయితే ఈ వ్యవహారంలో కొందరు టీచర్లకు స్వల్ప ఊరట లభించింది. నియామక ప్రక్రియ ద్వారా ఎంపికై, ఎలాంటి ఆరోపణలు లేని, 9-12 తరగతి విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులను కొనసాగించడానికి అనుమతించింది. కొత్త నియామక ప్రక్రియ పూర్తయ్యేవరకు వారు బోధన కొనసాగించొచ్చని చెప్పింది. విద్యార్థులు

మిగతా 2లో..



## టారీఫ్‌ల పెంపుతో అమెరికన్లు ఆదాయ పన్ను కట్టక్కర్లేదు

1870-1913 మధ్యలో దేశంలో ఇన్‌కమ్ ట్యాక్స్ లేదు: ట్రంప్

వాషింగ్టన్(జనంసాక్షి):అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాల నుంచి వసూలుచేయనున్న టారిఫ్‌లపై భారీ అంచనాలు పెట్టుకొన్నారు.దేశానికి ఈ సొమ్ము లభిస్తే ఇప్పటికే ప్రజల నుంచి వసూలుచేస్తున్న ఆదాయపు పన్ను అవసరం ఇక ఉండబోదని అభిప్రాయపడ్డారు. తాజాగా ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాటాడుతూ 1870-1913 మధ్యలో అమెరికాలో ఇన్‌కమ్ ట్యాక్స్ లేదని.. టారిఫ్‌లే ప్రభుత్వ ప్రధాన ఆదాయవనరని వెల్లడించారు. ఆ సమయంలో అమెరికా అత్యంత సంపన్నదేశంగా వర్ధిల్లిందన్నారు. 1880ల్లో మిగులు నిధులు ఖర్చు చేసేందుకు ఓ కమిటీని కూడా ఏర్పాటుచేశారన్నారు. కానీ, 1913లో ఆదాయపు


మిగతా 9లో..

## వచ్చే ఏడాది మార్చి నాటికి నక్సలిజం అంతమవుతుంది

నక్సల్ ఏరివేత మిషన్‌కు సీఆర్‌పీఎఫ్ వెన్నెముక: షా

బోపాల్ (జనంసాక్షి):దేశంలో నాలుగు జిల్లాలకే పరిమితమైన నక్సలిజం వచ్చే ఏడాది మార్చి 31 నాటికి అంతమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. నక్సలైట్ల ఏరివేత మిషన్‌కు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ వెన్నెముక లాంటిదని అభివర్ణించారు. గురువారం మధ్యప్రదేశలోని నీముచ్ జిల్లాలో జరిగిన సీఆర్‌పీఎఫ్ 86వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు మాట్లాడారు. కార్యక్రమానికి రాగానే ముందుగా దేశం కోసం త్యాగం చేసిన సైనికులకు ఆయన నివాళులు అర్పించారు.దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించడంలో సీఏపీఎఫ్, సీఆర్‌పీఎఫ్, ముఖ్యంగా దాని కోబ్రా బెటాలియన్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని అమిత్ షా చెప్పారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో

మిగతా 2లో..



## గ్రూప్-1నియామకాలు ఆపండి

మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు- తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపి-కై-న అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ-జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

### పాతబస్తీలో మెట్రో నిర్మాణంలో

## చారిత్రక కట్టడాలకు నష్టం కలిగొంచొద్దు

**హైదరాబాద్(జనంసాక్షి):** పాతబస్తీలో మెట్రో నిర్మాణ పనులపై తెలంగాణ హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిగింది. యాక్ట్ ఫర్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ వేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది.మెట్రో నిర్మాణం వల్ల చారిత్రక కట్టడాలు దెబ్బతింటున్నాయని ఫౌండేషన్ తన పిటిషన్‌లో పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏఏజీ వాదనలు వినిపించారు. పురావస్తుశాఖ గర్తించిన చారిత్రక కట్టడాలకు నష్టం లేకుండా చూస్తున్నామని ఈ సందర్భంగా ఏఏజీ కోర్టుకు తెలిపారు. చారిత్రక కట్టడాలను కూలగొట్టడం లేదని చెప్పారు. పరిహారం చెల్లించాకే స్థలాలు సేకరించి నిర్మాణాలు చేపడతామని పేర్కొన్నారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయడానికి ఏఏజీ సమయం కోరారు.ధర్మాసనం స్పందిస్తూ.. మెట్రో నిర్మాణ పనుల్లో భాగంగా చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం చేయకూడదని సూచించింది. పురావస్తుశాఖ గుర్తించిన చారిత్రక కట్టడాల వద్ద ఎలాంటి పనులు చేపట్టకూడదని ఆదేశించింది. ఈ నెల 22 లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించిన ఉన్నత న్యాయస్థానం.. పిటిషన్‌పై తదుపరి విచారణను 22కి వాయిదా వేసింది.

## ధరణిని భారాస నేతలే తప్పుపడుతున్నారు

అన్నారు. ధరణిలో తమ భూమి నమోదు కాలేదని భారాస నేతలే చెబుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్‌లో 'భూభారతి'పై ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ధరణి లోపాలను సరిదిద్దాలని మాజీ మంత్రులు కోరుతున్నారు. వివరాలు తప్పుగా నమోదయ్యాయని చెబుతున్నారు. భూభారతి బిల్లు అసెంబ్లీలో పెడితే మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేశారు. పేదలకు అండగా ఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చాం. భూ భారతి చట్టం దేశంలోనే రోల్‌మోడల్ కాబోతోంది. ధరణి అమలులో ఉన్నప్పుడు అధికారుల వద్దకే ప్రజలు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారు. ఒక్క రూపాయి లేకుండా దరఖాస్తు చేసే అవకాశం వచ్చింది. పేదలకు చెందిన వేల ఎకరాలను గత ప్రభుత్వం కొల్లగొట్టింది. గతంలో కొల్లగొట్టిన భూములపై ఆడిట్ చేసి పేదలకు పంచుతాం. అసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు ఇస్తాం. కోర్టులో లేని భూముల సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరిస్తాం. గతంలో పాసు పుస్తకం ప్రకారం కాకుండా భూమి ఎక్కువో.. తక్కువో ఉండేదని పొంగులేటి అన్నారు. అయితే నాటి ధరణికి, నేటి భూభారతికి పోలికే లేదన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పథకాల అమలును ప్రతిపక్షాలు ఓర్వడం లేదన్నారు. ధరణిలో సమస్యలున్నాయి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చెప్పారన్నారు. ధరణిని అడ్డం పెట్టు-కుని బీఆర్ఎస్ లక్షలాది ఎకరాలు కొల్లగొట్టిందని ఆరోపించారు. భూ భారతితో సమస్యలు తీరుస్తామన్నారు పొంగులేటి శ్రీనివాస్. ఒక్క పైసా చెల్లించకుండానే భూ సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. అధికారులే ప్రజల దగ్గరకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు. పేదల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల భూ సమస్యలను తెలుసుకోవడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో నాలుగు మండలాలు పైలట్ ఎంపిక చేసాం. మద్దూరు నేలకొండపల్లి ములుగు కామారెడ్డి జిల్లా కలెక్టర్లు అన్నీ మండల పర్యటించి భూభారతిపై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. మే 1 నుంచి ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని రాష్ట్రవ్యాప్తంగా మిగతా 28 జిల్లాల్లో పైలట్ మండలాలుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారు. జూన్ 2న నాలుగు పైలెట్ మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు. మోడల్ మండలాల మాదిరిగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోకి రెవెన్యూ అధికారులు సందర్శిస్తారని అన్నారు. స్థానిక నాయకులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాహుల్ ఇమేజీని తట్టుకోలేకే కుట్ర కేసులు

చేస్తోందని టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తెరలేపిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని ధర్నా చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసు ఎదుట ఇటీ- కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందుకే ధర్నా చేశామని అన్నారు. ఈ ధర్నాలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరుకి రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. మనీలాండరింగ్ కేసు కక్ష్య సాధింపు చర్యలేనని చెప్పారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదని స్పష్టం చేశారు. మోదీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్‌ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గాంధీ కుటు-ంబం ఏనాడూ కేసులకు భయపడింది లేదని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరూ లేరని చెప్పారు. మోదీకి కనువిప్పు కలిగేలా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని అభివర్ణించారు. దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ అని కొనియాడారు. రాహుల్ సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్ అని చెప్పారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోదీకి రాజకీయ మరణ శాసనం రాశారని ఆరోపించారు. బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ , సోనియా గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోదీ - అమిత్ షాకి అలవాటుగా మారిందని విమర్శలు చేశారు. గుజరాత్‌లో ఏఐసీసీ సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదలైందని అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు అసమానమైనవని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సంగారెడ్డి పోస్టాఫీస్ వద్ద టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు ధర్నా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీటులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాలో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీది క్షమించే గుణం.. మోదీ, అమిత్ షాలది కుట్ర గుణమని ఆరోపించారు.

# ఫ్యూచర్ సిటీలో 'మారుబెనీ' పెట్టుబడి రూ.1000 కోట్లు



తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు- చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ-కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దైసకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

## సోనీ సంస్థను సందర్శించిన సీఎం రేవంత్ బృందం

**హైదరాబాద్(జనంసాక్షి):**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్‌లో సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోని కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలుసుకుంది. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అధికారిక పర్యటనలో భాగంగా సోనీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ఆ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఉత్పత్తులతో పాటు- వారి పని తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్‌పై వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్ఐ మరియు గేమింగ్ రంగాలలో హైదరాబాద్ లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్-టు-- ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీ- ఏర్పాటు- చేయాలనే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన భవిష్యత్తు విజన్ ను వారితో పంచుకున్నారు.

## కొత్త నియామక ప్రక్రియ పూర్తయ్యేవరకు వారు బోధన కొనసాగించొచ్చు

ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది.అలాగే బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌కు ఒక డెడ్‌లైన్ విధించింది. మే 31లోగా కొత్త రిక్రూట్‌మెంట్ డ్రైవ్ కోసం ప్రకటన ఇవ్వాలని ఆదేశించింది. అలాగే ఎంపిక ప్రక్రియ డిసెంబర్ 31లోగా పూర్తికావాలని స్పష్టంచేసింది. "దీనికి సంబంధించి మే 31లోగా రాష్ట్ర ప్రభుత్వం, కమిషన్ అఫిడవిట్ దాఖలు చేయాలి" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆదేశాలు జారీ చేశారు. ఇక ఈ స్వల్ప ఊరట గ్రూప్-సి, గ్రూప్-డి ఉద్యోగులకు వర్తించదు.టీచర్ల నియమకాన్ని రద్దు చేస్తూ ఈనెల ప్రారంభంలో సుప్రీం తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. వీరి నియామక ప్రక్రియ యావత్తూ అక్రమాలతో కూడుకొని ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది. టీచర్లు, ఇతర సిబ్బంది నియామకాన్ని రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు గత సంవత్సరం ఏప్రిల్‌లో వెలువరించిన తీర్పును సుప్రీం ధర్మాసనం సమర్థించింది. ఉద్యోగాలు కోల్పోయిన టీచర్లు, సిబ్బంది ఇప్పటివరకూ తాము పొందిన జీతభత్యాలను తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొంది.మానవీయ కారణాలరీత్యా కొందరు దివ్యాంగులకు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఈ తీర్పు నుంచి మినహాయింపు ఇచ్చి వారు ఉద్యోగంలోనే ఉంటారని స్పష్టంచేసింది. వివాదాస్పదంగా మారిన ఈ నియామకాలు 2016లోనే జరిగాయి. అయితే సుప్రీం ఆదేశాలతో పలు పాఠశాలల్లో టీచర్ల కొరత ఏర్పడింది. విద్యార్థుల చదువుకు అంతరాయం కలుగుతుందంటూ బెంగాల్ ప్రభుత్వం పిటిషన్ వేసిన నేపథ్యంలో ఈ తాజా ఆదేశాలు వెలువడ్డాయి.

## వచ్చే ఏడాది మార్చి నాటికి నక్సలిజం అంతమవుతుంది

సీఆర్‌పీఎఫ్ 400 కి పైగా ఫార్వర్డ్ ఆపరేటింగ్ స్థావరాలను ఏర్పాటు చేసిందని, ఈ కారణంగా ఆ ప్రాంతాలలో హింస 70 శాతానికి పైగా తగ్గిందని చెప్పారు. కోబ్రా కమాండోలు కూంబింగ్‌కు వస్తున్నారని తెలిస్తే అత్యంత భయంకరమైన నక్సలైట్లు కూడా వణికిపోతారని షా అన్నారు. కశ్మీర్ లోయలో ఉగ్రవాదులతో పోరాడటం, ఈశాన్య ప్రాంతంలో శాంతిని నెలకొల్పడం, నక్సలైట్లను కేవలం నాలుగు జిల్లాలకే పరిమితం చేయడం వంటి వాటిలో సీఆర్?పీఎఫ్? సేవలు అసమానమని అమిత్ షా కొనియాడారు. దేశ ఐక్యత ,సమగ్రతను కాపాడటానికి సీఆర్‌పీఎఫ్ చేసిన త్యాగం మరువలేదని అన్నారు. దేశంలో ఎప్పుడైనా అశాంతి వాతావరణం నెలకొంటే అక్కడ సీఆర్‌పీఎఫ్ ఉంటే తాను నిశ్చింతగా ఉంటానని చెప్పారు.సీఆర్?పీఎఫ్ స్థాపించిన దగ్గర నుంచి 2000 మంది సైనికులు దేశ భద్రత కోసం వివిధ రంగాల్లో ఎన్నో తాగాలు చేశారని షా గుర్తు చేశారు.' అమరవీరుల త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోలేము. 2019లో రెండోవసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత దేశంలో వివిధ ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరపుకోవాలని నిర్ణయించాం. సైనికుల సంక్షేమం కోసం బీజేపీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. సైనికుల అభ్యున్నతి, గౌరవం, వారి కుటుంబ కోసం అనేక సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తాం' అని అన్నారు

## ఆ బాలికకు మెరుగైన వైద్యం అందించండి..

### అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్: ఓ దినపత్రికలో ప్రచురితమైన 'అమ్మా అనలేదు.. ఆకలేసినా చెప్పలేదు..' కథనంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు.కోమాలో ఉన్న బాలిక హారిక పరిస్థితిపై సీఎం ఆరా తీశారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు ఆ కుటుంబాన్ని ఆదుకోవడంపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో బాలిక తాత రాందాస్‌తో అధికారులు మాట్లాడారు. మెరుగైన చికిత్స అందిస్తామని ఆయనకు తెలిపారు.నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ పరిధిలో నివాసం ఉంటున్న సిద్ధ్వంతి భర్త రెండున్నరేళ్ల క్రితం మరణించారు. అప్పట్నుంచి ఆమె ఇద్దరు కుమార్తెలతో పుట్టింట్లోనే ఉంటోంది. రెండేళ్ల కిందట చిన్న కుమార్తె హారిక ఇంటి ఎదుట ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. అప్పట్లో నాగార్జునసాగర్‌లోని కమలా నెహ్రూ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. 'రెండో డోసు కుక్కకాటు టీకా వేసిన అనంతరం హారిక వారం పాటు తీవ్ర జ్వరంతో బాధపడింది. జ్వరం ఉన్నప్పుడే మూడో డోసు టీకా కూడా ఇచ్చారు. జ్వరం ఎంతకీ తగ్గకపోవడంతో కమలా నెహ్రూ ఆసుపత్రి వైద్యులు హైదరాబాద్ నల్లకుంట ఫీవర్ ఆసుపత్రికి రెఫర్ చేశారు.అక్కడ చికిత్స పొందుతున్నప్పుడే కుమార్తె కాళ్లు, చేతులు స్పర్శ కోల్పోవడం ఆరంభమైంది. అక్కడి వైద్యులు తర్వాత నిలోఫర్‌కు పంపించారు. తర్వాత కొన్నాళ్లకే పూర్తిగా కోమాలోకి వెళ్లింది. ఒకటిన్నర సంవత్సరం నుంచి నల్గొండ, హైదరాబాద్ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించినా ఫలితం లేకపోయింది. 'నా కుమార్తె ఉలుకుపలుకు లేకుండా ఉంది. అమ్మా అనలేదు.. ఆకలేసినా చెప్పలేదు. పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న నేను ఇప్పటికే వైద్యానికి రూ.లక్షల్లో ఖర్చు చేశా. కదల్లేని బిడ్డ అన్ని అవసరాలు నేనే తీర్చాల్సి రావడంతో ఏ పనికీ వెళ్లలేని పరిస్థితి. ప్రభుత్వం స్పందించి నా కుమార్తె చికిత్సకు సహకరిస్తే రుణపడి ఉంటానని' సిద్ధ్వంతి వేడుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ బాలిక దీన స్థితిపై కథనంపై సీఎం స్పందించారు.



## రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదు

ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. కేసు విచారణ సందర్భంగా కేంద్ర హోంశాఖ సూచించిన 3 నెలల వ్యవధిని.. పరిశీలన నిమిత్తం గవర్నర్లు పంపించిన రాష్ట్రాల బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువుగా విధించడం సముచితమని భావించినట్లు ధర్మాసనం తెలిపింది.

## జేఈఈ మెయిన్ సెషన్-2 ఫైనల్ కీ విడుదల

ఫిర్యాదులు వస్తుండడంపై ఇటీవల స్పందించిన ఎన్‌టీఏ.. తుది 'కీ' వచ్చేవరకు విద్యార్థులు వేచి చూడాలని సూచించింది. తుది 'కీ' మాత్రమే స్కోరును నిర్ణయిస్తుందని, ప్రాథమిక 'కీ'ల ఆధారంగా విద్యార్థులు ఓ నిర్ణయానికి రాకూడదని తెలిపింది.

## దేశంలో కులగణన అడ్డుకోవడానికే సోనియా, రాహుల్‌పై అక్రమ కేసులు

**హైదరాబాద్(జనంసాక్షి):**ఏఐసిసి అగ్ర నేతలు సోనియా, రాహుల్ గాంధీ లపై అక్రమ కేసులు పెట్టి దేశవ్యాప్తంగా కులగణన జరగకుండా అడ్డుకోవాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోడీ చూస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జ్ షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ గురువారం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఏఐసిసి ప్లీనరీ సమావేశంలో ఏఐసిసి అగ్ర నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో తీసుకున్న నిర్ణయాలను చూసి కేంద్రంలో ఉన్న బిజెపి, ప్రధాని మోడీ భయపడుతున్నారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేసి 56 శాతం బీసీలు ఉన్నారని, మిగతా వర్గాల సమాచారాన్ని కూడా లెక్కలతో సహా ప్రకటించి, ఎవరి దగ్గర ఆస్తులు, వనరులు ఉన్నాయో, లెక్కల ద్వారా స్పష్టంగా చెప్పడమే కాకుండా అమలు చేయబోతున్న ఈ విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలన్న రాహుల్ పిలుపుకు మోడీ భయపడు తున్నాడని అన్నారు. మోడీ స్నేహితులైన అంబానీ ఆదానీలకు దోచి పెడుతున్న దేశ సంపద, వనరులు ఇక ముందు తాడిత, పీడిత, అణగారిన వర్గాలకు చెందిన దేశ ప్రజలందరికీ పంచాల్సి వస్తేదేమో..? ఆ పరిస్థితి వస్తే కార్పొరేట్ సంస్థలతో బతుకుతున్న బిజెపి భవిష్యత్తు ఏమవుతుందో అన్న భయం పట్టుకొని, దేశంలో కుల గణన జరగకుండా అడ్డుకోవడానికి చేసిన కుట్రలో భాగంగానే ఏఐసిసి అగ్రనేతలు రాహుల్, సోనియాలపై అక్రమ కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. అదే విధంగా ఎఐసిసి ప్లీనరీలో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే దేశవ్యాప్తంగా ఈవీమిషన్లు కాదు, బ్యాలెట్ పేపర్ కావాలని అడిగారని గుర్తు చేశారు. దేశంలో బ్యాలెట్ పేపర్ లేకుండా ఈవీ మిషన్ల ద్వారా చేస్తున్న కుట్రల వల్ల సామాన్య లందరికీ ప్రజాస్వామ్యంపై నమ్మకం పోతున్నదని, బ్యాలెట్ పేపర్లో తిరిగి తీసుకురావాలని ఎఐసిసి ప్లీనరీలో తీసుకున్న నిర్ణయానికి మోడీ ప్రభుత్వానికి భయం పట్టుకుందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో గుజరాత్ కు వస్తున్నాం కాచుకో మోడీ అని రాహుల్ చేసిన సవాల్ కు బిజెపి నాయకులు, మోడీ భయపడి రాహుల్ గాంధీని అడ్డుకోవడానికి చేసిన కుట్రలో భాగంగానే అక్రమ కేసులను పెట్టి ఈ.డి విచారణ పేరిట వేధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

# వక్ఫ్ ఆస్తుల్లో ఎలాంటి మార్పు చేయెుద్దు

తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని తెలిపారు.ఈ క్రమంలో.. వక్ఫ్ ఆస్తుల్లో ఎలాంటి మార్పు చేయొద్దని సీజేఐ నేతృత్వంలోని బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. "వక్ఫ్ బోర్డులో నూతన నియామకాలు చేయొద్దు. వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించొద్దు. వక్ఫ్, వక్ఫ్ బై యూజర్ ఆస్తులను డీ నోటిఫై చేయొద్దు వక్ఫ్ ఆస్తులు, నియామకాలపై స్టేటస్ కో విధిస్తున్నాం. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలకు వారం రోజుల్లో సవివర రిప్లై దాఖలు చేయాలి. మరో ఐదు రోజుల్లో రిజైండర్ దాఖలు చేయాలి" అని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌ల త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. అంతకు ముందు..వక్ఫ్ పిటిషన్ల విచారణను లైవ్ టెలికాస్ట్ కోరుతూ సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ లేఖ రాసింది. బుధవారం విచారణ టైంలో కిక్కిరిసిపోయిన కోర్టు హాల్‌లో కనీసం నిలబడటానికి కూడా స్థలం సరిపోలేదని, ఊపిరి ఆడక ఇద్దరు లాయర్లు స్పృహ కోల్పోయారని లేఖలో ప్రస్తావించింది. కాగా (సవరణ) బిల్లుపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలపై ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు వైఖరి దేశవ్యాప్తంగా ముస్లింలకు ఊరట కలిగించిందన్నారు. న్యాయ వ్యవస్థపై విశ్వాసం మరింత బలోపేతం చేసిందన్నారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంలో జరిగిన పరిణామాలను స్వాగతిస్తున్నామన్నారు. అధికారంలోకి రాగానే వక్ఫ్ చట్టాన్ని అడ్డుకుంటాం. బీహార్‌ను వక్ఫ్ అల్లర్లతో మరో బెంగాల్(ముర్షిదాబాద్)గా మార్చాలని వాళ్లు(కేంద్రంలోని బీజేపీ) అనుకుంటున్నారు. ఆర్జేడీ నాయకత్వంలో అది అయ్యే పని కాదు అని తేజస్వి యాదవ్ అన్నారు. వక్ఫ్ చట్టం దేశ ప్రజల మధ్య ఐక్యతను క్రమంగా తుడిచిపెట్టేందుకేనని కేంద్రంలోని ఎన్డీయే సర్కారు వక్ఫ్ సవరణ చట్టం తెచ్చిందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆరోపించారు. ఇది ఫెడరలిజాన్ని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను ఉల్లంఘించడమేనని అన్నారాయన. రాజ్యాంగ విరుద్ధమైన ఈ చర్య ద్వారా.. ఆరెస్సెస్, బీజేపీలు వక్ఫ్ చట్టం ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నాయని విమర్శించారు. రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ చట్టం అడ్డుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఇండియా కలిసి రావాలని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పిలుపు ఇచ్చారు. సొంత దేశంలో ముస్లింలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మోదీ ప్రభుత్వం.. సౌదీ అరేబియా, దుబాయ్ లాంటి పశ్చిమ ఆసియా దేశాల నుంచి ఆతిథ్యం మాత్రం స్వీకరిస్తున్నారని మండిపడ్డారు. ఏకతాటిపైకి వచ్చి వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి పార్టీలు పోరాడాలని ఆమె అంటున్నారు.

## 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్

కార్పొరేషన్ కు సంబంధించిన సుమారు 250 ఎకరాల విస్తీర్ణం ఉన్నట్లుగా అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. మొత్తంగా మొదటి దశలో ఐటి నాలెడ్జ్ హబ్ అభివృద్ధికి సుమారు 450 ఎకరాలు అందుబాటులో ఉంది అని చెప్పారు. మొదటి దశలో ఏర్పాటు చేయబోతున్న ఐటీ హబ్ ద్వారా ఐదు లక్షల మంది యువతకు ఉపాధి లభిస్తుందని అధికారులు మంత్రుల బృందానికి సూచించారు.కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో హైటెక్ సిటీకి శంకుస్థాపన జరిగింది, ఆ తర్వాత నాలెడ్జ్ హబ్ ఏర్పాటయింది, ఆ తర్వాత ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ రూపు దిద్దుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగాల్లో వచ్చిన ప్రతి మార్పులో హైదరాబాద్ భాగస్వామి అయిందని, ఇప్పుడు కూడా ఐటీ రంగంలో %ూ×% టెక్నాలజీలో వేగంగా వస్తున్న మార్పును హైదరాబాద్ అందిపుచ్చుకోవాలని మంత్రుల సబ్ కమిటీ నిర్ణయించింది. హైదరాబాద్ ఆర్థిక అభివృద్ధిలో సుస్థిర స్థానాన్ని ఇప్పటికే సాధించింది, హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకోవడం సాధ్యం కాదని ఆర్థికవేత్తలు స్పష్టం చేసిన విషయాన్ని మంత్రులు చర్చించారు. అభివృద్ధిని కొనసాగించే క్రమంలో పుప్పాలగూడలో 450 ఎకరాల్లో నాలెడ్జ్ హబ్ అభివృద్ధి చేస్తూ దశాబ్దాలుగా కొనసాగుతున్న హైదరాబాద్ ప్రగతిని వేగవంతం చేయాలని నిర్ణయించారు.

## ప్రభుత్వాన్ని కూలగొట్టం

బలవుతున్నారు. ఐఏఎస్, అటవీ అధికారుల వంతైంది.. ఇతర అధికారులూ జాగ్రత్తగా ఉండాలి. రేవంత్‌రెడ్డి సైన్యంలా కొందరు పోలీసులు వ్యవహరిస్తున్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం. రేవంత్‌రెడ్డి ప్రైవేటు ముఠాలా పని చేస్తున్న పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు ఎండగట్టింది.భాజపాకు చిత్తశుద్ధి ఉందా? లేదా? అనే దానిపై నెలాఖరు వరకు ఎదురుచూస్తాం. నెలాఖరులో భారాస భేటీ తర్వాత కేంద్ర ప్రభుత్వ సంస్థల వద్దకు వెళ్తాం. ఆధారాలతో సహా వాటికి అందజేస్తాం. అప్పటికీ స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో భాజపాను ఎండగడతాం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని భాజపా కాపాడుతోందని చెప్పాల్సి వస్తుంది. సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆర్థిక దోపిడీ, పర్యావరణంపై దాడి విషయంపై ప్రధాని స్పందించాలి. స్పందించకపోతే ఆయనకు కూడా పాపంలో వాటా ఉందని భావించాల్సి వస్తుంది. చిత్తశుద్ధి ఉంటే రేవంత్‌రెడ్డి బయటకు రావాలి. ఫార్ములా ఈ రేసులో మంత్రిగా విధాన నిర్ణయాలు తీసుకున్నా అని చెప్పా.. అంతేకానీ అధికారులను బలి చేయలేదు. ఫార్ములా ఈ రేసులో అభ్యంతరం ఉంటే నేను బాధ్యత తీసుకుంటా" అని కేటీఆర్ తెలిపారు.

## కాశ్మీర్ మా జీవనాడి.. దానిని మర్చిపోలేం

జీవనాడి అని, దానిని మర్చిపోలేమని వ్యాఖ్యానించారు. ఇస్లామాబాద్‌లో ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్‌లో మునీర్ మాట్లాడారు. "విదేశాల్లో నివసిస్తోన్న పాకిస్థానీయులంతా దేశ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోకూడదు. మీరు మీ పిల్లలకు పాక్ స్టోరీ చెప్పాలి. హిందువులతో పోలిస్తే మనం భిన్నమని మన పూర్వీకులు భావించారు. మన సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, ఆశయాలు భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం ఏర్పాటు కోసం మన పూర్వీకులు ఎంతో పోరాడారు. ఈ స్టోరీని తర్వాత తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం దృఢంగా ఉంటుంది" అని మాట్లాడారు."ఉగ్రవాద కార్యకలాపాల వల్ల పాకిస్థాన్‌కు పెట్టుబడులు రాకపోవచ్చని చాలామంది భయపడుతున్నారు. ఉగ్రవాదులు దేశ భవిష్యత్తును హరించగలరని మీరు భావిస్తున్నారా..?"అంటూ భారత సైన్యాన్ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. పాక్‌కు బలోచిస్థాన్ గర్వకారణమన్నారు. అలాగే కశ్మీర్ గురించి మాట్లాడుతూ.. "ఈ విషయంలో మా వైఖరి స్పష్టం. కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం" అంటూ బీరాలు పలికారు.

## వట్టిమాటలు కట్టిపెట్టండి

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**కశ్మీర్ గురించి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. చట్టవిరుద్ధంగా ఆక్రమించిన భూభాగాన్ని ఖాళీ చేయడమే కశ్మీర్‌తో దాయాదికి ఉన్న సంబంధమని స్పష్టం చేసింది."విదేశీ భూభాగం జీవనాడి ఎలా అవుతుంది..? కశ్మీర్ భారత భూభాగం" అని తేల్చిచెప్పింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడారు పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మాట్లాడుతూ.. "కశ్మీర్ విషయంలో మా వైఖరి సరైనది. ఆ ప్రాంతం మా జీవనాడి. దానిని మేం మర్చిపోలేం" అని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే భారత్ స్పందన వచ్చింది. ఈ అంశంలో మనదేశం ఎప్పటికప్పుడు తన వైఖరిని బలంగా వినిపిస్తోంది.పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ (%=ఖుఅఖ్ష్ర వాఅఅస్త్రష్ర%) వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పొరుగుదేశం అక్కడ ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నడిపిస్తోందని ఆరోపించారు. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు. అందుకే ఆ ప్రాంతంలో ఉగ్రవాద వ్యాపారాన్ని సాగిస్తోందన్నారు. ఇటీవల ఐరాస వేదికగా భారత్ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితిలో శాంతి పరిరక్షణ సంస్కరణలపై జరుగుతున్న చర్చల్లో జమ్మూకశ్మీర్‌పై అనవసర ప్రస్తావన తీసుకొచ్చిన దాయాదికి న్యూఢిల్లీ గట్టిగా చురకలంటించింది."భారత కేంద్రపాలిత ప్రాంతమైన కశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధి మరోసారి అనవసర వ్యాఖ్యలు చేశారు.

# ‘కొత్త’ తరహా రాజకీయం!

- హాట్ టాపిక్‌గా దుబ్బాక ఎమ్మెల్యే వ్యవహార శైలి
- సైలెంట్ పాలిటిక్స్ నుండి ట్రేడింగ్ పాలిటిక్స్‌లోకిజజ
- రాజకీయం కోణం లేదు ... కేవలం నాది అభివృద్ధి కోణమేనని ఉద్ఘాటన

చాడ వేణుగోపాల్ రెడ్డి (జనంసాక్షి, ప్రత్యేక ప్రతినిధి)

**దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఇటీవల తరుచు వార్తల్లో నిలుస్తున్నాడు. సౌమ్యుడు, వివాదరహితుడుగా పేరున్న కొత్త ప్రభాకర్ రెడ్డి.. ఎవరూ ఊహించని విధంగా తన వ్యాఖ్యలతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హీట్ పుట్టిస్తున్నాడు. కొన్ని రోజులుగా ప్రభాకర్ రెడ్డి వ్యవహారశైలి ‘కొత్త’ పంథాలో గేర్లు మార్చుకుంటూ రాజకీయాలు చేస్తున్నాడని చెప్పుకుంటున్నారు. అసలు ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి కొత్త రూటులో చేస్తున్న రాజకీయాలపై జనంసాక్షి కథనం..**

కొత్త ప్రభాకర్ రెడ్డి పేరు చెప్పగానే మాజీ సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా బీఆర్ఎస్ పార్టీ నుండి 2014, 2019లో మెదక్ పార్లమెంట్ నుండి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీలో విజయం సాధించిన వ్యక్తిగా రికార్డులకెక్కిన వ్యక్తి గుర్తుకొస్తాడు. రెండు పర్యాయలు మెదక్ ఎంపీగా పనిచేసినా తర్వాత 2023లో దుబ్బాక నియోజకవర్గం నుండి శాసనసభ్యుడుగా పోటీ చేశాడు. ఈ ఎన్నికల ప్రచార సమయంలో కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన కత్తి దాడి తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దాడి కారణంగా కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రచారానికి దూరంగా ఉన్నప్పటికి ప్రభాకర్ రెడ్డికి జనాల్లో ఉన్న మంచిపేరు, పకడ్బందీ పోల్ మెనేజ్‌మెంట్‌లో కారణంగా కాంగ్రెస్ పార్టీ గాలిలోనూ భారీ మెజార్టీతో విజయం సాధించాడు. 2024 జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపీ అభ్యర్థిగా స్థానికుడు, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు బరిలో ఉన్నప్పటికి దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిఅర్ఎస్ పార్టికి సుమారు 15 వేల మెజారిటి సాధించి తన పట్టును నిలుపుకున్నాడు. సిద్దిపేట లాంటి నియోజకవర్గంలో కేవలం 2 వేల మెజార్టీ మాత్రమే వచ్చి...బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయినా ఈ ఎన్నికల్లో సైతం కొత్త ప్రభాకర్ రెడ్డి బిఅర్ఎస్ పార్టీని ముందుండి నడిపించి మంచి మెజారిటి వచ్చేలా క్రషిచేశాడు. కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రసుత్తం సిద్ధిపేట జిల్లా బిఅర్ఎస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలను కుడా నిర్వహిస్తున్నాడు. కొత్త ప్రభాకర్ రెడ్డి సౌమ్యుడిగా ఉంటూ పార్టీలకు అతీతంగా అందరితో కలుపుగోలుగా ఉండటంతో ప్రజల్లో మంచి పేరును సంపాదించారు.

### అప్పుడు సైలెంట్ పాలిటిక్స్.. ఇప్పుడు ట్రెండింగ్ పాలిటిక్స్

అయితే పదేళ్లు మెదక్ ఎంపీగా ఉన్నప్పుడు పొలిటికల్‌గా సైలెంట్ మోడ్ లో ఉన్న కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక ఎమ్మెల్యేగా మాత్రం ట్రెడింగ్ లో ఉంటున్నాడు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా కొత్తలో మెదక్ జిల్లా బిఅర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చర్చకు తెరలేపాడు. ఈ నెల 2న దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసం మరోసారి సీఎం రేవంత్ రెడ్డి ని ఒంటరిగా కలిశాడు. దుబ్బాక నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరాడు. దుబ్బాక లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, హబ్సీపూర్ నుండి దుబ్బాక వరకు రోడ్డు విస్తరణతోపాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

దుబ్బాక నియోజకవర్గం పూర్తిగా వెనుకబాటుకు గురైందని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలోనూ దుబ్బాక నియోజకవర్గానికి చెప్పుకోదగిన స్థాయిలో నిధులు రాలేదని, సీఎం రేవంత్ రెడ్డి దుబ్బాక అభివ్రద్ధి నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉందని చెప్పి సంచలనం రేపాడు. సీఎం రేవంత్ రెడ్డికి పాజిటివ్‌గా ఓ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాట్లడటం పెద్ద చర్చకు దారితీసింది. సీన్ కట్ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవాలని ప్రజలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు కోరుకుంటున్నారని ఇటీవల కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద దుమారం లేపాయి. ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు సహా కాంగ్రెస్ నాయకులు కౌంటర్ చేశారు. ఈ రెండు సంధర్భాల్లో కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు భిన్నంగా ఉన్నప్పటికీ యాదృచ్ఛికంగానా? లేక ఏదైనా వ్యూహంలో భాగంగా ఈ తరహా వ్యాఖ్యలను చేసేదని చర్చ అంతటా జరుగుతోంది. అయితే స్థానికంగా దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోణం గానీ, స్థానిక రాజకీయాలను కోణంలో మాత్రమే ఇలా మాట్లాడవల్సివచ్చిందా? అని చర్చించుకుంటున్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస రెడ్డితో ప్రొటోకాల్ విషయంలో తరుచూ సమస్యలు తలెత్తున్నాయి.



కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి డిపాజిట్ రాని చెరుకు శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి పనుల్లో జోక్యం చేసుకొవడం తలనొప్పిగా మారింది. అందుకే ప్రభాకర్‌రెడ్డి రాజకీయాల్లో ఇప్పటి వరకు సిన్సియర్‌గా ఉన్నానని.. అలా ఉంటే కుదరటం లేదని, దురుసుగా, దూకుడుగా ఉంటే ఎలా ఉంటుందో చూపిస్తానంటూ వ్యాఖ్యలు చేసాడని చెబుతున్నారు.

మాజీ సీఎం కేసీఆర్ అత్యంత సన్నిహితుడిగా పేరున్న కొత్త ప్రభాకర్, మరోవైపు ప్రసుత్త సీఎం రేవంత్‌రెడ్డితో మంచి సంబంధాలను కొనసాగించడం వల్ల కొత్త ప్రభాకర్ రెడ్డి ద్వారా దుబ్బాక ప్రాంతానికి అభివృద్ధి పరంగా మంచి జరుగుతుందని అతని అనుచరులు చెబుతున్నారు. దుబ్బాక ప్రాంత సమస్యల పరిష్కరం కోసం అన్ని వ్యవహారాలను చక్క బెడుతు, ప్రయత్నాలు చేస్తున్నాడని చెబుతున్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధేలక్ష్యంగా కొత్త ప్రభాకర్ రెడ్డి రాజకీయాలను చతురతతో పని చేస్తున్నడని చెబుతున్నారు.

**దుబ్బాక సమగ్రాభివృద్ధే నా ఏకైక అజెండా**
**- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

దుబ్బాక ప్రాంతంలో వెనుకబాటు తొలగించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడానికి సీఎం రేవంత్ రెడ్డిని కలిశాను. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉంటాయి. ఎమ్మెల్యేగా దుబ్బాక ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తూనే ఉంటా. ప్రతిది రాజకీయం కోణంలో చూడటం సరికాదు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని తాను అనలేదని, కేవలం తను జన బహుళ్యంలో ప్రజలు , రియల్ ఎస్టేట్ వ్యాపారులు ,పారిశ్రామిక వేత్తలు కాంగ్రెస్ పార్టీ వల్ల ఇబ్బందులు పడుతున్నామనే విషయాన్ని, వారి మాటలను మాత్రమే చెప్పాను. ప్రభుత్వాన్ని కూల్చే ఉద్ధేశాలను ఆపదించవద్దు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి సొంత నాయకుల మధ్యే సమన్వయం లేదు. వారే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. ముందు కాంగ్రెస్ నాయకులు డైవర్షన్ పొలిటిక్స్ చేయకుండా పరిపాలనపై దృష్టి పెట్టి ప్రజలకు ఇచ్చిన హమీలను పూర్తిగా నెరవేర్చాలని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పాలనపై విసిగిపోయి ఉన్నారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారు.

## కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

- మూడు షిఫ్టుల్లో ముమ్మరంగా పనులు

**అచ్చంపేట, ఏప్రిల్17 (జనంసాక్షి) :** శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం మూడు షిఫ్ట్‌లుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నామని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వెల్లడించారు. ఘటన జరిగి 54 రోజులుగా గడుస్తున్నా గల్లంతైన వారి జాడ తెలియరాకపోవడంతో కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎస్‌-ఎల్‌బీసీ చేపట్టిన సహాయక చర్యలపై ప్రత్యేక అధికారి గురువారం కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ తెలుసుకునేందుకు డీ-1, డీ- 2 ప్రాంతాలలో అన్వేషణ జరిగిందని, ప్రస్తుతం డీ-2 ప్రాంతంలో పూర్తిస్థాయిలో మట్టి తవ్వకాలు, టీ-బీఎం కత్తిరింపు పనులు కొనసాగుతున్నాయని వివరించారు. డీ-2 ప్రాంతంలో 5 ఎస్కవేటర్ల సహాయంతో పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ , అత్యధికంగా ఉన్నటు-వంటి మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా టన్నెల్ బయటకీ పంపుతున్నామని వెల్లడించారు. ఊట నీటిని నిర్విరామంగా బయటకు పంపించేస్తున్నట్లు- తెలిపారు. టన్నెల్ లోపల ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని నిషిద్ధ ప్రదేశంగా గుర్తించి కంచె ఏర్పాటు- చేసినట్లు-, టన్నెల్ నిపుణులు ప్రమాద ప్రదేశాన్ని నిరంతరం పరిశీలనలో ఉంచినట్లు-, సహాయక చర్యల్లో పాల్గొంటు-న్న సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచించినట్లు- పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కేంద్ర రాష్ట్ర సహాయక బంధాల ఉన్నతాధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ టీచర్ల గాంధీభవన్ ముట్టడి

- పోస్టులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్



**హైదరాబాద్, ఏప్రిల్17 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ గాంధీభవన్‌ను ముట్టడించారు. మొత్తం 12 విశ్వవిద్యాలయాల్లో సుమారు 1,400 మంది కాంట్రాక్ట్ టీచర్లు పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీ-చర్స్ జేఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ సామర్ల విజయేందర్ రెడ్డి నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేస్తామని చెప్పిన మాటలను మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది గడుస్తున్నా, ఈ విషయంపై ఏ ఆలోచన కనిపించడం లేదని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంట్రాక్ట్ టీ-చర్లు తీవ్ర అనిశ్చితిలో ఉన్నారని, తమ కుటు-ంబాలను పోషించలేని దుస్థితి నెలకొన్నదని ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు కూడా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, అందుకే చివరికి రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇప్పటి-కై-నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, తమ హామీలను నిలబెట్టు-కుని యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేయాలని వారు కోరారు. లేకపోతే, తమ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## విద్యార్థులు కష్టపడి చదివి మంచిపేరు తెచ్చుకోవాలి





- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల నాగోల్ లో జరిగిన వార్షికోత్సవం లో హాజరై ప్రసంగించారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల మీద వుంది అని విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా వుండి కష్టపడి చదవాలి అని అన్నారు. విద్యా రంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. చదువుల్లో , క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, సీఐ సూర్య నాయక్ స్కూల్ చంద్ర శేఖర్ అజాద్, సత్యనారాయణ గౌడ్ , కన్న గౌడ్ చిరంజీవి గౌడ్ , రవి కుమార్, హెడ్ మాస్ట్రెస్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు రవికుమార్, కట్ట ఈశ్వరయ్య విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## కెటిఆర్‌కు మతి భ్రమించింది

- అందుకే చిల్లర మాటలు మాట్లాతున్నాడు
- నోరు అదుపులో పెట్టుకోకుంటే శాస్తి తప్పదు
- కెటిఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**హైదరాబాద్, ఏప్రిల్17 (జనంసాక్షి) :** ప్రజా ప్రభుత్వం పైన కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని ప్రభుత్వ విప్ బీర అయిలయ్య విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారం పోయిందన్న అక్కసుతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని, కేటీఆర్ వెకిలి చేష్టలతో మాట్లాడుతున్నాడని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు.

కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో..లేకుంటే నాలుక కోస్తామని, అవినీతి డబ్బుతో పెట్టిన పింకీ మీడియా తో ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చేస్తున్నాడని మండిపడ్డారు. చిల్లర మల్లర రాజకీయాల్లో చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో తిరగనివ్వరని, పేదలకు సన్నబియ్యం ఇస్తు పేదోడి బువ్వ పెడుతుంటే ఓర్వలేక ప్రభుత్వాన్ని పడగొడతామని నీచాతి నీచంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం గురించి, ముఖ్యమంత్రి గురించి మరోసారి మాట్లాడితే గ్రామాల్లో ప్రజలు రాళ్లతో కొడతారు..జాగ్రత్త అని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు. ప్రజా ప్రభుత్వాన్ని కూల్చుతామని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడని, రియల్టర్లు, బ్రోకర్లు, భూ స్కాంలు చేసిన వారు చందాలు ఇస్తున్నరని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనమని చందాలు ఇస్తున్నారని మాట్లాడుతున్నాడని, మీ లాగా సంతలో పశువుల్లా మా ఎమ్మెల్యేలు అమ్ముడుపోరు.. ప్రజలు ఎన్నుకున్న నిఖార్సైన ఎమ్మెల్యేలు అని ఆయన వ్యాఖ్యానించారు. మా ఎమ్మెల్యేలు ఎవరూ అమ్ముడు పోవడానికి సిద్ధంగా లేరని, నీ నాయకత్వం నచ్చకనే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మా పార్టీకి వచ్చారన్నారు. ధరణితో భూములను కొల్లగొట్టి ఆ డబ్బుతో ఎమ్మెల్యేలను కొనాలని కేటీఆర్ చూస్తున్నాడి ఆయన మండిపడ్డారు. కేటీఆర్..నీ అయ్య జేజమ్మ దిగివచ్చినా పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది...రాసి పెట్టుకో అని, అసెంబ్లీ ఎన్నికల్లో బొందపెట్టారు.. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చిన సిగ్గు రాలేదన్నారు.



## సచివాలయ ముట్టడికి పార్ట్ టైమ్ అధ్యాపకుల యత్నం

**హైదరాబాద్, ఏప్రిల్17 (జనంసాక్షి) :** సచివాలయం వద్ద ఉద్రిక్తత నెలకొన్నది. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో 21న సవరించాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీల పార్ట్‌టైం అధ్యాపకులు సెక్రటేరియట్‌ను ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సెక్రటేరియట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, పార్ట్-టైం లెక్చరర్లకు మధ్య వాగ్వాదం, స్వల్ప తోపులాట జరిగింది. అనంతరం వారిని వానుల్లో ఎక్కించి అక్కడి నుంచి తరలించారు. ఈ సందర్భంగా తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్సిటీ-ల్లో 900 మంది పార్ట్-టైం అధ్యాపకులు ఉన్నారని, జీవో 21 ప్రకారం రెగ్యులర్ అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తే తమ ఉద్యోగాలు పోతాయన్నారు. దీంతో తమ కుటు-ంబాలు రోడ్డుపాలు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. అధ్యాపక నియామకాల్లో పార్ట్-టైం అధ్యాపకులకు ప్రథమ ప్రాధాన్యం కల్పించాలని కోరారు. జీవో 21కి వ్యతిరేకంగా పార్ట్ -టైమ్ అధ్యాపకులు గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే.

## కడియం లక్ష్యంగా బిఆర్ఎస్ విమర్శలు

- పరస్పర విమర్శలతో రాజకీయ కాక



**జనగామ, ఏప్రిల్17 (జనంసాక్షి) :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయం వేడెక్కింది. నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. కడియం కాంగ్రెస్‌లో చేరడంతో బిఆర్ఎస్ నేతలు విమ్శలకు పదను పెడుతున్నారు. ప్రధానింగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యలు అదేపనిగా విమర్శలు చేయడం, దానికి ధీటుగా కడియం శ్రీరి ఎదురదాడికి దిగడంతో రాజకీయం రక్తి కడుతోంది. ఇంతకాలం వరకూ భాయ్ భాయ్ అంటూ తిరిగిన నేతలు.. ఒక్కసారిగా మెడలో కండువా మారడంతో బద్ద శత్రువులైపోయారు. మొన్నటి వరకూ కలుపుగోలుగా తిరిగిన నేతలు మాటల దాడి చేసుకుంటున్నారు. వరంగల్ ఎంపీ సీటు విషయంలో పార్టీ మారిన కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. ఈ క్రమంలో కడియం శ్రీహరికి డాక్టర్ రాజయ్య సవాల్ విసిరారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. త్వరలో కడియం విదేశీ ఆస్తుల వివరాలు బయటపెడతానన్నారు. కడియంపై మాజీ మంత్రి దయాకర్ రావు సెటైర్లు వేశారు. కడియం జీవిత చరిత్ర మొత్తం తన చేతిలో ఉందన్నారు. టైం వచ్చిన రోజు బయటపెడతాన్నారు. కడియం శ్రీహరి వల్ల కాంగ్రెస్‌కి త్వరలో పెనుప్రమాదం పొంచి ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. 2, 3 నెలల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఉప ఎన్నికలు వస్తాయంటున్నారు. సుప్రీం తీర్పుతో కడియంకు కూడా నోటీసులు వస్తాయన్నారు. ఆయన మాజీ కాక తప్పదని అంటున్నారు. అయితే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్యపై మండిపడ్డారు కడియంశ్రీహరి. లిఫ్ట్ ఇరిగేషన్‌లో పల్లా లంచాలు తీసుకుంటే.. దళితబంధులో రాజయ్య లంచాలు తీసుకున్నారని ఆరోపించారు కడియం. వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ వర్సెస్ కడియం అన్నట్లుగా మారింది రాజీయం. కడియం టార్గెట్‌గా బీఆర్ఎస్ నేతలు ప్రచారం మొదలెట్టారు. ఈవిమర్శల దాడి ముందుముందు ఇంకెత వరకూ వెళ్తోందో చూడాలి.

## జీడిమెట్లలో విషాద ఘటన

- పిల్లను నరికి ఆత్మహత్యచేసుకున్న తల్లి

**హైదరాబాద్, ఏప్రిల్17 (జనంసాక్షి) :** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజుల రామారం ప్రాంతంలో ఓ హృదయ విదారక ఘటన చోటు-చేసుకుంది. కుటుంబ కలహాలతో మానసికంగా చితికిపోయిన ఓ తల్లి, తన ఇద్దరు చిన్నారులను వేట కొడవలితో నరికి, అనంతరం బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ దారుణ ఘటన మృతిచెందిన తల్లి తేజస్విని రెడ్డిగా, ఆమె కుమారులు హర్షిత్ రెడ్డి (7), ఆశిష్ రెడ్డి (5) గా పోలీసులు వెల్లడించారు. తేజస్విని తన చిన్న కొడుకు ఆశిష్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు, పోలీసులు రామ్రాజ్ అసుపత్రికి తరలించారు. అయితే మార్గ మధ్యలోనే ఆశిష్ మృతి చెందాడు. అయితే.. హర్షిత్ రెడ్డి ఘటన స్థలంలోనే మృతి చెందాడు. తేజస్విని రెడ్డి, ఈ ఘటనకు ముందు ఆరుపేజీల సూసైడ్ నోట్ రాసి ఉంచింది. సూసైడ్ నోట్ లో ఆమె తన మనోవేదనను, కుటుంబపరమైన ఒత్తిడులను వివరించినట్టు- సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనాస్థలానికి బాలనగర్ డీసీపీ, జీడిమెట్ల సీఐలు చేరుకుని క్లూస్ టీమ్ తో పరిశీలనలు చేపట్టారు. ఈ సంఘటన గాజులరామారంలో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది.

## తార్నాక జంక్షన్‌లో నేటి నుంచి రాకపోకలు

- యూటర్న్‌లు ఎత్తేసిన ట్రాఫిక్ పోలీసులు



**హైదరాబాద్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** కొన్ని రోజులుగా మూసి ఉన్న తార్నాక జంక్షన్ మళ్లీ వాహనదారులకు అందుబాటులోకి రా నుంది. తార్నాక జంక్షన్‌ను రీ ఓపెన్ చేసేందుకు సిటీ ట్రాఫిక్ పోలీసులు ఏర్పాట్లు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ వైపు నుంచి లాలాపేట్ వైపు వాహనాలు నేరుగా రాకపోకలు సాగించేందుకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారంనుంచి మే 2 వరకు ట్రయల్ రన్ నిర్వహించ నున్నారు. మొత్తం 15 రోజుల ట్రయల్ రన్ అనంతరం.. శాశ్వతంగా ఆ జంక్షన్‌ను వినియోగంలోకి తీసుకురానున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం తార్నాక జంక్షన్ క్లోజ్ చేసి ఉండటం వల్ల ఉస్మానియా వర్శిటీ, లాలాపేట మధ్య నేరుగా రాకపోకలు సాగించే వీలు లేకుండా పోయింది. వర్శిటీ నుంచి లాలాపేట వెళ్లాలంటే తార్నాక జంక్షన్ నుంచి మెట్టగూడ వైపు ముందుకు వెళ్లి యూ టర్న్ తీసుకోవాల్సి వస్తోంది. అలాగే.. లాలాపేట్ నుంచి వర్శిటీ వైపు రావాలంటే తార్నాక జంక్షన్ నుంచి హబ్సిగూడ వైపు ముందుకు వెళ్లి యూటర్న్ తీసుకోవాల్సి వస్తోంది. దీంతో సమయంతో పాటు ఇంధనం కూడా వృథా కావడంతో ప్రయాణికులు నిరసలను తెలిపారు. ఇప్పటికే పెట్రోల్ ధరలు సెంచరీ దాటి చుక్కలు చూపిస్తుండగా.. ఈ యూటర్న్‌లు వాహనదారులుగా ఇబ్బందిగా మారాయి. ఈ నేపథ్యంలో తార్నాక జంక్షన్‌ను తెరవాలని గతకొద్ది రోజులుగా వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. వారి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న ట్రాఫిక్ పోలీసులు.. మళ్లీ జంక్షన్‌ను రీ ఓపెన్ చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో తార్నాక ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో కూడా ఇలాంటి పరిస్థితి ఉంది. దీనిని కూడా పునరుద్దరించాలని కోరుతున్నారు.

# భారతదేశంలో మీడియాపై దాడులు క్షీణిస్తున్న స్వేచ్ఛ

**ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభంగా పిలవబడే మీడియా, సమాచారాన్ని అందించడం, ప్రశ్నించడం, అధికారాన్ని బాధ్యతాయుతంగా ఉంచడం వంటి కీలక పాత్రను పోషిస్తుంది. వేగంగా మారుతున్న ప్రపంచంలో, సమాచారం సమాజ వికాసాన్ని, ప్రజా చర్చను రూపొందిస్తుంది. రాష్ట్రం, పౌరుల మధ్య వారధిగా ఉంటూ, అణగారిన వర్గాల గొంతుకను వినిపించి, వ్యవస్థాగత లోపాలను బయటపెడుతుంది. అయితే, భారతదేశంలో 2014 నుంచి మీడియా తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోంది. జర్నలిస్టులపై దాడులు, నిర్బంధాలు, ప్రజాస్వామ్య ఆరోగ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి.**



2014 తర్వాత భారత మీడియా వాతావరణం గణనీయంగా మారింది, కానీ అది సానుకూలంగా కాదు. నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జర్నలిస్టులు, మీడియా సంస్థలపై ఒత్తిడి పెరిగింది. వరల్డ్ ప్రెస్ ఫ్రీడం ఇండెక్స్‌లో భారతదేశ ర్యాంకు 2014లో 140వ స్థానం నుంచి 2024 నాటికి 180 దేశాలలో 159వ స్థానానికి పడిపోయింది. ఈ క్షీణతకు జర్నలిస్టులపై హింస, చట్టపరమైన వేధింపులు, విమర్శలను అణచివేసే వాతావరణం కారణాలు. రిపోర్టర్స్ విథౌట్ బోర్డర్స్ (ఆర్ఎస్ఎఫ్) ప్రకారం, భారతదేశం జర్నలిస్టులకు అత్యంత ప్రమాదకర దేశాలలో ఒకటిగా చెడ్డ పేరు పొందింది. సంవత్సరానికి సగటున ముగ్గురు లేదా నాలుగు జర్నలిస్టులు తమ వృత్తి కారణంగా హత్యకు గురవుతున్నారు.

జర్నలిస్టులపై హింస అలారం మోగిస్తోంది. 2014-2019 మధ్య కాలంలో కనీసం 40 మంది జర్నలిస్టులు హత్యకు గురికాగా, 198 పై తీవ్ర దాడులు నమోదయ్యాయి. 2017లో గౌరీ లంకేష్ హత్య, హిందూ జాతీయ వాదులను విమర్శించిన జర్నలిస్టుగా, దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. ఆమె హత్యకు హిందూ జాతీయవాద సంస్థతో సంబంధం ఉన్నట్లు వెల్లడైంది. అవినీతి, అక్రమ గనులు, మతపరమైన ఉద్రిక్తతలను కవర్ చేసే జర్నలిస్టులు రాజకీయ కార్యకర్తల నుంచి, నేరస్థుల నుండి, మరి కొన్నిసార్లు ప్రభుత్వ అధికారుల నుంచి బెదిరింపులను ఎదుర్కొంటున్నారు. జమ్మూ కాశ్మీర్‌లో జర్నలిస్టులు వేధింపులు, విచారణలు, కఠిన చట్టాల కింద దీర్ఘకాల నిర్బంధాలను భరిస్తున్నారు.

చట్టపరమైన వేధింపులు మీడియాను నిశ్శబ్దం చేయడానికి మరో ఆయుధంగా మారాయి. వలసాధిపత్య యుగానికి చెందిన రాజద్రోహ చట్టాలు, కొత్త ఉగ్రవాద నిరోధక చట్టాలు జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకున్నాయి. 2014 నుంచి 405కి పైగా రాజద్రోహ కేసులు నమోదయ్యాయి. వీటిలో చాలా వరకు ప్రభుత్వ విమర్శలకు గురైనవి. ఉత్తరప్రదేశ్‌లో 2017-2022 మధ్య 66 మంది జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. 2020లో కుల ఆధారిత నేరంపై రిపోర్టింగ్ చేస్తున్న సిద్ధిక్ కప్పన్‌పై ఉగ్రవాద, రాజద్రోహ ఆరోపణలతో రెండేళ్లపాటు జైలు శిక్ష అనుభవించారు. ఇలాంటి కేసులు జర్నలిస్టులను స్వీయ-సెన్సార్‌షిప్‌కు గురిచేస్తున్నాయి.

రాష్ట్రం మీడియా స్వేచ్ఛను అణచడంలో చట్టపరమైన దాడులకు మాత్రమే పరిమితం కాలేదు. 2023 టెలికమ్యూనికేషన్స్ యాక్ట్, బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ బిల్ వంటి చట్టాలు ప్రభుత్వానికి కంటెంట్‌ను సెన్సార్ చేసే, డిజిటల్ మీడియాను నియంత్రించే అధికారాన్ని ఇచ్చాయి. ముఖేష్ అంబానీ, గౌతం అదానీ వంటి ప్రభుత్వానికి సన్నిహిత వ్యాపార వేత్తలు ప్రధాన మీడియా సంస్థలను స్వాధీనం చేసుకోవడం బహుళత్వాన్ని దెబ్బతీసింది. ఈ పరిణామాలు "గోదీ మీడియా" అనే పదానికి జన్మనిచ్చాయి, ఇది ప్రభుత్వ అనుకూల ప్రచారాన్ని వ్యాప్తి చేసే సంస్థలను సూచిస్తుంది.

ఈ మీడియా అణిచివేత ఫలితాలు లోతైనవి. స్వేచ్ఛాయుత మీడియా లేనిదే ప్రజాస్వామ్యం అధికార దుర్వినియోగానికి గురవుతుంది. మీడియా యాజమాన్యం ఒకరి చేతుల్లో మాత్రమే కేంద్రీకృతమై, ప్రభుత్వ అనుకూల కథనాలు మాత్రమే వినిపిస్తాయి. బహుళసాంస్కృతిక దేశంలో, అణగారిన వర్గాల గొంతుకను వినిపించే మీడియా లేకపోతే, సామాజిక న్యాయం దెబ్బతింటుంది. అయినప్పటికీ, మీడియా అనేక దాడుల మధ్య కూడా తన ఆశను కోల్పోలేదు. స్వతంత్ర సంస్థలు, ధైర్యవంతులైన జర్నలిస్టులు ఎన్నో రిస్కులను ఎదుర్కొంటూ అనేక సమస్యల మధ్య పోరాడుతున్నారు. "కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్" వంటి సంస్థలు సంస్కరణల కోసం పిలుపునిస్తున్నాయి. ప్రభుత్వం ఈ విజ్ఞప్తులను ఆలకించి, స్వేచ్ఛాయుత మీడియాను రక్షించాలి. భారతదేశంలో మీడియా స్వేచ్ఛ క్షీణత అత్యవసర దృష్టిని కోరుతోంది. 2014 నుంచి జర్నలిస్టులపై శారీరక, చట్టపరమైన, నిర్మాణాత్మక దాడులు ప్రజాస్వామ్య కాపలాగా ఉండే మీడియా పాత్రను బలహీనం చేస్తున్నాయి. గ్లోబల్ నాయకత్వం కోసం ఆరాటపడే భారతదేశం ఈ వైరుధ్యాన్ని ఎదుర్కోవాలి: కథకులను నిశ్శబ్దం చేస్తే ప్రజాస్వామ్యం వృద్ధి చెందదు. మీడియా స్వేచ్ఛను పునరుద్ధరించడానికి చట్టపరమైన మార్పులతో పాటు, విమర్శలను గౌరవించే సాంస్కృతిక మార్పు అవసరం. అప్పుడే భారత దేశం స్వేచ్ఛాయుత వ్యక్తీకరణకు నిజమైన నాయకత్వాన్ని చూపగలదు.



**డాక్టర్ .కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

# ట్రంప్ దాష్టీకానికి అంతే లేదు!



**ఇంటా బయటా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్** ట్రంప్ దాష్టికానికి అంతు లేకుండా అవుతున్నది. ఇంకెంత కాలం? అనేది ఇప్పుడు అమెరికా లోనూ హార్వర్డ్ లాంటి యూనివర్సిటీ ఆయన విధానాల పైన నోరు తెరిచి ప్రతిఘటన, తిరుగుబాటు గొంతు వినిపిస్తున్నది. అమెరికాలోని దాదాపు 60 యూనివర్సిటీల లో అక్కడి అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదేశాలను పాటించే పరిస్థితి ఏర్పడినప్పటికీ హార్వర్డ్ యూనివర్సిటీ మాత్రం ససేమిరా అంటుంది. మీజోక్యం వద్దు అంటున్నారు. హార్వర్డ్ లో పాలస్తీనా మద్దతు దారులు, ఉద్యమకారులు ఉన్నారని తమకు వారిని పట్టించాలని ట్రంప్ పేర్కొంటున్నారు.

**ట్రంప్ హెచ్చరిక హార్వర్డ్ బేఖాతర్**


హార్వర్డ్‌లో అందరికీ అవకాశం ఇచ్చే పేరిట ప్రతిభ పై వివక్ష ప్రదర్శిస్తున్న వైఖరిని విడనాడాలని ట్రంపు హెచ్చరిస్తున్నారు. తన మాట వినకపోతే నిధులను ఆపేస్తానని స్పష్టంగా పేర్కొంటున్నారు. అయితే హార్వర్డ్ యూనివర్సిటీ మాత్రం ఈ విషయాల్లో తమకు స్వేచ్ఛ ఉందని మీ జోక్యం అనవసరం అని స్పష్టం చేస్తున్నది. యూనివర్సిటీ గత నెల పరిశోధనలకు ఎన్ఐహెచ్ 369 కోట్ల డాలర్ల ను ఇవ్వగా 9450 డాలర్ల ఆర్థిక కార్యకలాపాలు జరిగాయని, ఫలితంగా సరుకుల తయారీ వినియోగం పంపిణీ పలు అనుబంధ సర్వీసుల వల్ల నాలుగు లక్షల ఎనిమిది వేల ఉద్యోగాలు ఇచ్చే అవకాశం లభించింది. అయితే ట్రంపు మొండిగా ఈ విషయాన్ని అంగీకరించడం లేదు. విశ్వవిద్యాలయానికి విడుదల చేయాల్సిన 40 కోట్ల డాలర్ల నిధులను ఆయన సర్కార్ నిలిపివేసింది. ఇప్పుడు ఇదంతా ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఒకవైపు పు చైనాను ఒంటరిని చేసే ఉద్దేశంతో చైనా ఉత్పత్తుల మీద అమెరికాలో సుంక భారం 245% పెంచేస్తామన్నారు. మరోవైపు ఇతర దేశాలు కూడా చైనా ఉత్పత్తులకు రవాణా అవకాశాలు అనుమతులు ఇవ్వకూడదని మరో ఫర్మానా ట్రంపు జారీ చేస్తారు. ఆయన ఫ్రస్టేషన్ చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. ఆయన చైనాతో వాణిజ్య వార్ కు దిగిపోయారు.

**ఇండియన్స్ పట్ల ట్రంప్ అమానవీయ వ్యవహారం**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మన ఇండియన్స్ పట్ల వ్యవహరిస్తున్న తీరు అత్యంత అవమానవీయంగా ఉంది అంటే అతిశయోక్తి కాదు. భారతదేశానికి చెందిన వారు మొత్తం 52 లక్షల మంది అమెరికాలో ఉంటున్నారు. 7,25,000 మంది అక్రమంగా ఉంటున్నట్లు వారిని వెళ్లిపోవాల్సిందిగా ట్రంపు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది 30 రోజుల్లో వారు వెళ్లిపోకుంటే రోజుకు 1000 డాలర్లు అంటే మన ఇండియన్ రూపాయలు 86000 ఫైన్ కట్టాల్సి ఉంటుంది ఇంతే కాకుండా జైలు శిక్ష కూడా పడవచ్చు ఎవరి పైసలు వాళ్లు పెట్టుకొని వాపస్ వెళ్ళిపోవాలని పేర్కొనడం జరిగింది. ఇంతకుముందు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా పర్యటనలో ట్రంప్ తో చర్చలు ఉన్న రోజు కూడా అక్రమంగా ప్రవేశించినా చొర బాటుదారులు అంటూ వారి చేతులకు బేడీలు కాళ్లకు గొలుసులు వేసి వారి యుద్ధ విమానాలు మన ఇండియాకు పంపించిన దాఖలాలు ఉన్నాయి చిన్నచిన్న కొలంబియా లాంటి దేశాలు దీనిని వ్యతిరేకించి విమానాలను దిగకుండా చేశారు. కానీ మన ప్రధానమంత్రి మన విదేశాంగ వాణిజ్య మంత్రి కనీసం విషయాన్ని ఖండించడానికి కూడా నోరు తెరవలేదు. టారిఫ్ల మీద టారిఫ్లు వేసినప్పుడు కూడా మౌనంగానే ఉన్నారు.

**ఇంకెంత కాలం నోరు తెరువరు**

ఒకవైపు చైనా వర్సెస్ అమెరికా టారిఫ్ యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో కూడా నోరు తెరవలేదు పైగా తాము నోరు తెరువని కారణంగానే 90 రోజులు టారిఫ్ మీద వెసలవాటు లభించింది అనే విధంగా అదేదో వీళ్ళకే లభించినట్టు కొందరు మాట్లాడడం జరిగింది హెచ్ వన్ తదితర రకరకాల విసాలపై ఆంక్షలు విధిస్తూ దానిమీద కూడా రేట్లు పెంచుతూ రకరకాలుగా ఇండియన్స్ ను ఇబ్బందులకు ట్రంపు గురి చేయడం జరుగుతుంది ప్రపంచం మొత్తం ట్రంప్ విధానాలను ఖండిస్తున్నప్పటికీ మన భారతదేశం ప్రభుత్వం మాత్రం నోరు తెరవడం లేదు మన అంతర్జాతీయ విధానాలు ఏమాత్రం సంతృప్తికరంగా లేవు ఒకవైపు ప్రపంచ మార్కెట్ను ఎదుర్కొనే విధంగా ప్రపంచ మార్కెట్లో మన ప్రొడక్ట్స్ ను అత్యవసరంగా భావించే పరిస్థితిని తీసుకొచ్చే విధంగా మన ఉత్పత్తి ఉత్పాదకత లేకుండా పోయింది ఉత్పత్తి క్షేత్రం గత 11 ఏళ్లలో దేశంలో నిర్వీర్యంగా మారిపోయింది ఉత్పత్తి ఉత్పాదకతలను పెంచుకుంటే తప్ప దిగుమతి ఎగుమతులలో నష్టాలను మనం పూడ్చుకోగలుగుతామని తెలిసికూడా ఆ దిక్షన కేంద్రం పయనించడం లేదు అమెరికా అలాంటి దేశంలో ఉత్పత్తులను పెంచుకోవడం కోసం పరిశ్రమలను తీసుకొని రావాలని ట్రంపు బాహాటంగా చెబుతున్నాడు. తన దేశంలో విదేశీ వస్తువులపై భారీగా సుంకం విధించాడు. నిర్దిష్టమైనటువంటి విధానం లేని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పైన స్వదేశంలోనూ అసంతృప్తి చోటు చేసుకున్నది భారీ ఎత్తున జనం రోడ్ల మీదికి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. ట్రంపు యుద్ధనీతిపై కూడా నిరసనలు వ్యక్తమవుతున్నాయి లక్షల మంది గాజ పై ఇజ్రాయిల్ యుద్ధం కు వ్యతిరేకంగా నిలబడుతున్నారు. పాలస్తీనా ప్రజల కోసం పోరాడుతున్నారు. యుద్ధం ను ఆపాలని కోరుతూనే ఉన్నారు. మరోవైపు ట్రంపు నిర్ణయాల వల్ల లక్షల కోట్ల ట్రేడ్ మార్కెట్ నష్టం జరిగిందని అమెరికా అంతట చర్చ జరుగుతున్నది విపక్ష పార్టీలు ఓపెన్ గా ట్రంప్ విధానాల వల్ల అమెరికా ఆర్థిక పరిస్థితి నాశనం అవుతుందని, ఇదో పెద్ద విధ్వంసానికి దారితీస్తుందని ఓపెన్ గా చెబుతున్నారు. మొత్తానికి ప్రపంచం మొత్తంలో కూడా ట్రంప్ అంటేనే ఒక రకంగా వివిధ దేశాలలో కోపం నెల కొంటున్నది! ఇప్పటికైనా అన్ని విషయాల మీద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనదేశంలోని అన్ని పార్టీలను పిలిచి మాట్లాడాలి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి అందరి అభిప్రాయాలను తీసుకోవాలి లేని పక్షంలో ట్రంపు విధానాల మూలకంగా అంతర్జాతీయంగా మనం ఎటువైపు అనే విషయం తేలక ఆగమాగం అయిపోయే పరిస్థితి ఉంటుంది. ఇంకా మనం ఎగుమతి దిగుమతులలో నష్టాలను భరించాల్సినటువంటి పరిస్థితి ఏర్పడుతుంది అక్కడ అమెరికాలో మన దేశం పౌరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి విషయంలోనూ ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది వారు అక్రమంగా వెళ్లారు, వారి పాట్లు వారే పడాలి అనే విధంగా గాలికి వదిలేస్తే కుదరదు అనే విషయాన్ని పాలకులు గమనించాలి వారికి భారత ప్రభుత్వం అన్నివేళల్లో అండదండగా ఉంటుందని వారు భావించే విధంగా నమ్మే విధంగా ఒక నమ్మకాన్ని కలిగించే విధంగా వారికి సహాయ సహకారాలు అందించండి మోడీజీ. మరోవైపు భారతీయులపై ఏదో కనికరం చూపినట్టు మాటలు మాట్లాడడం ట్రంప్ కు అలవాటు అయిపోయింది. గత 2023 ఏడాది అంతా చైనా చైనా ఇచ్చిన వీసాలు 1.8 లక్షలు మాత్రమే కాగా , ఈ ఏడాది జనవరి ఒకటి నుంచి ఏప్రిల్ 9 మధ్య 85 వేలకు పైగా విజాలు ఇండియా కు మంజూరు చేయడం విశేషం. ఏదిఏమైనా అమెరికా వ్యవహారం శృతి మించింది.



**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

## సుడిగాలి

తుపాను హోరు
నీళ్లై చెట్లు కూలాయి
వన విలాపం

సూర్య ప్రతాపం
మంచు కరుగు తుంది
కాలుష్య కోర

ఆకలి పుండు
ఈగ నాట్య విన్యాసం
దౌర్జన్య పీడ

అల్ప పీడనం
తుపానుల మోపిక
పంటకు తంట

వ్యామోహ రోగం
మత్తు దబ్బు ఓ జిడ్డు
లేదు లే సబ్బు

**రేడియమ్**
**9291527757**

## దేహం రోదిస్తుంది

అప్పుడప్పుడు నా దేహమంతా కళ్ళు
మొలుస్తాయి
కన్నీళ్ళయి వరద సృష్టిస్తాయి
శరీరమంతా రోదిస్తుంది
గుజరాత్ మారణకాండ పై
గాజా లో బాంబు ప్రయోగం పై
సిరియా చిత్ర హింసపై
రోదిస్తుంది
నలువైపులా దుఃఖ సముద్రం పోటెత్తి ప్రళయ
మవుతుంది
బాంబుల అమ్మకం కొనుగోలు రక్తమై
శోకిస్తుంది
నిత్యం కన్నీటి వరదలు నా హృదయాన్ని
ముంచేస్తున్నాయి
ఇప్పుడు ఈ దేహాన్ని దహనం చేయాలి
లేదా ఈ కన్నీటి ప్రవాహం నన్ను కబళిస్తుంది
ఇప్పుడు రాజులు రాజ్యాల కోసం యుద్ధం
చేయరు
బాంబులు వర్షమై యుద్ధం చేస్తాయి
దేశ దేశాల్ని ప్రయోగ శాల చేస్తాయి
యుద్ధం ప్రకటిస్తాయి

**సర్వమంగళ కోల్కతా**
**8961626848**

# అక్షర శిల్పులు


"కాలస్పృహలేని దేశంగా భారత్‌ను పాశ్చాత్య మేధావులు ఒకప్పుడు వర్ణించారు. సమాజంలో జరిగే మార్పులను క్రమపద్ధతిలో నమోదుచేసి ముందు తరాలకు అందించాలన్న తపన మనకు చాలా తక్కువని చెప్పటమే వారి ఉద్దేశం అయ్యిఉంటుంది" ఇది ఒక దినపత్రికలో నేను చదివిన వాక్యం. ఇలాంటి వ్యాఖ్యనే గతంలోనిది మరొకటి కూడా గుర్తుకువచ్చింది ఈ సందర్భంగా. అసలు తెలంగాణలో కవులే లేరన్న ముడుంబై వెంకటరాఘవాచార్యుల వారి వ్యాఖ్య అది. ఈ రెండు విషయాలు ఆలోచన కలిగించేటివే ఎవరికైనా.. రెండోదానికి ధీటైన జవాబే ఇచ్చారు 1934 లోనే. ఇక మొదటి వ్యాఖ్యానం పై ఇంకాసింత లోతులోకెళ్లి చూడగలిగితే, కర్మభూమిగా భాసిల్లుతోన్న భారతవానిలో పుట్టినవారికి అలాంటి స్పృహలేదన్న విషయం ఎవరు మాత్రం ఒప్పుకుంటారు. ఈమధ్యకాలంలో రాసితోపాటు,వాసికూడా పెరిగిందనే గ్రహింపు లోపంతోపాటు,గుర్తింపులో కూడ వెనుకబడినట్లు మాత్రమే చెప్పుకోవచ్చు. ముడుంబై వెంకటరాఘవాచార్యుల ప్రశ్నపై సమాధానంగా తెలంగాణకు చెందిన 354 మంది ప్రముఖ కవుల చరిత్రను, వారి రచనలను "గోల్కొండ కవుల సంచిక" ద్వార ప్రచురించిన సురవరం ప్రతాపరెడ్డి గారు 20వ శతాబ్దపు తెలంగాణ వేగుచుక్కయి నిలిచారు. గోల్కొండ కవుల సంచిక ఇచ్చిన స్ఫూర్తి,కీర్తి అంతా ఇంతా కాదు.

'గోల్కొండ కవుల సంచిక వల్లనే కదా కవుల ఇళ్లకు ఇంత వెలుగులు దొరికినవి' అనే అభిప్రాయం కూడ లేకపోలేదు సాహిత్యకారుల్లో. "కవిత్వమహిమ యిట్టిది గనుకనే దానిని లలితకళలయందొకటిగనేకాక ప్రాముఖ్యమయినదిగా మనవారు పరిగణిస్తున్నారునేటికి" అలాంటి ఆలోచన గలిగిన అక్షర తపస్వి ఆచార్య ఎస్వీ రామారావు గారు. వీరు ప్రాచీనయుగం నుండి ఆధునికయుగం వరకు కీర్తిశేషులైన తెలంగాణ రచయితల సూచిక "సమగ్ర తెలంగాణ వ్మాయకోశం" పేరుతో 2022 లో ప్రచురించారు. సమకాలీన రచయితల సూచిక కూడా ముద్రితమైతే దీనికి సమగ్రత చేకూరుతుందనేది ఆశయమై ఉంది. వారి అభిప్రాయానికి అనుగుణంగా తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల ప్రాతిపదికన విషయ సేకరణ జరుగాలనే తపన. ఆ పిలుపు మేరకు స్పందించి తొట్టతొలుత ఉమ్మడి వరంగల్ జిల్లా రచయితల సూచికకై విభజిత జిల్లా కేంద్రంగా నిలచిన "వరంగల్ ఉమ్మడి జిల్లా సమకాలీన వ్మాయ కోశం" పుస్తక రూపకల్పన కొరకు సహ - సంపాదకులుగా:- జనగామ: శ్రీ పానుగంటి రామమూర్తి గారు జయశంకర్ భూపాలపల్లి: డా.దహగాం సాంబమూర్తి గారు మహబూబాద్: డా.తండా హరీశ్ గారు ములుగు: డా. అమ్మిన శ్రీనివాసరాజు గారు, వరంగల్: డా. పల్లేరు వీరస్వామి గారు, హన్మకొండ: డా?? టి.రంగస్వామి గారు, ఈ ఆరు జిల్లాల సమన్వయకర్తగా వ్యవహరించింది కూడ డా?? టి.శ్రీరంగస్వామి గారే. అనతికాలంలో విభజిత జిల్లాలలోని కవులు,రచయితల సమగ్ర విషయసేకరణ ద్వార "తెలంగాణ సమకాలీన వ్మాయ కోశం" ( ఉమ్మడి వరంగల్ జిల్లాలు ) పేరుతో అక్టోబర్,2024 పుస్తకం వెలుగులోకి వచ్చింది. 126 పేజీలు గల ఈ పుస్తకంలో ఆరు జిల్లాలకు సంబంధించిన కవులు, రచయితల పరిచయాలతోపాటు, వారు ముద్రించిన పుస్తకాల పేర్ల యుక్తంగా తెలుపగలగటం, ప్రస్తుతం నివసిస్తున్న చిరునామా, ఫోన్ నెంబర్ల తో సహా వివరించగలగటం విశేషంగానే పేర్కొనవచ్చు. అలా ఆరు జిల్లాల లోని కవులు,రచయితల సంఖ్య వివరాలు చూసినట్లయితే..

జనగామ: 63 మంది
భూపాలపల్లి: 19 మంది
మహబూబాద్: 34 మంది
ములుగు: 12 మంది
వరంగల్: 57 మంది
హన్మకొండ: 62 మంది

అనుబంధంలో పేర్కొన్నవారితో కలుపుకుని 260 మంది సాహిత్య కారుల సమగ్ర సమాచారం తెలుసుకోవడం సామాన్యమైన విషయంకాదు.

అందులోనూ జిల్లా స్థాయిలో సేకరణ వివరాలు రాష్ట్రంలో ప్రతిబింబించాల్సి ఉంటున్నందున కొన్ని నియమ నిబంధనలకు లోబడి విషయ సేకరణ జరిగిఉండవచ్చు. అందులో ముఖ్యమైందిగా ఏ కవైనా, రచయిత అయినా పుస్తకం/పుస్తకాలు ఖచ్చితంగా ముద్రితమైన వారినే పరిగణనలోకి తీసుకోవాలని, అలాగే జిల్లా పరిధిలో జన్మించిన వారిని ఆ జిల్లాలోనే నమోదుచేయవలసి ఉంటుంది. ఇలాంటి ప్రాతిపదికలు పాటించడంతో ఒక వ్యక్తి ఇతర జిల్లాల్లో నమోదు కాకుండా ఉండగలరు. ఇలా జాగ్రత్తలు తీసుకొని తొంబై శాతం మేరకు నమోదు చేయడమనేది కత్తి మీద సాము లాంటిదే నని చెప్పవచ్చు. వందకు వంద ఆసాధ్యమే కాబట్టి, వ్యక్తిగతమైన కృషితో తొంబది శాతం మేరకు సఫలీకృతం చేసిన సహ - సంపాదకులందరు కృతజ్ఞతలు అందుకొనుటకు అర్హులే. ఆరు




జిల్లాల సహ - సంపాదకులను సమన్వయపరుస్తూ సకాలంలో విషయ సేకరణ పూర్తి చేయించి,
రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి వరంగల్ జిల్లాను ముందు నిలిపిన డా?? శ్రీరంగస్వామి గారు అభినందనీయులు.
ఉమ్మడి వరంగల్ ఆరు జిల్లాలలోని నమోదుల పరంగా చూస్తే జనగామ జిల్లా కవుల సంఖ్యలో ప్రథమ స్థానంలో చేర్చిన శ్రీ పానుగంటి రామమూర్తి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పుకోవాల్సిందే.

"ఈ పుస్తకం వర్తమాన సాహితీ లోకానికి ఎంతో ఉపయుక్తంగా ఉండగలదనే విశ్వాసాన్ని నేను కలిగి యున్నాను. అలాగే భవిష్యతు తరాలవారికి రెఫరెన్స్ గాను పనికివస్తుందని కూడ అనుకుంటున్నాను. ఉమ్మడి వరంగల్ ఆరు జిల్లాల్లోని ప్రతి సాహిత్యకారుని ఇంటి బుక్ సెల్ఫ్‌లో నిలచి ఉండాల్సిన పుస్తకంగా గుర్తింపు పొందుతుంది." జనగామ జిల్లా సహసంపాదకులు రామమూర్తి గారు మరో భాధ్యత వహించి జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక తరపున 2022సం.లో జనగామ జిల్లా దివంగత కవులు రచయితల జయంతి వర్ధంతులతో రూపొందించిన క్యాలెండర్ లోని సమాచారం, సమకాలీన వ్మాయకోశం నందలి వివరాలన్నిటిని కలిపి "జనగామ వ్మాయకోశం" (దివంగతులు,సమకాలీనులు)గా ఒకే పుస్తకం తీసుకువచ్చే తీరుంటే జనగామ జిల్లా, సాహిత్య పుటల్లో శాశ్వతంగా నిలుస్తుందని ఆశిస్తున్నాను.



**పాలడుగు రత్నాకర్ రావు**
**జనగామ, 8367657586**

## పాపం చేయుట కద్దు

పునసరోలించుట ముద్దు
అంతర్మధనం లో మార్పు
చెందు బాహ్య శిక్షలు కాదు
నీలో నీవు మార్పు చెందు
క్షమ మించిన గుణం లేదు
ప్రేమ అంతకు మించి పంచు
మానవత్వం కన్నా ఏ మతం కాదు మిన్న
తన రక్తం తో శుద్ధి చేసి
త్యాగానికి రూపం అయ్యి
నిలిచే జీసస్
ఆత్మసాక్షాత్కారం బోధన
చేసి పాపులను దూషించక
సన్మార్గం వైపు నడిపి
ఏడూ ఉత్తమ గుణాలు బోధించే
శిలా పై కూడా మానవుల
శ్రేయస్సును కాంక్షించిన
జీసస్ మార్గం
యుద్ధాలను నివారిస్తుంది
లోతుగా ఆలోచిస్తే
ప్రేమ ను పంచుతుంది
అందరం సప్త గుణాలు
ఆచరిస్తే విశ్వం సుభిక్షంగా మారుతుంది

**ఉమారాణి వైద్య**
**లింగాపూర్ కామారెడ్డి మండలం**
**9000346200**

## నౌబత్..

నంబర్ అదే..
సరైనదే
అంకెలన్నీ అవే..
ఫోన్ మోగి.. మోగి..
ఆగి పోయింది...

నాకు నేను
విధించుకున్న
మజ్బూరీల వేళ..

సరిగ్గా రాత్రి
తొమ్మిదిన్నరవబోతుండగా
మోగి ఆగిన కాల్ కు

హి ఈజ్ నో మోరని
మెస్సేజ్ పెట్టేసాను
మనసు వాల్ మీద...

లేని వాళ్ళకెవరైనా
ఫోన్ చేస్తారా..
లేకుండా చేసినవాళ్లకు
స్వయంగా
స్వహస్తాలతో

ఎవరి మనుగడను
ఎవరు చెరిపేశారో వాళ్ళే
ఫోన్ చేయడమంటే
వింతం దామా..!!
వెట్టి పొగరందామా..??

తనను తాను
మరిచే
సహజ మైకంలో
అలవాటుగా..

ఎదురుపడ్డ
నీడల్లాజి

నేనుగా దర్శించిన
ధ్యాసలో..
రింగు చేశాడేమో...

ఎత్తడానికి
చేతులెక్కడ నాకు
మొదలు బుడానికి
అంతం చేయబడ్డ వాణ్ని
అసలు నేనున్న దెక్కడనీ...

ఏమో గానీ
ఏదేమో గానీ
ఎవరేమో గానీ

తెలివిగా
తలలు తీసే బేహారి..

వాడు..
నయామింగా
బతికే ఉన్నాడు...

చెక్కు చెదరని
చెలిమి
గోసెవడిక్కావాలి..

కీర్తి కందూతి
సంపత్తుల

కంగాలు కక్కూర్తే
పేగు బంధం కన్నా
మిన్నగా వర్ధిల్లే
సోబతుల్లా..
హోలతుల్లా..
నౌబతుల్లా..

అన్నీ అబద్ధమే
ఒక్క వాడు తప్ప...!!!

**డాక్టర్ ఇక్బాల్ పాషా**
**9440775732**

# రైతుకు, భూమికి ఉన్న బంధమే భూ భారతి

- ధరణితో రైతు సమస్యల విఫలం
- 18 లక్షల ఎకరాల భూమి ప్రభుత్వ భూమి ఇష్ట రాజ్యాంగా మార్చివేశారు
- భూభారతితో 70 లక్షల మంది రైతులకు మేలు
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం పూడూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతిని చేపట్టడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం చెందిందని గ్రహించిన ప్రజా ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూభారతి-2025 చట్టాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతుందని మంత్రి తెలిపారు. రైతులు తమ సొంత అవసరాలు ఆడపిల్లల పెళ్లిళ్ల ఖర్చుల నిమిత్తం వారసత్వంగా వచ్చిన భూములను అమ్ముకోవడానికి గత ధరణి-2020 తో ఎంతో ఇబ్బందికరంగా ఉండేదని ఇలాంటి లోటుపాట్లను గుర్తించిన ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించిందని మంత్రి తెలిపారు. ధరణి చట్టం కారణంగా నెలల తరబడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగేదని ఆయన అన్నారు. గతంలో 18 లక్షల ఎకరాల భూమిని, ప్రభుత్వ స్థలాలతో పాటు వారికి నచ్చే విధంగా మార్చేసి పార్ట్-బి పేరుతో ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని ఆయన తెలిపారు. ధరణి ఇబ్బందులను గుర్తించి తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్న మాటకు కట్టుబడి రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమంతో పాటుగా దేశ రక్షణ విషయంలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రెవంత్ రెడ్డి గారు చొరవ చూపారు. ఇదే పూడూరు మండలం రామగుండం అటవీ ప్రాంతంలో లో నావీ రాడర్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి గత ప్రభుత్వ పాలకులు కేంద్రం నుండి నష్టపరిహారం డబ్బులు తీసుకుని తరువాత మాట మార్చితే ముఖ్యమంత్రి ముందుకొచ్చి దేశ రక్షణ మన ప్రాధాన్యత అని భూమిని ఇచ్చి రాడర్ స్టేషన్ కు శంఖుస్థాపన చేయించారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలో రైతుల కోసం 54 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని దేశ చరిత్రలో మొదటి సారిగా 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని స్పీకర్ తెలిపారు. ఈ సందర్భంగా శాసనమండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి, శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి, బయ్యాని మనోహర్ రెడ్డిలు మాట్లాడుతూ... ప్రజల సమస్యలను తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలన అందిస్తూనే నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతుందని అన్నారు. భూ భారతి ద్వారా కొత్త ఆర్ ఓ ఆర్ చట్టాన్ని తీసుకొని వచ్చి భూ సమస్యలు సులభతర పరిష్కారానికి నాంది వేయడం శుభ పరిణామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ లు భూ భారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం విధి విధానాలను రైతులకు తెలియజేశారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్లు భరత్ గౌడ్, లక్ష్మీనారాయణ లతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత న్యాయవాద వృత్తిని ఎంచుకోవాలి

- హుజూర్‌నగర్ న్యాయవాదుల చిరకాల వాంఛ
- అదనపు కోర్టును ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తి



**హుజూర్ నగర్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** హుజూర్ నగర్‌కు నూతనంగా మంజూరి అయిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును గురువారం హైకోర్టు న్యాయమూర్తి, సూర్యాపేట జిల్లా పోర్టు పోలియో జడ్జి రాధా రాణి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్ కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ సుజన లతో కలిసి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుజూర్ నగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో పెండింగ్ కేసుల సంఖ్య అధికంగా ఉందని కేసుల పెండింగ్ భారాన్ని తగ్గించడానికి నూతన కోర్టులను మంజూరి చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి పదే పదే విన్నవించగా ఆయన అభ్యర్థన మేరకు నూతన కోర్టును మంజూరు చేసామని తెలిపారు. ఈ కోర్టును ప్రారంభించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి నూతన కోర్టు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె ఆకాంక్షించారు. నూతన కోర్టును ప్రారంభిస్తే తప్ప జడ్జి ని కేటాయించడం సాధ్యం కాదని అందువల్ల ఈ కోర్టును ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నూతన కోర్టుల సముదాయాన్ని అలాగే న్యాయమూర్తుల వసతి గృహాల నిర్మాణాల కొరకు బార్ అసోసియేషన్ సభ్యులు రాంరెడ్డి ఆధ్వర్యంలో నిరంతర కృషి చేసి ప్రభుత్వం నుండి నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయింపు చేసుకోవడం సంతోషదాయకమన్నారు. సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్యామ్ శ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు జస్టిస్ లక్ష్మణ్ మాట్లాడుతూ హుజూర్ నగర్ న్యాయవాదుల చిరకాల వాంఛ ఈ నూతన కోర్టు ప్రారంభోత్సవంతో నెరవేరినట్లుగా భావిస్తున్నానన్నారు. పాలకీడు, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలోని క్రిమినల్ కేసులు ఆయా మండలాలలోని సివిల్ కేసులు మొత్తం 3067 కేసులను నూతన కోర్టుకు కేటాయించామని ఆ కేసులను నూతన కోర్టులో విచారించనున్నట్లు ఆయన తెలిపారు. న్యాయమూర్తుల ఎంపిక కొరకు పరీక్షలు రాసిన అభ్యర్థులలో అనుకున్న స్థాయిలో న్యాయమూర్తులుగా సెలెక్ట్ కాకపోవడం మూలంగా ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టులను భర్తీ చేయలేక పోతున్నామన్నారు. న్యాయవాదులు పోటీ పరీక్షలలో పాల్గొని కష్టపడి చదివి న్యాయమూర్తులుగా ఎంపిక అయినట్లయితే న్యాయమూర్తుల కొరత తీరుతుందని అందుకు హుజూర్ నగర్ న్యాయవాదులు కృషి చేయాలని ఆయన కోరారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 29 మంది న్యాయమూర్తులు ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చాలా కోర్టులలో న్యాయమూర్తుల కొరత మూలంగా న్యాయమూర్తులు లేక ఖాళీగా ఉన్న న్యాయస్థానాలకు న్యాయమూర్తులను భర్తీ చేయలేకపోతున్నామన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నపం మేరకు త్వరలోనే నూతన కోర్టుకు న్యాయమూర్తిని కేటాయించడానికి ప్రయత్నిస్తానని ఆయన హామీ ఇచ్చారు. జస్టిస్ సుజన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా 8000 కేసులు మాత్రమే పెండింగ్ లో ఉండగా ఒక్క హుజూర్ నగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 8500 కేసులు పెండింగ్ లో ఉండటం ఆశ్చర్యపరిచిందన్నారు. సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్యామ్ శ్రీ మాట్లాడుతూ హుజూర్ నగర్ న్యాయవాదుల అభ్యర్థన మేరకు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరీ చేయడం పట్ల హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్యామ్ శ్రీ తో పాటు పలువురు న్యాయమూర్తులను గజమాలలు, శాలువాలు, బొకేలతో ఘనంగా సత్కరించి వారికి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ, హుజూర్ నగర్, కోదాడ, సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జీలు జిట్టా శ్యాం కుమార్, సురేష్, పర్వీన్ కౌసర్, జూనియర్ సివిల్ జడ్జి భవ్య శ్రీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అదనపు గవర్నమెంట్ లీడర్లు, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయశాఖ, పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలి

- రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి
- పోలింగ్ పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్లకు రెండో విడత శిక్షణ



**హైదరాబాద్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి పోలింగ్, కౌంటింగ్ అధికారులకు సూచించారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం ఉదయం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో పోలింగ్ ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, ఓపిఓ లకు రెండో విడత ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్స్, మైక్రో అబ్జర్వర్ లకు మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి మాట్లాడుతూ... పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన నియమ నిబంధనల పై పూర్తి అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఎన్నికలు పారదర్శకంగా, ఆరోగ్యకరమైన వాతావరణంలో సజావుగా జరిగేలా బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సాధారణమే అయినప్పటికీ అజాగ్రత్తగా ఉండవద్దని, ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా ఎవరి బాధ్యతలు వారు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ మొదలు పోలింగ్ ముగిసే వరకు చేయాల్సిన ప్రక్రియను ఆయన వివరించారు. ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ అకౌంట్, పేపర్ సీల్, బ్యాలెట్ బాక్స్ ఓపెన్, సీల్ తదితర అంశాలపై పూర్తి సుశిక్షితులై ఉండాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిబంధనల ప్రకారం జరగాలని, ఎలాంటి తప్పిదాలు లేకుండా కౌంటింగ్ సిబ్బంది పనిచేయాలన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలోని అన్ని విషయాలను సమగ్రంగా అవగాహన చేసుకోవాలని తెలిపారు. శిక్షణలో భాగంగా పోలింగ్ అధికారులకు పోలింగ్ కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ మెటీరియల్స్, బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్ చెక్ చేసుకోవడం, ఎన్నికల నియమ నిబంధనలు, బ్యాలెట్ బాక్సుల సీల్ విధానం, సంబంధిత ఫారాలు పూరించడం, ప్రిసైడింగ్ అధికారి అధికారాలు, విధులు, పోలింగ్ అధికారుల విధులు తదితరాలను మాస్టర్ ట్రైనర్స్ వివరించారు. అదేవిధంగా కౌంటింగ్ ప్రక్రియలో నిర్వర్తించాల్సిన విధులు, నియమ నిబంధనలను కౌంటింగ్ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి డా.సునంద రాణి, మాస్టర్ ట్రైనర్లు విజయలక్ష్మి (పి.ఓ యు.సి.డి), మమత (ఈ ఈ ఎలక్ట్రికల్), పోలింగ్ పిఓ లు, ఏపిఓ లు, మైక్రో అబ్జర్వర్, ఓపిఓలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్స్ లు, మైక్రో అబ్జర్వర్ లు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతితో రెవెన్యూ సమస్యలు సత్వర పరిష్కారం

- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** భూభారతి ఆర్ వో ఆర్ చట్టం 2025 ద్వారా రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. రైతులకు భూభారతి ఆర్వో ఆర్ చట్టం 2025పై అవగాహన సదస్సును గురువారం సదాశివపేట మండలానికి చెందిన రైతుల కు పట్టణంలోని దుర్గా ఫంక్షన్ హాల్ లోనూ, కొండాపూర్ మండలానికి సంబంధించిన భూభారతి అవగాహన సదస్సును మల్కాపూర్ శివారులోని గోకుల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకి టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా అవగాహన సదస్సులో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి ముఖ్యమంత్రి సందేశాన్ని రెవెన్యూ అధికారులు చదివి వినిపించారు . అనంతరం ముఖ్య అతిథులు గా హాజరైన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం జై జవాన్ జై కిసాన్ నినాదంతో ముందుకెళ్తున్నది అన్నారు మన దేశ రక్షణ కోసం సైనికులు ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. దేశ ప్రజలకు ఆహార అందించడం కోసం ఎండ, వానలకు లెక్క చేయక రైతులు పాడిపంటలు పండించి మనకు ఆహారాన్ని అందిస్తున్నారని మనదేశ ఆర్థిక ప్రగతిలో రైతుల భాగస్వామ్యం మరువలేనిది అన్నారు. అలాంటి రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన లోప భూయిష్టమైన ధరణి వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం 20 25 ను అమల్లోకి తీసుకువచ్చిందని అన్నారు. ఈ చట్టం ద్వారా రెవెన్యూ సమస్యలు శాశ్వత పరిష్కారం లభించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ భూభారతి 2025 చట్టం ద్వారా రైతుల సమస్యలు ఎక్కడికి అక్కడ పరిష్కారమయ్యేలా ప్రభుత్వం అవకాశం కల్పించింది అన్నారు. గతంలో రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ కు, సిసిఎల్ఏ కు వెళ్లేవారు. కానీ నూతన చట్టంలో ఎక్కడికక్కడ సమస్య పరిష్కరించేలా నూతన చట్టం రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి, పౌరసరఫల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ సంగారెడ్డి ఆర్డిఓ రవీందర్ రెడ్డి, సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ చైర్మన్ ప్రభు మార్కెటింగ్ చైర్మన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఉమా, ఎంపీడీవో లక్ష్మి, స్థానిక సదాశివపేట తహసిల్దార్ సరస్వతి, కొండాపూర్ తహసీల్దార్ అశోక్, మండల రెవెన్యూ అధికారులు, పి ఎ సి ఎస్ చైర్మన్ లు, వ్య వసాయ అధికారులు రైతు సంఘం నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## స్లాట్ పద్ధతి వద్దు పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించాలి

- విధులను బహిష్కరించిన డాక్యుమెంట్ రైటర్స్





**శంషాబాద్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** రాష్ట్రంలో తెలంగాణ గవర్నమెంట్ తీసుకున్న రిజిస్ట్రేషన్ శాఖ నిర్ణయాలో స్లాట్ పద్ధతి వద్దు పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించాలని తెలంగాణ డాక్యుమెంట్ రైటర్స్ గురువారం నుంచి ధర్నాకు పిలుపు ఇవ్వడంతో వారికి మద్దతు తెలుపుతూ శంషాబాద్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ డాక్యుమెంట్ రైటర్స్ గురువారం నుండి శంషాబాద్ సబ్ రిజిస్టర్ ఆఫీసులో తమ విధులను బహిష్కరించి ధర్నా నిర్వహించారు.

## అత్యాధునిక హాలిడే రిసార్ట్స్ ప్రారంభించిన స్టెర్లింగ్

**ఖైరతాబాద్, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** దేశ వ్యాప్తంగా ప్రాముఖ్యమైన అటవీ ప్రాంతాల్లో 14 రిసార్టు లను స్థాపించి ప్రముఖ వైల్డ్ లైఫ్ హాస్పిటాలిటీ బ్రాండ్లలో ఒకటిగా స్టెర్లింగ్ నిలిచిందని స్టెర్లింగ్ హాలిడే రిసార్ట్స్ ఎండీ, సీఈఓ విక్రమ్ లల్వానీ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఆయన మాట్లాడుతూ ఇటీవలే మహారాష్ట్రలోని టిపేశ్వర్ టైగర్ రిజర్వ్ అటవీ ప్రాంతంలో స్టెర్లింగ్ హాలిడే రిసార్ట్స్ అత్యాధునిక లగ్జరీ వైల్డ్ లైఫ్ రిసార్ట్‌ను ఏడెకరాల్లో ప్రారంభించినట్లు తెలి పారు. దేశంలోని అత్యంత భద్రంగా ఉండే వన్య ప్రాణి గమ్యస్థానాలలో ఒకటని అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వంటకాలు అందుబాటులో ఉంటాయన్నారు. రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి టీవీఎన్ రావు, పాలవెల్లి సీపీఆర్ ప్రైవేట్ లి మిటెడ్‌కు చెందిన సీపీ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ వన్యప్రాణి పటంలో టిపేశ్వర్ ఒక రహస్య రత్నం అన్నారు.

# ప్రమోషన్ కోసం పుట్టిన తేదీని మార్చిన ప్రధానోపాధ్యాయుడు

- రంగారెడ్డి జిల్లా అమన్‌గల్‌లో ఉద్యోగ విరమణ
- రంగారెడ్డి జిల్లా పెద్దఎల్కిచెర్లలో ప్రమోషన్
- ఇది రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారుల పనితీరు..
- సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి..






**షాద్‌నగర్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఓ ప్రధానోపాధ్యాయుడు ఏకంగా ప్రమోషన్ కోసం తన పుట్టిన తేదీని సర్వీస్ పుస్తకంలో మార్చుకొని 2024 ఏప్రిల్ నెలలో ఉద్యోగ విరమణ చేసుకోవాల్సిన ప్రధానోపాధ్యాయుడు జూన్ నెలలో ప్రమోషన్ కొట్టేశాడు వివరాల్లోకి వెళ్తే రంగారెడ్డి జిల్లా ఆమనగల్ ఉన్నత పాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ అక్కడే ఉద్యోగ విరమణ కావలసిన ఉపాధ్యాయుడు విద్యాశాఖ అధికారులను బురిడీ కొట్టించేసి స్కూల్ అసిస్టెంట్ నుండి గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా అవతారమెత్తి ఏకంగా తన జేబుకు పచ్చపెన్ను పెట్టుకున్నాడు ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి అతన్ని అసలు పుట్టిన తేదీ పదో తరగతి సర్టిఫికెట్లు పాఠశాల బోనోఫైడ్ ప్రకారం 05/04/1963 కానీ ప్రమోషన్ కోసం సర్వీస్ పుస్తకంలో మరియు ఆన్ లైన్ లో తప్పుగా నమోదు చేసుకుంది మాత్రం 05/04/1965 ఈ తతంగం అంతా సమాచార హక్కుచట్టం ద్వారా వెలుగులోకి వచ్చింది అతడికి ఓ ఉపాధ్యాయ సంఘం అండదండలు మెండుగా ఉన్నట్టు సమాచారం ఇది రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదర్ గూడ మండలం పెద్దఎల్కిచెర్ల జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న వెంకట్ రెడ్డి వ్యవహరించిన తీరు ఇది ఉపాధ్యాయులనే కాకుండా విద్యాశాఖ అధికారులను విస్మయానికి గురి చేస్తుంది సమాచార హక్కు చట్టం ద్వారా ఇది వెలుగులోకి రావడంతో విద్యాశాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు గత 12 నెలల క్రితం ఉద్యోగ విరమణ చేసుకోవాల్సిన ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి విధులు నిర్వహిస్తూనే ఇప్పటివరకు సుమారుగా 15 లక్షల జీతాన్ని ప్రభుత్వం నుంచి తీసుకున్నారు ఇంత జరుగుతున్న రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారన్న విమర్శలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి మొదటి నుండి కూడా రంగారెడ్డి జిల్లా విద్యాశాఖలో బదిలీలు పదోన్నతులలో భాగంగా పలు సందర్భాలలో పెద్ద ఎత్తున జిల్లాశాఖ కార్యాలయానికి పెద్ద ఎత్తున ముడుపులు ముడుతుంటాయనేది బలమైన విమర్శ కొన్ని సందర్భాలలో బంగారు కానుకల చర్చ కూడా కొనసాగింది ఇది ఇలా ఉంటే గతంలో రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్న రవీంద్రనాథ్ అనే ఉపాధ్యాయుడు 2024 మార్చి నెలలో ఉద్యోగ విరమణ జరిగినప్పటికీ జూన్ 2024లో ప్రమోషన్ జాబితాలో పేరు నమోదు చేశారు విద్యాధికారులు కానీ సదరు ఉపాధ్యాయుడు నిజాయితీగా జాబితా నుండి తన పేరు తొలగించమని తనే విద్యాశాఖ అధికారులకు విన్నవించుకోవడంతో జాబితా నుండి పేరును తొలగించారు అనేక సందర్భాలలో ఉపాధ్యాయుల భార్యాభర్తల కేసులలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందనే ఆరోపణలు కూడా వినిపించాయి ఈ అవినీతిపై పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పై అధికారులకు ఫిర్యాదు చేసిన దాఖలాలు లేకపోలేదు..

### విచారణ జరిపి క్రిమినల్ చర్యలు తీసుకుంటాం..

జరిగిన ఈ తంగంపై రంగారెడ్డి జిల్లా డిఈఓ సుషిందర్ రావును వివరణ కోరగా పుట్టినరోజు తేదీనీ మార్చుకొని ప్రమోషన్ కోసం ప్రయత్నించిన విషయం తమ దృష్టికి వచ్చిందని కచ్చితంగా ఇప్పటికే అతని పదోతరగతి ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని ఆదేశించామని అతను ఇవ్వడం లేదని అతనిపై విచారణ జరిపి క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ప్రభుత్వము నుండి అతను ఉద్యోగ విరమణ తర్వాత తీసుకున్న జీతాన్ని మొత్తం రికవరీ చేస్తామని అవసరమైతే జైలుకు కూడా పంపిస్తామని తెలిపారు.

**డిఈఓ సుషిందర్ రావు**

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలి

- టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**కొండాపూర్, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** రైతులు ఆరుకాలం పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని నిర్మల జగ్గారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొండాపూర్ సొసైటీలో గొల్లపల్లి సొసైటీలో చైర్మన్ మాణిక్ రెడ్డి, ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీజీఐసీ చైర్మన్ నిర్మల రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ చైర్మన్ నిర్మల రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. ప్రతి గింజలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో నే విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహారెడ్డి, జగదీష్, వెంకటేశం గౌడ్, జయరాములు గోపాల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి నర్సింలు, ఏవో గణేష్,కొండాపూర్ సొసైటీ సీఈవో సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి పోర్టల్ దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుంది

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** దేశంలో భూభారతి చట్టం రోల్డ్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రతి రైతుకు భరోసా,భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు నిద్ర పోకుండా మేధావులతో కలిసి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. భూభార తి చట్టం పై అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసిన నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామం లో గురువారం ఏర్పాటు చేసి న భూ భారతి రెవెన్యూ సద స్సు కు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టానికి, భుభారతి చట్టానికి ఎంతో తేడా ఉందని, భూభారతి చట్టం రైతు భూ సమస్యకు పరిష్కారం చూపుతుందన్నారు.తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని ప్రతి పక్ష శాసన సభ్యులే అసెంబ్లీలో తనను అడిగారని, కానీ ప్రతి పక్ష నేత శాసన సభలో భూ భారతి చట్టానికి ఆమోదం తెలపకుండా అడ్డుపడ్డారని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్ద కు వెళ్లాల్సి ఉండేదని, కానీ భూభారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపా యి తీసుకోకుండా భూ సమ స్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. రైతుకు, భూమికి మధ్య ఉన్న బంధా న్ని ఈ చట్టం దృఢం చేస్తుంద న్నారు. గత ప్రభుత్వం ధరణి తో వేలాది ఎకరాలను కొల్లకొ డితే, భూ భారతి ద్వారా అర్హు లైన పేదలకు భూములు పంచాలనే ఆలోచన తమ ప్రజా ప్రభుత్వానిది అన్నారు.అసైన్డ్ భూములకు కూడా హక్కులు కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ వీఆర్వో వ్యవస్థను కుప్ప కూల్చిందని, కానీ ఈ ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవిన్యూ అధికారిని నియమించి, అర్హులైన వారిని మళ్లీ తీసుకువచ్చి గ్రామాల్లో ఇలాంటి భూ సమస్య ఉన్నా అక్కడే పరిష్కారం చూపిస్తామన్నారు. కోర్టులో లేని ప్రతి భూ సమస్యను పరిష్కరించడమే భూభారతి ముఖ్య ఉద్దేశమన్నారు. సమస్యల తక్షణ పరిష్కారంలో భాగంగా తీసుకొచ్చిన ఈ సంస్కరణలు అమలు చేసేందుకు నారాయణపేట జిల్లాకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీ, రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా ప్రజల తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్య క్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యే లు డాక్టర్ వాకిటి శ్రీహరి, డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి, బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి, భూభారతి ప్రత్యేక అధికారి యాదగిరి, ప్రిన్సిపల్ సెక్రెటరీ రెవిన్యూ శాఖ, జ్యోతి బుద్ధ ప్రకాష్ ఐ ఏ ఎస్, ప్రిన్సిపాల్ సెక్రటరీ రెవిన్యూ శాఖ,సీసీ ఎల్ ఏ సెక్రెటరీ మంద మకరంద్ ఐఏఎస్,జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్,జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, న్యాయవాది భూమి సునీల్, ఆర్డీఓ రామచందర్ నాయక్, డిసిసి అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి,మద్దూరు సింగిల్ విండో చైర్మన్ నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్‌రెడ్డి సేవలు మరువలేనివి

- జిల్లా సెక్టోరియల్ అధికారి రంగనాథ్
- మండల విద్యాధికారి రాళ్ళబండి పద్మయ్య



**కోహెడ, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** మండలంలోని శనిగరం ఉన్నత పాఠశాలలో మెంగన బాల్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల యొక్క పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు సమావేశమును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా సెక్టోరియల్ అధికారి రంగనాథ్, మండల విద్యాధికారి రాళ్ళ బండి పద్మయ్య లు హాజరై మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది తప్పనిసరి, ఉద్యోగి భౌతికంగా పాఠశాలకు దూరమైనప్పటికీ తన జ్ఞాపకాలు ఎప్పటికీ విద్యార్థుల, తనతో కలిసి పని చేసిన ఉపాధ్యాయుల మనసులలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని అన్నారు.తన శిష్యులు ఎంతోమంది తన సూచనలు, సలహాలు పాటించి చక్కగా చదివి, మంచి ఉద్యోగాలలో, వివిధ రంగాలలో ఉన్నత స్థానాలలో స్థిరపడి ఉన్నారని అన్నారు.తను పదవీ విరమణ పొందినప్పటికీ వారి విలువైన సలహాలు సూచనలు పాఠశాలకు అందించాలని సూచించారు. సన్మాన గ్రహీత బాల్ రెడ్డి మాట్లాడుతూ నా 29 సంవత్సరాల ఉద్యోగ జీవితము నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. ఎంతోమంది విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు అందరూ నాకు చక్కగా సహకరించారు. నా ఉద్యోగ జీవితంలో నాకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి అలాగే నాకు జన్మనిచ్చిన నా తల్లిదండ్రులకు, బంధుమిత్రులకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. విద్యార్థులు, తోటి సహచర ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారు విద్యారంగానికి చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చాలా చక్కగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, తోటి సహచర ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థిని, విద్యార్థులు, బంధుమిత్రులు సన్మాన గ్రహీత బాల్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమావేశానికి అధ్యక్షత వహించిన శనిగరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సరళ, సెక్టోరియల్ అధికారి బేతి భాస్కర్, ప్రధానోపాధ్యాయులు ఎం.డి మహమూద్, ఎస్.పద్మ, ఏపీసీ చైర్మన్ సిరికొండ శ్యామల, ఉపాధ్యాయులు జి.వేణుగోపాల్, ఎల్.జగదీశ్వర్, పి.లక్ష్మి, కన్యాకుమారి, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు, వివిధ పాఠశాలల నుండి వచ్చిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిఆర్పిలు, ఎమ్మార్సీ సిబ్బంది, గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గ్రామీణ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు. గురువారం మానవపాడు మండలం లోని మానవపాడు నుండి చందాపూర్ వరకు రైతులకు ఉపయోగపడే రహదారి నిర్మాణ పనులు పరిశీలించి, గ్రామీణ ప్రాంత రైతుల రవాణా సౌకర్యాల మెరుగుదలకు తోడ్పడే ఈ రోడ్ ఫార్మేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఆలంపూర్ మండలంలోని ర్యాలంలాడు గ్రామంలో పశు కొట్టాల నిర్మాణం,నర్సరీ అభివృద్ధి పనులను పరిశీలించారు.పనుల నాణ్యతను సమీక్షించిన అధికారులు వేగవంతంగా సమయపాలనతో పనులను పూర్తి చేయాలని సూచించారు. నర్సరీలను సమర్థవంతంగా నిర్వహించి జూన్ నాటికి నర్సరీలోని మొక్కలు కనీసం మీటర్ ఎత్తులో ఉండేలా అవసరమైన సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అలంపూర్ లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉండేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వంద శాతం పని దినాలు కల్పించాలి,లేబర్ డిమాండ్ పై ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి పనిని సమర్థవంతంగా అమలు చేయాలనీ, ఉపాధి హామీ కూలీలకు నిరంతరంగా ఉపాధి కల్పించాలనీ అధికారులకు సూచించారు. గ్రామాల వారీగా మైక్రో ప్లాన్లు సిద్ధం చేసి,లేబర్ మొబిలైజేషన్‌కు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో 100 మంది కూలీలు హాజరు అయ్యేలా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. కూలీలకు వేసవి కాలం నేపథ్యంలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడంతో పాటు కనీస వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు పద్మావతి, భాస్కర్, కేజీబీవీ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఏపీఓలు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు పిల్లలు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి



**తూప్రాన్, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** గర్భిణీలు బాలింతలు పిల్లలు అందరికీ పోషక విలువలు గల ఆహారం తీసుకోవాలని పుట్టబోయే పిల్లలు ఉంటారని జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ హైమవతి తెలిపారు. తూప్రాన్ సెక్టర్ పరిధిలోని తూప్రాన్ -8 వ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమానికి అతిథిగా డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర హైమవతి పాల్గొని ప్రసంగించారు గర్భిణీలు, బాలింతలు, పిల్లలు అందరు మంచి పోషక విలువలు గల సమతుల ఆహారం తీసుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నరసాపూర్ సిడిపిఓ హేమ భార్గవి మాట్లాడుతూ తీవ్రలోప పోషణలో ఉన్న పిల్లలు తీనవల్సిన ఆహారం, తాగునీరు, పరిశుభ్రత గురించి తెలియజేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు, ఆరునెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శివకుమారి, సుజాత, సంతోష, మెహతా, ఏఎన్ఎం రేణుక, గర్భిణీ బాలింత తల్లులు, అంగన్వాడి టీచర్లు, ఆశ, అంగన్వాడి అయాలు పాల్గొన్నారు.

## భారీగా ఇసుక అక్రమ నిలువలు

- వంద ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక సీజ్

**చేర్యాల, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** భారీగా ఇసుక అక్రమ నిలువలు ఉంచిన వంద ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను పట్టివేసి సీజు చేసిన ఘటన బుధవారం వేచరేణి గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఇసుక నిల్వచేసారన్న సమాచారం మేరకు చేర్యాల తహశీల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్, ఆర్ఐ రాజేందర్ రెడ్డి వెళ్లి చూడగా అక్కడ సుమారుగా వంద ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక నిల్వను గుర్తించి సీజు చేశారు. ఇంత భారీ మొత్తంలో ఇసుక నిలువ చేయడం ఈ మధ్యకాలంలో ఎప్పుడు లేదు. ఈ అక్రమ ఇసుక నిల్వలో తరలింపులో ప్రధానంగా రాజకీయ నాయకులు ఉన్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమ ఇసుక రవాణా చేసినా ఇసుక డంపులు నిల్వ ఉంచినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు.



## కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలలో పరిశుభ్రతతో పాటు విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు క్వాలిటీ విద్య అందేలా చూడడంతో పాటు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ జిల్లాలోని మనోరాబాద్ మండలం కూచారం కేజీ.బీవీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను గురువారం ఆకస్మిక తనిఖీలో ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ.ఈ నరసింహులు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కేజీబీవీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలోని వంట గదులు, వాష్ రూం లలో పరిశుభ్రత ను పరిశీలించారు. స్టోర్ రూం ను , స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు విద్యార్థినిలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మినరల్ వాటర్ అందుబాటులో ఉందా..? మెను ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా..?అంటూ ప్రశ్నించారు. విద్యార్థినుల సానుకూల సమాధానం వ్యక్తం చేయడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల కేర్ తీసుకోవడం జరుగుతుందని విద్యార్థినిలకు మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం అందుతుందన్నారు. నాణ్యమైన గుణాత్మక విద్య అందించి విద్యార్థినులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని చెప్పారు.



## వరంగల్ సభకు కార్యకర్తలు తరలిరావాలి

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సదాశివపేట, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ కార్యకర్తలు తరలిరావాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పిలుపునిచ్చారు. వరంగల్ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం సదాశివపేట పట్టణంలో ఆవిష్కరించారు. అనంతరం బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ నెల 27న జరిగే సభ విజయవంతానికి దిశా నిర్దేశం చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని అన్నారు. బిఆర్ఎస్‌ను దూరం చేసుకుని తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. ఎప్పుడూ ఎన్నికలు వచ్చిన బిఆర్ఎస్‌ను ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు ఇంద్ర మోహన్ గౌడ్, చౌదరి ప్రకాష్, విద్యాసాగర్ రెడ్డి, శ్రీనివాస్, ఆకుల శివ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఖలీమ్ పటేల్, కోదూరు అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాదోని రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దప్పు నరసింహులు, నాయకులు ముబీన్,నాసిర్,కొత్తగొల్ల సోమ్ ,నాగుల విజయ్,సమీ,ఖమీల్, బరాడి శివ, బోడపల్లి అవినాష్, సున్నం కిరణ్, సత్యనారాయణ, పెద్దా గౌడ్,జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూభారతికి అంకురార్పణ

- రాబోయే రోజుల్లో సాగు భూములకు పక్కాగా హద్దులు నిర్ణయించేందుకు కసరత్తు
- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** మక్తల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి చట్టం 2025 పైన రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి రెవెన్యూ యంత్రాంగాన్ని కోరారు. తెలంగాణలో వివాద రహిత భూ విధానాలు ఉండాలన్నదే ప్రభుత్వ ప్రయత్నమని స్పష్టం చేశారు. ఆధార్ తరహాలో భవిష్యత్‌లో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకొస్తామని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి శుభసందర్భంగా ప్రభుత్వం నూతనంగా తెచ్చిన భూ భారతి చట్టం, భూ భారతి పోర్టల్‌ను ముఖ్యమంత్రి శిల్ప కళావేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ ప్రజలకు అంకితం చేశారు అని అన్నారు. పైలట్ ప్రాజెక్టుగా తొలి విడత భూ భారతిని మక్తల్ మండలాల్లో చేపడుతునము. ప్రజా పోరాటాల నుంచి పుట్టుకొచ్చిన రెవెన్యూ చట్టాలు, ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం. రెవెన్యూ అధికారులను ప్రజలకు చేరువలో ఉంచాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అందుకోసమే 10954 గ్రామపాలన అధికారులను నియమించబోతున్నాం అన్నారు. గత పాలకుల తరహాలో రెవెన్యూ సిబ్బందిని ప్రజల ముందు దోషులుగా నిలబెట్టే ఆలోచనకు ప్రజా ప్రభుత్వం వ్యతిరేకం. అవినీతికి పాల్పడే వ్యక్తులపైన కఠినంగా వ్యవహరిస్తాం కానీ వ్యవస్థపై కాదు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి విజ్ఞప్తులను తీసుకుని వాటిని పరిష్కరించాలి. ప్రభుత్వలక్ష్యం నెరవేరాలంటే రెవెన్యూ సిబ్బంది మాత్రమే ఆ పనిని చేయగలరు. రెవెన్యూ సిబ్బంది రైతాంగాన్ని రెండు కళ్ల లాంటి వారు. రెవెన్యూ శాఖపైన కొందరు సృష్టించిన అపోహలను తొలగించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. ఆర్ఓఆర్ భూమి హక్కుల పరిరక్షణ, రిజిస్ట్రేషన్ ముటిషన్ జరుగుతాయని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యూటిషన్ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తహసీల్దార్ సతీష్ కుమార్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యువ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి భూభారతి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తూప్రాన్, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** ఎన్నో సంవత్సరాలుగా ఉన్న భూవివేదాలను శాశ్వతంగా పరిష్కరించి దిశగా భూభారతి దోహదం చేస్తుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తెలిపారు తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మక కార్యక్రమం, భూభారతి చట్టం -2025, అవగాహన సదస్సు మనోరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదిక ,తూప్రాన్ లోని లింగరెడ్డి గార్డెన్లో ఏర్పాటుచేసిన రైతుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, రెవిన్యూ శాఖ మాత్యులు సందేశాన్ని, వర్చువల్ ద్వారా రైతులు వీక్షించడం జరిగింది ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన రైతులకు, భూ భారతి చట్టం విధి విధానాలపై తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి రైతులకు భూ లబ్ధిదారులకు సుదీర్ఘంగా వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి నూతన చట్టం భూ వివాదాల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తుందని అన్నారు పరిష్కరించే దిశగా రెండంచెల వ్యవస్థ ద్వారా భూభారతి పరిష్కరిస్తుందని అన్నారు.. ఏ భూ వివాదమైన వివాదంపై తిరుగు వర్గాలకు నోటీసులు గ్రామపంచాయతీలో నోటీసు గ్రామస్తులందరు సమక్షంలో బహిరంగ విచారణ చేసిన అనంతరమే చిన్న చిన్న సమస్యలను తహసిల్దార్లు పరిష్కరిస్తారని ఆపైన సమస్యలను ఆర్డిఓ ద్వారా పరిష్కరిస్తారని నెల రోజుల్లోపు పరిష్కరించాలని రికార్డుల్లో అమలు అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. ఈ సదస్సులలో స్పెషల్ ఆఫీసర్ లు సీఈవో ఎల్లయ్య, ఎస్సీ ఈ నర్సింలు, ఎంపీడీవో శేషాద్రి కృష్ణమూర్తి, తాసిల్దార్ విజయలక్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు, వ్యవసాయ అధికారులు, రెవెన్యూ సిబ్బంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా రాజన్న ఆలయ అభివృద్ధికి చర్యలు

**దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్**

**శృంగేరి పీఠం అనుమతులు తీసుకుని జూన్ నుంచి ఆలయ పునర్నిర్మాణం పనులు ప్రారంభిస్తాం**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (జనంసాక్షి)**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చేభక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాజన్న ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు. గురువారం వేములవాడలో దేవాదయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి ఆలయ అభివృద్ధిలో భాగంగా పరిసర ప్రాంతాలను పరిశీలించారు అనంతరం వారు ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనము చేయగా ఆలయ ఈఓ వినోద్ రెడ్డి స్వామి వారి శేష వస్త్రాలు ప్రసాదాలను అందజేశారు. అనంతరం చైర్మన్ ఛాంబర్ లో దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధి కోసం రూ 38 కోట్ల ప్రకటించారన్నారు. ఆగమ శాస్త్రం,వాస్తు అంశాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా ఆలయం పునః నిర్మాణం చేపట్టాలని కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తిర్ణం అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ 76 కోట్ల , అన్నదాన సూత్రానికి రూ 35 కోట్ల మంజూరు చేసిందన్నారు. దేవాలయ అభివృద్ధి,పట్టణ అభివృద్ధి సమాంతరంగా జరగాలని లక్ష్యంతో రోడ్డు వెడల్పు పనులకు రూ 47 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు.అన్నదానం సత్రం నిర్మాణ పనులకు టెండర్ పూర్తి చేసామన్నారు. శృంగేరి పీఠాధిపతుల అనుమతి, ఆశీర్వాదం తీసుకొని ఆలయ అభివృద్ధి పనులు చేపడుతున్నామనన్నారు. వచ్చే నెలలో రొడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్న క్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా స్వామివారికి జరిగే పూజలకు ఎక్కడ ఆటంకం కలగదని,ఆగమ శాస్త్రం ప్రకారం పూజలు యథావిధిగా ఆలయ అర్చకులు నిర్వహిస్తారన్నారు. స్వామి దర్శనం కోసం వచ్చే భక్తుల ఇబ్బందులు తొలగించేందుకు, భక్తులకు స్వామి దర్శనం వేగంగా కల్పించేందుకు మెరుగైన వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శృంగేరి పీఠం అనుమతులు తీసుకున్న తర్వాత ఆలయ అభివృద్ధి పనులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి జూన్ నెలలో ఆలయ పునర్నిర్మాణం పనులు ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు.

**రాజన్న భక్తులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు...**

స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు రాజన్న ఆలయ అభివృద్ధి జరగనున్న క్రమంలో భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనం కల్పించే స్థలాలను పరిశీలించమన్నారు. ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం, అభిషేకం మండపం, కోడె కట్టుట, క్యూ లైన్ తదితర ఆర్జిత సేవల కోసం చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్థపతి వల్లినాయగం,ఆర్కిటెక్ సత్యనారాయణ, ఈఓ వినోద్ రెడ్డి, ఈఈ రాజేశ్, డీఈ రఘు నందన్, ఆర్అండ్ బీ సీఈ బిల్డింగ్స్ రాజేశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బీ సీఈ ఎలక్ట్రికల్ లింగారెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ బీ లక్ష్మణ్, జిల్లా ఈఈ వెంకట రమణయ్య, ఆలయ ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు నమిలికొండ రాజేశ్వర శర్మ, శరత్ శర్మ పాల్గొన్నారు.

# పోచంపల్లిని సందర్శించిన స్మితా సబర్వాల్

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 16(జనం సాక్షి)**



: చేనేత వస్త్రాల తయారీపై అవగాహన కార్యక్రమాలకు హాజరుకానున్న మిస్ వరల్డ్ పోటీ కంటెస్టెంట్స్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు రాష్ట్ర టూరిజం శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్ అన్నారు. బుధవారం రోజున భూదాన్ పోచంపల్లి లోని హ్యాండ్లూమ్ పార్క్ ను రాష్ట్ర టూరిజం శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి పర్యటన ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా టూరిజం శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్ మాట్లాడుతూ తెలంగాణలో పోచంపల్లి అనేది చేనేత మగ్గంలో చాలా పేరు గాంచినది అని, మే 15వ తేదీన జరగబోయే మిస్ వరల్డ్ అవగాహన కార్యక్రమం ద్వారా నేషనల్ ఇంటర్నేషనల్ ఆడియన్స్ కు చెప్పే విధంగా ప్రమోట్ చేస్తామని అన్నారు. మిస్ వరల్డ్ పర్యటనలో బాగంగా పార్కు యొక్క రూపు రేఖలు మార్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణలోని ముఖ్యమైన , ప్రదేశాల్లో వీరు పర్యటిస్తారని, పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యూరియా కలిసిన నీరు తాగి 11 మేకలు మృతి

## రూ.2 లక్షల నష్టం

**చెన్నారావుపేట, ఏప్రిల్ 17(జనం సాక్షి):**



యూరియా కలిసిన నీటిని తాగి 11 మేకలు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని ఖాదర్ పేట గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన చెవ్వ రవి, సింగిరెడ్డి సాయిరెడ్డిలు తమ మేకలను తీసుకొని రోజువారి మాదిరిగానే మేత కోసం గ్రామ శివారులోకి వెళ్లారు. ఇదే గ్రామానికి చెందిన కూస సుదర్శన్ వ్యవసాయ బావి వద్ద యూరియా కలిపిన నీటిని ప్రమాదవశాత్తు మేకలు తాగడంతో చెవ్వ రవికి చెందిన 8 మేకలు, సింగిరెడ్డి సాయిరెడ్డికి చెందిన 3 మేకలు మొత్తం 11 మేకలు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సుమారు వీటి విలువ రూ.2 లక్షల వరకు ఉంటుందని బాధితులు రోదిస్తూ తెలిపారు. వీరి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని గ్రామ మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి కోరారు.

# పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం

**వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కు భూమి పటం**

**భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 17 (జనంసాక్షి)**




భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో, గన్నేరువరంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు కరీంనగర్ జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి, ఎన్ని రోజులలో పరిష్కరించాలి అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు.

ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యునల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని అన్నారు. హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. 300 రూపాయల ఫీజుతో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి, తహసీల్దార్లు, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత నీటి సరఫరాపై కొరడా

**అధికారులు, సిబ్బందిని అభినందించిన ఎండీ అశోక్ రెడ్డి**

**హైదరాబాద్ (జనంసాక్షి)**



: జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నం-4 రెడ్ హిల్స్ పరిధిలోని పుట్లిబౌలి లో కలుషిత నీటి సరఫరాను అధికారులు అరికట్టారు. పొల్యూషన్ ఐడెంటిఫికేషన్ మెషిన్ సాయంతో లీకేజీని గుర్తించి మరమ్మతులు చేసి కలుషిత నీరు సరఫరా రాకుండా చేశారు. ఫలితంగా కలుషిత నీటి సరఫరా సమస్య పరిష్కారం అయింది. పుట్లిబౌలి చౌరస్తా వద్ద నాలాలోంచి నిర్మించిన 350 ఎంఎం డయా సిఐ ట్రంక్ మెయిన్ పైప్ శిధిలం అయినట్టు గుర్తించారు. దీనివల్ల ఈ ప్రాంతంలో కలుషిత నీరు సరఫరా అవుతోందని ప్రజలనుంచి ఫిర్యాదులు అందాయి. అయితే ఎక్కడ లీకేజీ అవుతోందో గుర్తించడం అధికారులకు కష్టమైంది. చివరికి పొల్యూషన్ ఐడెంటిఫికేషన్ మెషిన్ సాయంతో ట్రంక్ మెయిన్‌లోకి పంపిన కెమెరా సహాయంతో దెబ్బతిన్న ప్రాంతాన్ని గుర్తించారు. ఈ లీకేజీ గుర్తించిన ప్రదేశం ప్రధాన రహదారిపై ఉండడం, చాలా రద్దీగా ఉండే ప్రధాన రోడ్డులో మధ్య భాగంలో ఉంది ఉండడంతో ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పోలీస్ అధికారులతో సమన్వయంతో గత మూడు రోజులుగా రాత్రింబవళ్ళు నిరంతరంగా పనులు చేపట్టి కలుషిత నీటి సరఫరా సమస్య పరిష్కరించారు. ప్రధాన రహదారిపై ఉన్న పనులు చేపట్టి కలుషిత నీటి సరఫరా సమస్య పరిష్కరించి సరఫరా పునరుద్ధరించిన అధికారులు, సిబ్బందిని ఎండీ అశోక్ రెడ్డి అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాగే కష్టపడి పనిచేయాలని సూచించారు. సీజీఎం, జీఎంతో సహా మొత్తం బృందం చేసిన పని నిజంగా అభినందనీయమైనది. ఈ పని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, మనం నిబద్ధతతో పనిచేస్తే ఎన్నో సమస్యలు శాశ్వతంగా పరిష్కరించవచ్చు అని అన్నారు.

# శిశువు మృతి ఘటనపై విచారణ



**పాలకుర్తి, ఏప్రిల్ 17(జనంసాక్షి)**



ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి చెందిందంటూ ఆందోళనలు జరిగిన నేపథ్యంలో గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యాధి కారులు విచారణ చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జనగాం డి ఎం అండ్ హెచ్ ఓ మల్లికార్జున్ రావు గురువారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి విచారణ చేపట్టారు. గర్భిణి ఎప్పుడు అస్పత్రిలో చేరింది. ఆమెకు అందించిన మందులు, ఔషదాల వివరాలు ఏ ఏ పరీక్షలు నిర్వహించారు. ఆ సమయంలో డాక్టర్లు ఎవరు విధుల్లో ఉన్నారు. ఆరోగ్య సిబ్బంది పాత్ర, ప్రసవానికి ఆస్పత్రికి పచ్చిన సమయంలో' ఏ పరీక్షలు నిర్వహించారు. ఏమేం మందులు ఇచ్చారు. జనగాం ఎం సి హెచ్ కు ఎందుకు రెఫర్ చేయలేదు. చేస్తే వారు ఎందుకు వెళ్లలేదు. ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లాలని ఎవరి ఆదేశాలు మేరకు సూచించారు. ప్రసవం చేస్తామని 24 గంటలు ఆస్పత్రిలో అబ్జర్వేషన్లో పెట్టి ప్రైవేటుకు ఎందుకు వెళ్లమన్నారని బాధితులు అగ్రహం వ్యక్తం చేశారు. బాదితులు వెల్లబుచ్చిన అంశాలను సైతం వైద్యాధికారులు పరిగణలోకి తీసుకొని విచారణ చేపట్టారు. తదనంతరం డిఎం అండ్ హెచ్ ఓ మల్లికార్జున్ రావు ప్రైవేటు ఆస్పత్రికి వైద్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విచారణ నివేధి కను జిల్లా కలెక్టర్ కు అందచేస్తామని తెలిపారు. వైద్యసేవలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని శిశువు మృతి చెందిన ఘటనలో బాధుల్యపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సాధారణ ప్రసవాలు నిర్వహించి ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాల నేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆయన వెంట అడిషనల్ డీఎం అండ్ హెచ్ ఓ రవీందర్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధీర్, డాక్టర్ సిద్ధార్థరెడ్డి ఉన్నారు.

# పసికందు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి




**పాలకుర్తి, ఏప్రిల్ 17(జనం సాక్షి)**

ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం వల్ల మృతి చెందిన పసికందు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి దయాకర్ రావు గురువా రం పరామర్శిం చారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియ ల్లో దయాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా దయాకర్ రావు మాట్లాడుతూ పసికందు కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సాధారణ ప్రసవం కోసం వచ్చిన గర్భిణికి ప్రసవం చేయకుండా వైద్యులు నిర్లక్ష్యం చేసినందునే పసికందు మృతి చెందినట్లు ఆరోపించారు. అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల నాగిరెడ్డి. మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు. మాజీ వైస్ ఎంపీపీ గూడ దామోదర్, మాజీ సర్పంచ్ మల్యాల సరిత- పరుశరాములు, ఉప సర్పంచ్ బొడిగె ప్రదీప్, గుండెవేని కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు,

# డిజిపిఎస్ పరికరంతో స్పీడ్‌గా సర్వే ప్రక్రియ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి)**



: డిజిపిఎస్ పరికరం సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చెప్పారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ.16.78 లక్షల విలువ గల డిజిటల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (డిజిపిఎస్) పరికరాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కుసుమకుమారికి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతికత వినియోగంతో సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయవచ్చని అన్నారు. జిల్లాలో పరిశ్రమలు, రహదారుల నిర్మాణం, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయడానికి డిజిపిఎస్ పరికరం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరికరం సాయంతో సర్వే ప్రక్రియ మరింత సులభతరం, ఖచ్చితంగా, పారదర్శకంగా జరుగుతుందన్నారు. సిబ్బందికి ఇది మరింత సౌలభ్యాన్ని కలిగిస్తుందని ప్రాధాన్యతను గమనించి సర్వేలో వేగం పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడి కుసుమకుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్త భూభారతి చట్టం రైతులకు వరం

**భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/గణపురం, (జనంసాక్షి)**




: కొత్త భూభారతి చట్టం రైతులకు వరమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారా యణరావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం నిర్వహించిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
అవగాహన సదస్సు ప్రారంభానికి ముందు భూభారతి నూతన చట్టంపై రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైతుల భూములకు పట్టాలు, భూమి హక్కులు లేక రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. భూ వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చట్టాన్ని తెస్తామని తెలిపిన విధంగా వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు స్పష్టం చేశారు. భూపాలపల్లి జిల్లాలో 10,900 ఎకరాలకు పట్టాలు లేక రైతులు ఇబ్బందులు
పడుతున్నారని ఈ చట్టం ద్వారా వారందరి సమస్య తీరుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజావాణిలో దాదాపు 70 నుండి 80 శాతం సమస్యలు భూములకు సంబంధించినవే వస్తున్నాయని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా ఇప్పుడు పరిష్కరించడానికి అవకాశం కలిగిందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ రవి, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, సింగిల్ విండో చైర్మన్లు కుమార్ యాదవ్, సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్, రైతులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు గురై 20 గొర్రెలు మృతి

- రూ.2 లక్షల వరకు నష్టం
- ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడి ఆవేదన



**బొంరాస్‌పేట, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** మండల పరిధిలోని బుర్రి తండా గ్రామపంచాయతీ పరిధిలోని మైసమ్మ గడ్డ తండా పరిసర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో పిడుగు పాటుకు గురై 20 గొర్రెలు మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. బాధితుడు పీక్య నాయక్ తెలిపిన వివరాల ప్రకారం ఒక్కసారిగా వర్షం రావడంతో తాండా పరిసరాల్లో మేత మేస్తున్న 50 గొర్రెలు మర్రిచెట్టు కిందకు చేరాయి. ఒక్కసారిగా పిడుగుపాటుకు గురై 20 గొర్రెలు మృత్యువాత పడ్డాయని,రూ. 2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

## భూ భారతి అర్ఆర్ చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**గుండాల, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకవచ్చిన భూ భారతి కొత్త చట్టంతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇది వరకు అన్ని రికార్డులు సరిగ్గా ఉంటే హక్కుదారులు ఎలాంటి అధైర్యపడరాదని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. భూ భారతి కొత్త చట్టంపై గురువారం ఆళ్లపల్లి, గుండాల మండల కేంద్రాల్లోని రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధరణి స్థానంలో కొత్తభూమి హక్కుల రికార్డు పొందుపర్చడమే భూ భారతి చట్టం అని అన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసి సకాలంలో విచారణ చేసి, న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులో ఆర్టీవో మధు, ఏడీఏ తాతారావు, తహశీల్దార్ ఇమ్మానుయేల్, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో శ్యాంసుందర్ రెడ్డి, ఏఓ వెంకటరమణ, ఎస్సై రాజమౌళి. ఏఈఓలు, ఏపీఓ, టి ఏ లు పాల్గొన్నారు.

## ఆధార్ తరహాలో భూధార్ కార్డు



**భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** భూ భారతి చట్టం, రైతులకు మేలు చేసే విధంగా, సమస్యలు పరిష్కరించేందుకు అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు .గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం పై ప్రజలకు అవగాహన సదస్స లో కలెక్టర్ హనుమంతరావు, అదనపు రెవెన్యూ కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి పాల్గొన్నారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు పోవడానికి ప్రభుత్వం భూమి ఉన్న ప్రతి ఒక్కరికి భూధార్ కార్డులు దశల వారిగా అందిస్తుందన్నారు. ప్రజలకు, రైతులకు నాలుగు భూములు ఉంటే నాలుగు భూధార్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాలలో ప్రతి పేదవారికి ఈ చట్టం ద్వారా భూ సమస్య పోవడానికి ఈ చట్టం శాశ్వత చిరునామా అని అన్నారు. గ్రామాలలో రైతులు భూమి సమస్యల వల్ల ఇబ్బందులు పడుతున్నందున ప్రభుత్వం ఆలోచన చేసి భూ భారతి చట్టం ద్వారా ప్రజలకు మేలు చేసే విధంగా నియమాలు రూపొందించిందని అన్నారు. అవగాహన సదస్సులో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, సంబంధిత తహసిల్దార్ , ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కక్షాపూరిత రాజకీయాలు సరికాదు

- ఈడి ఆఫీస్ ముందు టీపీసీసీ ధర్నాలో మంత్రి శ్రీధర్ బాబు




**మంథని, ఏప్రిల్ (జనంసాక్షి) :** తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే భారతీయ జనతా పార్టీ(బీజేపీ) కక్షాపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఈడీ కార్యాలయం ఎదుట గురువారం నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. 12 ఏళ్ల కిందటి కేసును ఇప్పుడు తెరపైకి తీసుకురావడం వెనుకున్న ఆంతర్యమేంటని ప్రశ్నించారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ధరల పెరుగుదల, అంతర్జాతీయ స్థాయిలో తగ్గుతున్న రూపాయి విలువ, నిరుద్యోగం తదితర సమస్యలపై నిలదీస్తున్నందుకే కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను బీజేపీ టార్గెట్ చేసిందన్నారు. స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను పణంగా పెట్టిన గాంధీ కుటుంబంపై రాజకీయ దురుద్దేశంతోనే తప్పుడు కేసులు పెట్టారన్నారు. పార్టీ ఆత్మస్థైర్యం దెబ్బ తీసేలా రాజకీయ ప్రతీకార చర్యలకు పాల్పడుతుందన్నారు. కక్షాపూరిత రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఎన్ని కేసులు పెట్టినా.. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

## భూ భారతి చట్టం ద్వారా ప్రతి ఒక్కరికి పరిష్కారం



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** భూభారతి చట్టం ద్వారా భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరికి సత్వర పరిష్కార మార్గం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టం పై ప్రజలకు అవగాహన సదస్సలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి పాల్గొన్నారు .డా.బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అవగాహన సదస్సులో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, సంబంధిత తహసిల్దార్లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మేలు చేసేందుకే భూ భారతి చట్టం

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం భూమి హక్కుల రికార్డు చట్టం 2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు గురువారం కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పేద రైతుల కోసం భూ భారతి చట్టం వచ్చిందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన ఏ సమస్య అయినా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలు లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు ఎన్నో రోజులు సమాలోచనలు చేసి మేధావులు, అధికారులు అందరితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ముందుగా రాష్ట్రంలోని నాలుగు జిల్లాలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసిన తర్వాత ఈ చట్టాన్ని శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ చట్టంతో 80 శాతం సమస్యలు తహసిల్దార్ ద్వారా పరిష్కారం అవుతాయని, తక్కిన 20 శాతం ఆర్డిఓ లేదా జిల్లా కలెక్టర్ ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూ భారతిలో రైతు సమస్యలు పరిష్కారం కాకపోతే అప్పీల్ కు వెళ్లే అవకాశం కూడా ఉందని అన్నారు. అంతకుముందు దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, అడిషనల్ ఎస్పీ మౌనిక, మండల ప్రత్యేక అధికారి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి తదితరులు భూ భారతి చట్టంపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. వారివెంట డిపిఆర్వో వెంకటేశ్వర్లు, ఏ.డి శ్రీలక్ష్మి, తహసిల్దార్ ఎండి అన్వర్ హుస్సేన్, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, ఎంఆర్ఐ శ్రీనివాస్, ఏఓ జానకి రాములు, పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, పెద్దిశెట్టి సుధాకర్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఉట్కూరి వేమన్ రెడ్డి, కుంభం శ్రీనివాస్ గౌడ్, నాయిని సుభాష్ రెడ్డి, అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్, బొడ్డుపల్లి సైదులు, ఖైసర్ ఖాన్, లాలు నాయక్, గంధం సురేష్, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, వివిధ శాఖల అధికారులు, రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ ఒత్తిడితో యువకుడు ఆత్మహత్య



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** బెట్టింగ్ వ్యసనానికి తీవ్రమైన ఒత్తిడి, మానసిక ఒత్తిడికి నవ యువకుడు బలి అయ్యాడు. ఈ విషాద ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ నాగేశ్వర తెలిపిన ప్రకారం గద్వాల్ కి చెందిన పవన్ మసాబ్ ట్యాంక్‌లో ఎం.టెక్ చదువుతున్నాడు. అతని స్నేహితులు ఎన్. గౌతమ్ రోహిత్‌లతో కలిసి అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు. తన కుమారుడు తనకు ఫోన్ చేసి బెట్టింగ్ యాప్ ద్వారా నష్టపోయానని తన తండ్రైన పెద్ద నరసింహులు వెల్లడించాడని, నష్టం గురించి ఒత్తిడి ఎదుర్కొంటున్నాడని ,దీనికి ప్రతిస్పందనగా, ఫిర్యాదుదారుడు తన ఉపశమనం కోసం వివిధ దశల్లో రూ.98,200 మొత్తాన్ని బదిలీ చేశాడు. 16.04.2025న, దాదాపు 7గంటల ప్రాంతంలో, ఫిర్యాదుదారుడి మేనల్లుడు శ్రీకాంత్ ఫోన్ చేసి పవన్ అత్తాపూర్‌లోని అద్దె ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలియజేశాడు. బెట్టింగ్ చేయడానికి, పవన్ తన ఐఫోన్ 15 రాయల్ ఎన్‌ఫీల్డ్ థండర్‌బర్డ్ 350 సిసి బైకు విక్రయించాడు. కుటుంబం యొక్క వ్యవసాయ ఆధారిత ఆదాయం నుండి నిధులను కూడా ఉపయోగించాడు. ఈ డబ్బు అంతా ఖర్చు చేసినప్పటికీ, అతను బెట్టింగ్ యాప్ నుండి ఎటువంటి రాబడిని పొందలేదు. ఆర్థిక నష్టాలు దాని ఫలితంగా వచ్చిన మానసిక ఒత్తిడి కారణంగా పవన్ ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## భూభారతి చట్టం దేశానికి ఆదర్శం




**దేవరకొండ, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** భూ భారతి చట్టం చారిత్రాత్మక చట్టంమని,పేదవాడికి అండగా ఉండేలా ఈ చట్టం తీసుకువచ్చామని,భూభారతి చట్టం దేశానికి ఆదర్శం కాబోతుందని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు. భూ భారతి చట్టం( భూమి హక్కుల రక్షణ చట్టం-2025) పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఆయన దేవరకొండ రైతు వేదికలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రతి రైతుకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, రైతుల భూముల సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి లు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్తంభాలు వేశారు.. కనెక్షన్ మరిచారు..!

- చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు
- ఉన్నత అధికారుల మాట సైతం బేఖాతరు
- పాములు, తేళ్ళు తిరుగుతున్నాయి
- గ్రామప్రజలు



**చింతకాని, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** చింతకాని మండల పరిదిలోని రామకృష్ణ పురం గ్రామం తూర్పు బజార్ రాము కిరణం ఎదురుగా ఉన్న స్తంభం ఒరిగి కింద పడే స్థాయిలో ఉంది దానికి ప్రత్యాన్మాయంగా కొత్త విద్యుత్ స్తంభాలు వేసినా విద్యుత్ సరఫరా ఇవ్వమని ఉన్నత స్థాయా అధికారి చెప్పిన క్రింద స్థాయి విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తురాని, గ్రామ ప్రజలు సమస్యని విద్యుత్ ఏ.డికి ఫిర్యాదు చేయగా సమస్యని పరిష్కరించాలని ఏ.ఈ కి ఆదేశాలిచినప్పటికీ ఏ.ఈ కరెంట్ లైన్ మెన్ ఈ సమస్య పరిష్కారించక పోవడం తో అక్కడ రాత్రి సమయంలో వెలుతురు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని, అంతే కాక అక్కడ చిన్న పిల్లలు ఆడవారు తిరుగుతున్నారు పాములు, తేళ్ళు తిరుగుతున్నాయని భయాందోళనగా ఉందని ప్రజలు వాపోతున్నారు. కరెంట్ పోల్స్ వేసి ఉంది వాటికీ కలెక్షన్ ఇస్తే సరిపోతుందని, ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని తమ సమస్యను త్వరగా పరిష్కరించడాని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## చింతలపాలెం రైతులకు పరిస్కారం దిశగా హామీ ఇచ్చిన మంత్రి ఉత్తమ్



**చింతలపాలెం, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, చింతలపాలెం రైతులతో కలసి ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్ లైన్ బాధిత రైతుల భూ సమస్యల గురించి హైదరాబాద్ జలసౌదాలో నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి పరిస్థితిని తెలియజేయగా, వెంటనే స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చింతలపాలెం(ఎంబీసీ) ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్ లైన్ సమస్యలపై తక్షణమే ఇరిగేషన్ %జజు ఱ% కలెక్టర్ తో మాట్లాడారు,సాధ్యమైనంత వరకు రైతుల సమస్యలను పరిష్కరించి రైతుల భూసేకరణకు న్యాయం జరిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బాధిత రైతులు పాల్గొన్నారు.

## భూ వివాదాల పరిష్కారానికి 'భూ భారతి'

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** భూ భారతి నూతన చట్టం భూ వివాదాల పరిష్కారానికి 'భూ భారతి' దోహదం చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా మనోరాబాద్ మండలం రైతు వేదిక వద్ద భూభారతి నూతన చట్టంపై గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తూప్రాన్ ఆర్టీవో జై చంద్ర రెడ్డి , తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,ఎండిఓ కృష్ణమూర్తి, ఈ.ఈ పంచాయతీరాజ్ నరసింహులు, పి.ఎ.సిఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు హితవు పలికారు. అనంతరం భూలబ్ధిదారుల సమస్యలపై సమాధానాల ద్వారా నివృత్తి చేశారు. ఈ సదస్సులలో డిప్యూటీ తాసిల్దార్ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు, , తదితలు పాల్గొన్నారు.

## భూభారతితో సమస్యలు పరిష్కారం

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**హుజూర్‌నగర్ / గరిడేపల్లి, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం హుజూర్ నగర్ డివిజన్ పరిధిలోని గరిడేపల్లి మండల కేంద్రంలోని రామకోటయ్య పంక్షన్ హాల్ లో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహాతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని, రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని, ఇప్పుడు మండల స్థాయిలో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు 23 మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సు లు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లా ఎస్పి నరసింహ మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రజలకి గ్రామ స్థాయి లో అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహించటం జరుగుతుందని భూ పరిపాలన లో సమస్యలు పరిష్కరించేందుకు సమగ్రమైన చట్టం రూపొందించటం చాలా అద్భుతం అని తెలిపారు. ప్రజలు భూమి హద్దులు వద్ద ఘర్షణ పడి కొట్లాటకి పోయి ప్రాణాలు కోల్పోయి అనవసరంగా రౌడీ షీట్, పి డి యాక్ట్ నమోదు అవుతాయని ఎ సమస్య ఉన్న రెవిన్యూ అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ శ్రీనివాసులు, తహసీల్దార్లు కవిత, నాగార్జున రెడ్డి, సైదులు, కమలాకర్, మంగా, జ్యోతి, సురేందర్ రెడ్డి, గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాం రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు షేక్ చాంద్ మియా, పాకాల పరమేష్, బల్గూరి సందీప్, పి ఎ సి ఎస్ చైర్మన్లు సత్యనారాయణ, సుధాకర్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- రైతులకు మద్దతు ధర అందించాలి
- వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా



**సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కు రైతులు తీసుకువచ్చే ధాన్యంకు మద్దతు ధర అందించాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా సంబంధిత మార్కెట్ అధికారులను ఆదేశించారు.గురువారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ను ఆయన సందర్శించి రైతుల ధాన్యాన్ని పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలను తీసుకుంటుందని అన్నారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యంకు మూడు రోజుల్లో రైతుల డబ్బులను వారి అకౌంట్ లలో జమ చేస్తుందన్నారు.సన్న ధాన్యానికి బోనస్ క్వింటాకు రూ.500 చెల్లిస్తుందని వివరించారు. మార్కెట్, ఐకెపి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు తేమ, తాలు లేకుండా శుభ్రంగా తీసుకువస్తే వెంటనే కొనుగోలు చేయడంతో పాటు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందవచ్చని అన్నారు.సుదూర ప్రాంతాల నుంచి మార్కెట్ కు వచ్చే రైతులకు వేసవి కాలం దృష్ట్యా చల్లటి తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. గురువారం మార్కెట్ కు 616 మంది రైతులు 19 వేల 198 క్వింటాల ధాన్యం తీసుకురాగా జై శ్రీరామ్ రకం ధాన్యంకు అత్యధికంగా క్వింటాకు రూ. 2379 ధర లభించిందని అన్నారు.ఆయన వెంట మార్కెట్ సెక్రటరీ సంతోష్ కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్, యుడిసి ఖాసిం, కాంగ్రెస్ నాయకులు మర్ల కరుణాకర్ రెడ్డి, ధారావత్ ధర్మానాయక్, సిరివెళ్లి సైదులు, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.






## హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో
# మరో లగ్జరీ ప్రాజెక్ట్

హైదరాబాద్: ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ రాఘవ.. తమ తాజా ప్రాజెక్ట్ 'సింక్ బై రాఘవ'ను ప్రకటించారు. ఈ ప్రీమియం లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉంది.హైదరాబాద్‌లో అత్యధిక డిమాండ్ కలిగిన ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 7.19 ఎకరాల్లో విస్తరించి ఉన్న రాఘవ 'సింక్' ఐదు 61 అంతస్తుల టవర్లు కలిగి ఉంది.సింక్‌లోని ప్రతి రెసిడెన్షియల్ ఫ్లాట్ ప్రత్యేకంగా తీర్చిదిద్దిన సౌకర్యాలను కలిగి ఉంటుంది. 'ది ఒయాసిస్' పార్టీ ప్రాంగణాలు, వాకింగ్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్స్, పిల్లల కోసం ప్రత్యేక ఆట స్థలాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్‌లో ప్రతి టవర్‌లో పికిల్‌బాల్ కోర్టులు, పార్టీ డెక్, యోగా డెక్‌తో కూడిన స్కై లాంజ్ కూడా ఉంది. అంతే కాకుండా వ్యాపార కేంద్రాలు, ప్రఖ్యాత విద్యా సంస్థలు, ఆసుపత్రులు కూడా దీనికి దగ్గరగా ఉన్నాయి. సింక్ బై రాఘవ కేవలం నివాస ప్రదేశం మాత్రమే కాదు, ఇది ఒక హై-ఎండ్ ఆర్కిటెక్చరల్ అద్భుతం. చిన్న చిన్న అంశాల మీద కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ.. నాణ్యమైన మెటీరియల్స్ ఉపయోగించినట్లు.. రాఘవ మేనేజింగ్ డైరెక్టర్ హర్ష రెడ్డి పొంగులేటి అన్నారు. డిజైన్, ఫినిష్ , ఫీచర్స్ అన్నీ కూడా ప్రస్తుత జీవన విధానాలకు దగ్గరగా ఉన్నాయని పేర్కొన్నారు.

# నాలుగో రోజూ లాభాల్లో..

### సెన్సెక్స్ 1500 పాయింట్లు జంప్..
### ర్యాలీకి ఐదు కారణాలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. అమెరికా, చైనా మధ్య నెలకొన్న ఘర్షణ వాతావరణం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా..ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సూచీలను ముందుండి నడిపించాయి. దేశీయంగా కనిష్ఠ స్థాయికి రిటైల్ ద్రవ్యోల్బణ చేరడం, విదేశీ మదుపర్ల కొనుగోళ్లు కూడా పాజిటివ్ సెంటిమెంట్‌కు తోడయ్యాయి. దీంతో సెన్సెక్స్ 1500 పాయింట్ల మేర లాభపడి మళ్లీ 78 వేల మార్కును దాటగా.. నిఫ్టీ దాదాపు 400 పాయింట్ల మేర లాభపడి 23,800 ఎగువన ముగిసింది. మదుపర్ల సంపదగా వ్యవహరించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.4 లక్షల కోట్లకు పైగా పెరిగి రూ.419 లక్షల కోట్లకు చేరింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 76,968.02 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,044.29) వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత క్రమంగా లాభాల్లోకి వెళ్లిన సూచీ.. ఇంట్రాడేలో 78,616.77 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1508.91 పాయింట్ల లాభంతో 78,553.20 వద్ద ముగిసింది. నిఫ్టీ 414.45 పాయింట్ల లాభంతో 23,851.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.85.35గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ షేర్లు మినహా మిగిలిన షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎటర్నెల్ (జొమాటో), ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 3,324 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**కారణాలు ఇవీ..**

బ్యాంకింగ్ స్టాక్స్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ కలిసి సెన్సెక్స్‌ను దాదాపు 600 పాయింట్లు పెరగడంలో దోహదపడ్డాయి. విదేశీ సంస్థా గత మదుపర్లు బుధవారం రూ.3,936 కోట్ల విలువైన ఈక్విటీలను కొను గోలు చేశారు. రెండు సెషన్లలో ఈ మొత్తం దాదాపు రూ.10 వేల కోట్లు గా ఉంది. ఇది మన దేశీ ఈక్విటీ మార్కెట్లపై నమ్మకాన్ని పెంచింది. అమె రికా కరెన్సీ అయిన డాలరు విలువ బలహీన పడడం మన మార్కెట్లకు సానుకూల పరిణామం అని అనలిస్టులు చెబుతున్నారు. టారిఫ్‌ల విషయంలో అమెరికా, జపాన్ మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. ఇది సెంటిమెంట్‌ను బలపరిచింది. ఇదే తరహాలో భారత్‌తో కూడా సానుకూల ఒప్పందాలు కుదిరే అవకాశం ఉందన్న అంచనాలు దీనికి తోడయ్యాయి.దీంతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ 66 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దిగుమతులపై ప్రధానంగా ఆధారపడే భారత్‌కు ఎంతకాలం తక్కువ ధరల వద్ద క్రూడ్ లభిస్తే ఆ మేర ద్రవ్యలోటు తగ్గుతుంది.

## రూ.46.89 లక్షల స్కోడా కారు లాంచ్




2024లో ప్రపంచ మార్కెట్లో అడుగుపెట్టిన అయిన రెండవ తరం స్కోడా కొడియాక్ ఎట్టకేలకు భారతదేశంలో లాంచ్ అయింది. ఇది లౌరిన్ %ఁ% క్లెమెంట్ స్పోర్ట్‌లైన్ అనే రెండు వేరియంట్లలో అందుబాటులో ఉంది. వీటి ధరలు వరుసగా రూ. 46.89 లక్షలు, రూ. 48.69 లక్షలు (ఎక్స్ షోరూమ్).2025 స్కోడా కొడియాక్ కారు దాని మునుపటి మోడల్ కంటే కూడా చాలా అద్భుతంగా ఉంది. ఈ కారు ముందు భాగంలో సిగ్నేచర్ బటర్‌ఫ్లై గ్రిల్ ఉంటుంది. స్ప్లిట్ హెడ్‌ల్యాంప్ అలాగే ఉంది. కొత్త ఎల్ఈడీ డేటైమ్ రన్నింగ్ లాంప్ సిగ్నేచర్‌లను పొందుతాయి. బంపర్ రెండు అంచులలో ఫంక్షనల్ ఎయిర్ వెంట్స్‌ను పొందుతుంది. 18 ఇంచెస్ అల్లాయ్ వీల్స్, వెనుక భాగంలో సీ షేప్ టెయిల్ లాంప్ వంటివన్నీ ఇక్కడ కనిపిస్తాయి. కొత్త కొడియాక్ దాని మునుపటి మోడల్ కంటే కొంత పెద్దదిగా ఉంటుంది.కొడియాక్ లోపలి భాగంలో 13 ఇంచెస్ ఫ్లోటింగ్ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 10 ఇంచెస్ డిజిటల్ డ్రైవర్ డిస్ప్లే, టూ స్పోక్ స్టీరింగ్ వీల్, యాంబియంట్ లైటింగ్, పనోరమిక్ సన్‌రూఫ్, వైర్‌లెస్ ఆపిల్ కార్‌ప్లే మరియు ఆండ్రాయిడ్ ఆటో, 13 స్పీకర్ కాంటన్ సౌండ్ సిస్టమ్, 3 జోన్ క్లైమేట్ కంట్రోల్ వంటి ఫీచర్స్ ఉన్నాయి.ఇంజిన్ విషయానికి వస్తే.. 2025 కొడియాక్ కారులో 2.0 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది.



## భూమిపై మామ,అల్లుల్ల
# పెట్టుబడులు

**ఏడెకరాలు కొన్న నటుడు.. భూమి విలువ రూ.కోట్లపైమాటే..**

సినీ ప్రముఖులు, క్రీడాకారులు తమదైన రంగాలలో రాణిస్తూనే.. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఇందులో భాగంగానే నటుడు సునీల్ శెట్టి.. ఆయన అల్లుడు భారత్ క్రికెటర్ కేఎల్ రాహుల్ ఇద్దరూ కలిసి థానే వెస్ట్‌లోని ఓవాలేలో 7 ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్లు తెలిసింది.ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ (ఐజీఆర్) వెబ్‌సైట్ ప్రకారం.. ఈ భూమి విలువ రూ. 9.85 కోట్లు అని తెలుస్తోంది. దీనికి సంబంధించిన లావాదేవీలన్నీ.. 2025 మార్చిలో జరిగాయి. ఈ భూమి ఆనంద్ నగర్, కాసర్వాడవలి మధ్య ఉంది. ఇది థానే వెస్ట్‌ను తూర్పు, పశ్చిమ ఎక్స్‌ప్రెస్ హైవేకు సమీపంలో ఉండటం వల్ల వ్యాపార కనెక్టివిటీకి కూడా అనుకూలంగా ఉంటుంది.స్క్వేర్ యార్డ్స్ ప్రకారం.. స్టాంప్ డ్యూటీ ఖర్చులు రూ. 68.96 లక్షలు అని, రిజిస్ట్రేషన్ చార్జీలు రూ. 30,000 అని తెలుస్తోంది.భారతదేశపు ప్రముఖ క్రికెటర్లలో ఒకరైన కేఎల్ రాహుల్.. జాతీయ జట్టు తరపున అన్ని ఫార్మాట్లలో ఆడారు. వైస్ కెప్టెన్‌గా పనిచేశారు మరియు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో జట్లకు నాయకత్వం వహించారు. సియట్ టీ20 ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ వంటి అవార్డులతో గుర్తింపు పొందిన రాహుల్, భారతదేశంలో అత్యధిక పరుగులు సాధించిన వారిలో ఒకరుగా ఉన్నారు.ఇక నటుడు సునీల్ శెట్టి విషయానికి వస్తే.. ఈయన సుమారు 100 కంటే ఎక్కువ సినిమాలలో నటించారు. భారతీయ సినిమాకు ఆయన చేసిన కృషికి రాజీవ్ గాంధీ అవార్డు దక్కింది. సినిమాల్లో మాత్రమే కాకూండా ఫిట్‌నెస్, రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ వెంచర్లలో కూడా సునీల్ శెట్టి రాణిస్తున్నారు.




## అమెరికా టారీఫ్ టెన్షన్లు
## చౌకైన కార్లు ఇక కనుమరుగు!

అమెరికా టారిఫ్‌లు వాహన ధరలను పెంచుతాయని నిస్సాన్ అమెరికా ఛైర్మన్ క్రిస్టియన్ మ్యూనియర్ ఆందోళన వ్యక్తం చేశారు. సుంకాల వల్ల మధ్యతరగతి, దిగువ తరగతి ప్రజలు కారు కొనలేని పరిస్థితులు నెలకొంటున్నట్లు తెలిపారు.మెక్సికో నుంచి ఎగుమతయ్యే వాహనాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 25 శాతం సుంకాలు ఆటోమొబైల్ కంపెనీలను కుదిపేస్తాయని చెప్పారు.'20,000 డాలర్ల(రూ.16 లక్షలు) సగటు ధర కలిగిన నిస్సాన్ వెర్సా మెక్సికోలో తయారవుతుంది. టారిఫ్ అమల్లోకి రావడంతో అమెరికాకు దీని ఎగుమతులు కష్టంగా మారుతున్నాయి. యూఎస్‌లో చౌకగా లభించే కారు ఇకపై కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. మెక్సికోకు బదులుగా అమెరికాలోనూ నిస్సాన్ చౌక వాహనాలను తయారు చేయడం సాధ్యమే అయినప్పటికీ, మెక్సికో నుంచి కొన్ని విడిభాగాలను దిగుమతి చేసుకునేందుకు అనుమతి ఇవ్వకపోతే సవాళ్లు ఎదురవుతాయి' అని మ్యూనియర్ అన్నారు.కాక్స్ ఆటోమోటివ్ విశ్లేషణ ప్రకారం.. యూఎస్‌లో కారు సగటు ధర 48,000 డాలర్లు(సుమారు రూ.40 లక్షలు). ప్రభావిత మోడళ్ల ధరలకు టారిఫ్‌లు 10% నుండి 15% వరకు అదనంగా పెరుగుతాయి.





### భారత సంతతి వైద్యురాలు
# ముంతాజ్ పటేల్‌కి అరుదైన గౌరవం

**లండన్:** ప్రతిష్టాత్మక రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్(ఆర్‌సీపీ) 124వ ప్రెసిడెంట్‌గా భారత సంతతికి చెందిన డాక్టర్ ముంతాజ్ పటేల్ ఎన్నికయ్యారు.యూకే వైద్య నిపుణుల సంఘంలో ప్రపంచవ్యాప్తంగా నిపుణులుగా పేరున్న 40 వేల మంది వైద్యులు సభ్యులుగా ఉన్నారు.ఇక, ఇంగ్లండ్‌లోని లంకాషైర్‌లో డాక్టర్ పటేల్ జన్మించారు. ఈమె తల్లిదండ్రులు భారత్‌కు చెందిన వారు. మాంచెస్టర్‌లో కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్‌గా డాక్టర్ ముంతాజ్ పనిచేస్తున్నారు. ఆర్‌సీపీకు మొట్టమొదటి ఇండో-ఆసియన్ ముస్లిం ప్రెసిడెంట్‌గా ఆమె చరిత్ర సృష్టించారు. 16వ శతాబ్దంలో ఆర్‌సీపీ ఏర్పాటయ్యాక ఐదో మహిళా అధ్యక్షురాలుగా ముంతాజ్ పటేల్ నిలిచారు. సోమవారం ముగిసిన ఎన్నికలో డాక్టర్ ముంతాజ్ గెలుపొందారు. నాలుగేళ్ల పదవీకాలం ప్రారంభం ఖరారు కావాల్సి ఉంది. ఆర్‌సీపీ వైస్ ప్రెసిడెంట్(ఎడ్యుకేషన్-ట్రెయినింగ్)గా, తాత్కాలిక ప్రెసిడెంట్‌గా 2024 జూన్ నుంచి కొనసాగుతున్నారు. ఆర్‌సీపీ ప్రెసిడెంట్‌గా కౌన్సిల్ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యురాలుగా ఉంటారు.

## 'షిండేపై గతంలోనూ దేశద్రోహి వ్యాఖ్యలు చేశారు కదా!'

ముంబై: స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రాకు బాంబే హైకోర్టు ఊరట ఇచ్చింది. డిప్యూటీ సీఎం షిండేపై చేసిన వ్యాఖ్యల కేసులో తాము తుది ఆదేశాలిచ్చేదాకా కమ్రాను అరెస్ట్ చేయొద్దంటూ బుధవారం ఆదేశాలు వెలువరించింది.కునాల్ కమ్రా వేసిన క్వాష్ పిటిషన్‌పై వాదనలు పూర్తి కావడంతో తీర్పు రిజర్వ్ చేసింది.ఓ షోలో షిండేను ఉద్దేశించి పేరడీ సాంగ్ పాడే క్రమంలో 'దేశద్రోహి' అంటూ కునాల్ కమ్రా వ్యాఖ్యానించిన సంగతి తీవ్ర దుమారం రేపడం తెలిసిందే. ఈ వ్యాఖ్యల కుగానూ ఖర్ పీఎస్‌లో కమ్రాపై కేసు నమోదు అయ్యింది. అయితే.. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలంటూ కునాల్ కమ్రాకు బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ ఎస్ కోత్వాల్, ఎస్ మోదాక్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది.అయితే.. షిండేను ఉద్దేశించి దేశద్రోహి అనే వ్యాఖ్యలు కేవలం కునాల్ కమ్రా ఒక్కరే చేయలేదని, 2024 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో ప్రతిపక్షాలు ఏక్‌నాథ్ షిండేను ఉద్దే శించి 'ద్రోహి' వ్యాఖ్యలు చేశాయని అయినప్పటికీ ఎలాంటి చర్యలు కనిపించలేదని కమ్రా తరఫు న్యాయవాది నవ్రోజ్ సీర్వై వాదించారు. కానీ, ఈ కేసులో కావాలనే తన క్లయిం ట్, అతని తల్లిదండ్రుల్ని పోలీసులు ఇబ్బంది పెడుతున్నారన్నారు.

## టైమ్స్ జాబితాలో భారతీయులకు
# దక్కని చోటు!

### ట్రంప్, యూనస్, మస్క్‌లకు స్థానం

ప్రపంచమంతా ప్రతిష్ఠాత్మకంగా భావించే టైమ్ మ్యాగజైన్ జాబితా 2025 విడుదలైంది. వంద మంది పేర్లతో కూడిన జాబితాను విడుదల చేసింది.అయితే అత్యంత ప్రభావశీల వ్యక్తుల జాబితాలో ఈ ఏడాది భారతీయులెవరికీ చోటు దక్కకపోవడం గమనార్హం. 2025కి గానూ మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ జాబితాను టైమ్ మ్యాగజైన్ విడుదల చేసింది. ఇందులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, నోబెల్ బహుమతి గ్రహీత.. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, టెస్లా సీఈవో ఇలాన్ మస్క్ తదితరులకు చోటు దక్కింది. జిమ్నాస్ట్ సిమోన్ బైల్స్, పాపులర్ సింగర్ ఈద్ షరీన్, ఏఐ దిగ్గజం డెమిస్ హస్సాబిస్ తదితరుల పేర్లు ఉన్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. భారత్ నుంచి ఈ ఏడాది జాబితాలో ఒక్కరికి కూడా చోటు దక్కలేదు. గతంలో.. షారూఖ్ ఖాన్, అలియా భట్, సాక్షి మాలిక్(రెజ్లర్) పేర్లు ఈ జాబితాకు ఎక్కిన సంగతి తెలిసిందే. అయితే ఈ మధ్య సంవత్సరాల్లో ఇలా భారతీయుల పేర్లు లేకపోవడం ఇదే తొలిసారి. ఈసారి విశేషం ఏంటంటే.. నేరుగా భారతీయులకు చోటు దక్కకపోయినా భారత సంతతికి చెందిన వర్టెక్స్ ఫార్మాసూటికల్స్ సీఈవో రేష్మా కేవలరమణి పేరు ఈ జాబితాలోకి ఎక్కింది. రేష్మ ముంబైలో పుట్టారు. ఆమెకు 11 ఏళ్ల వయసున్నప్పుడు ఆ కుటుంబం అమెరికాకు వలస వెళ్లి స్థిరపడింది.




### టైమ్ జాబితాకు ప్రాధాన్యత ఎందుకు?

టైమ్ మ్యాగజైన్ అనేది న్యూయార్క్ కేంద్రంగా నడిచే వార్త ప్రచురణ సంస్థ. 1923 మార్చి 3వ తేదీన ఇది ప్రారంభమైంది. సమకాలీన వార్తలకు పాఠకులకు అందించే ఉద్దేశంతో హెన్రీ లూస్, బ్రిటన్ హాడెన్ దీనిని స్థాపించారు. కాలక్రమేణా దీనికి ప్రపంచస్థాయి ఆదరణ లభించింది. అనేక రంగాలను మలుపు తిప్పిన వ్యక్తుల పేర్లతో ప్రతీ ఏటా జాబితా విడుదల చేస్తూ వస్తోంది టైమ్స్ మ్యాగజైన్. అలా..అత్యంత ప్రభావశీలురైన వ్యక్తుల జాబితాను 1999లో తొలిసారి రిలీజ్ చేసింది టైమ్ మ్యాగజైన్. మేధావులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు ఈ జాబితా గురించి విస్తృతంగా చర్చించుకోవడం మొదలుపెట్టారు. అయితే 2004 నుంచి క్రమం తప్పకుండా ప్రతీ ఏడాది జాబితాను విడుదల చేస్తూ వస్తోంది టైమ్ మ్యాగజైన్.

### పాము కాటు కాదు..
# భార్య నిర్వాకమే..



ప్రియుడికి తనకు మధ్యలో అడ్డుగా ఉన్నాడని భర్తను ముక్కలు చేసి సిమెంట్ డ్రమ్ములో కుక్కింది ఓ భార్య.ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్‌లో చోటు చేసుకున్న ఈ ఉదంతం దేశవ్యాప్తంగా ఎంతటి చర్చకు దారి తీసిందో తెలిసిందే. ఈ క్రమంలో తమ ప్రాణాలను రక్షించుకునేందుకు ఒకరిద్దరు భర్తలు తమ భార్యలను ప్రియుడికి ఇచ్చి వివాహం చేసిన సందర్భాలూ చూశాం. ఇప్పుడు అదే ప్రాంతంలో మరో ఘోరం చోటు చేసుకుంది.రెండు రోజుల కిందట సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన ఓ వార్త తీవ్ర చర్చనీయాంశమైంది. నిద్రలోనే ఓ వ్యక్తిని పాము పదిసార్లు కాటేసిందని, ఆ విష ప్రభావంతో అతను కన్నుమూశాడని. రాత్రంతా ఆ పాము అలాగే పక్కలోనే ఉండిపోయింది. ఉదయం దానిని తొలగించి అతన్ని ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు కూడా బాగా వైరల్ అయ్యాయి. దీంతో 'పాపం' అనుకున్నారంతా. అయితే బుధవారం సాయంత్రం ఈ కేసులో పోస్టుమార్టం నివేదిక బయటకు వచ్చింది. అందులో షాకింగ్ విషయం ఒకటి వెలుగు చూసింది.మీరట్ అక్బర్‌పూర్ సదాత్ గ్రామానికి చెందిన అమిత్(25) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో ఏప్రిల్ 14వ తేదీ రాత్రి మంచంలో నిద్రిస్తున్న అతన్ని పాము కాటేయడంతో మరణించాడని ప్రచారం చేశారు. అయితే పోస్టుమార్టం నివేదికలో అతను విషం వల్ల కాకుండా ఊపిరి ఆడకపోవడం వల్లే మరణించాడని తేలింది. దీంతో పోలీసులు తమదైన శైలిలో విచారించగా.. భార్య రవిత అసలు విషయం బయటపెట్టింది.రవితకు అమర్‌జీత్ అనే యువకుడితో ఏడాదిగా వివాహేతర సంబంధం కొనసాగుతోంది. ఈ విషయం తెలిసి అమిత్ తన భార్యను మందలించాడు. అయినా తీరు మార్చుకోక పోవడంతో ఆ ఇంట్లో తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో ప్రియుడు అమర్ జీత్‌తో కలిసి భర్తను కడతేర్చాలని రవిత స్కెచ్ వేసింది. అమర్‌జీత్ సాయంతో అమిత్ నిద్రిస్తున్న సమయంలో గొంతు నులిపి ఊపిరి ఆడకుండా చేసి చంపింది. ఆపై రోజుకి రూ.వెయ్యి ఖర్చు అద్దెతో తెచ్చిన ఓ పామును మంచం మీద పడేసింది. పాము కాటు వల్లే చనిపోయాడని నమ్మించే ప్రయత్నం చేసింది. స్థానికుల సాయంతో పాములు పట్టేవాడిని తెచ్చి దానిని తొలగించింది. దీంతో జనం కూడా పాము కాటు వల్లే అతను చనిపోయాడని నమ్మి సోషల్ మీడియాలో వైరల్ చేశారు.రవితతో పాటు అమర్‌జీత్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనలో ఇంకా వేరే ఎవరి ప్రమేయం ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.




## రీల్స్ చేస్తూ..
## 'అమ్మా' అని అరుస్తూ..

**గంగానదిలో కొట్టుకుపోయిన మహిళ**

ఉత్తరకాశీ: విహారయాత్ర కాస్త విషాద యాత్రగా మారింది. ఇన్‌స్టా రీల్స్ చేస్తున్న ఓ మహిళ నదిలో కొట్టుకుపోయింది. ఘటన జరిగి గంటలు గడుస్తున్నా ఆమె ఆచూకీ దొరకకపోవడంతో ఆమె మృతి చెంది ఉంటుందని పోలీసులు ప్రకటించారు. పోలీసుల వివరాల మేరకు.. నేపాల్‌కు చెందిన ఓ మహిళ తన కుమార్తెతో కలిసి ఉత్తరఖండ్‌లోని ఉత్తరకాశీలోని తన బంధువుల ఇంటికి వచ్చింది. సరదాగా గడిపేందుకు తన 11 ఏళ్ల కుమార్తెతో కలిసి మణి కర్ణిక ఘాట్‌ను సందర్శించింది. ఉత్తరకాశిలోని గంగానదికి కీలకమైన ప్రవాహమైన భాగీరథి నదిని వీడియో తీయమని తల్లి తన 11ఏళ్ల బాలికకు ఫోన్ ఇచ్చింది. అనంతరం తల్లి నదిలో దిగింది. తల్లి కోరికతో బాలిక ఫోన్ తీసుకుని వీడియో తీయడం ప్రారంభించింది.రీల్స్ చేసేందుకు ప్రయత్నించింది. ఓ వైపు కెమెరా వైపు చూస్తూ నవ్వుతూ.. అకస్మాత్తుగా నీటిలోకి జారి పడింది. 'అమ్మా' అని కేకలు వేసినా ప్రయోజనం లేకుండా పోయింది. బలమైన నీటి ప్రవాహానికి మహిళ నదిలో కొట్టుకుని పోయింది.అప్రమత్తమైన పర్యాటకులు అధికారులకు సమాచారం అందించారు. మహిళ జాడ కోసం రెస్క్యూ టీం రంగంలోకి దిగింది. అయినప్పటికీ ఆమె ఆచూకీ దొరకలేదని తెలుస్తోంది.



## టారిఫ్‌ల పెంపుతో అమెరికన్లు
## ఆదాయ పన్ను కట్టక్కర్లేదు

పన్ను వచ్చాక పరిస్థితి మారిందని చెప్పారు."టారిఫ్‌ల నుంచి భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది. అది ఆదాయపు పన్నును భర్తీ చేస్తుంది. ప్రస్తుతం విధిస్తున్న పన్నులతో రోజుకు రెండు నుంచి మూడు బిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తుంది. గతంలో ఎన్నడూ ఇంత మొత్తం రాలేదు" అని వ్యాఖ్యానించారు. అంతేకాదు.. వ్యాపారాలు దెబ్బతినకుండా తాత్కాలికంగా సుంకాలకు విరామం ప్రకటించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తాను విధిస్తున్న సుంకాలను గ్రేట్ డిప్రెషన్ సమయంతో పోల్చడాన్ని ట్రంప్ కొట్టిపారేశారు. సుంకాల అమలుకు ముందే ఆ పరిస్థితి నెలకొందన్నారు.అమెరికా క్రిమినల్ జస్టిస్‌లో మార్పుల అంశంపై ట్రంప్ స్పందిస్తూ..ఎల్ సాల్వడార్ ప్రెసిడెంట్ నయిబ్ అనుసరిస్తున్న భద్రతా చర్యలను అభినందించారు. భారీ జైళ్లను నిర్మించడాన్ని మెచ్చుకొన్నారు. అంతేకాదు.. బైడెన్ సమయంలో దేశంలోకి అనుమతించిన నేరగాళ్లను వాటిలోకి పంపిస్తామన్నారు.

# గంజాయి నిర్మూలనకు పటిష్టంగా నిఘా పెట్టండి

నిజామాబాద్/ఆర్మూర్, ఏప్రిల్ 17 (జనంసాక్షి):




గంజాయి నిర్మూలనకు పటిష్టమైన నిఘా పెట్టాలని,మత్తు పదార్థాలకు బానిసలైన వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య అన్నారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలోని భీంగల్ పోలీస్ స్టేషన్ ను ఏసిపి వెంకటేశ్వర రెడ్డితో కలిసి గురువారం పర్యవేక్షించారు.సైబర్ మోసగాళ్ల నుండి ప్రజలను అప్రమత్తం చేయాలని, బెట్టింగ్ యాప్ ల ద్వారా ప్రజలు మోసపోకుండా అవగాహన నిర్వహించాలని పోలీసులకు హితవు పలికారు. పోలీస్ స్టేషన్ ను కలియతిరుగుతూ, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బంది సాధక బాధకాలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ రూరల్ సిఐ శ్రీధర్ రెడ్డి, భీంగల్ సిఐ సత్యనారాయణ, భీంగల్ ఎస్ఐ జి.మహేష్,కమ్మర్ పల్లి ఎస్ఐ జి అనిల్ కుమార్, ఎర్గట్ల ఎస్ఐ రాము, మోర్తాడ్ ఎస్.ఐ విక్రమ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఒలంపియాడ్‌లో పారమిత విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :



ఇటీవల ఇండియన్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ (ఐ.యన్.టి.యస్.ఓ.) విజయవాడ వారు వివిధ సబ్జెక్టులకు నిర్వహించిన ఒలంపియాడ్ పోటీలలో స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయిలో 8మంది విద్యార్థు టాప్ 5 స్థానాలను కైవశం చేసుకున్నారు. ఇందులో భాగంగా గణితంలో 6వ తరగతికి చెందిన టి. విరాట్ జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు, 7వ తరగతికి చెందిన ఎ. ఆశ్రిత్ జాతీయ స్థాయిలో 2వ ర్యాంకు, తిలక్ ఇస్రాని జాతీయస్థాయిలో 3వ ర్యాంకు, 8వ తరగతికి చెందిన వెల్ది హర్షిని, సిరి రెడ్డి జాతీయస్థాయిలో 5వ ర్యాంకు, ఆప్టిట్యూడ్ విభాగంలో 7వ తరగతికి చెందిన ఆశ్రిత్ జాతీయస్థాయిలో 5వ ర్యాంకు, 8వ తరగతికి చెందిన జె. సాయి రిషిత్ జాతీయస్థాయిలో మూడవ ర్యాంకు సాధించి బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు సాధించారని ప్రధానోపాధ్యాయుడు గోపిక్రిష్ణ తెలిపారు. వీరితోపాటు 23 మంది విద్యార్థులు గణితము, ఆప్టిట్యూడ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులను పారమిత హెరిటేజ్ పారమెత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, టి.యస్.వి. రమణ, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రధానోపా ధ్యాయులు గోపిక్రిష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, గైడ్ టీచర్స్ ప్రదీప్ కుమార్, అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వడ్డీ దందా వ్యాపారులపై పోలీసుల మెరుపు దాడులు

నిజామాబాద్/ఆర్మూర్, ఏప్రిల్ 17 ( జనం సాక్షి)



: ఎలాంటి అనుమతులు లేకుండా, రిజిస్ట్రేషన్ సైతం లేకుండా అక్రమంగా ఫైనాన్స్ లు ఏర్పడి, అక్రమ వడ్డీ దందా నిర్వహిస్తున్న అక్రమ వడ్డీ దందా వ్యాపారులపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు.నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అక్రమ వడ్డీ దందా నిర్వహిస్తున్న అక్రమ వ్యాపారుల నుండి ఫైనాన్షియల్ నోట్స్, ప్రామిసరీ నోట్స్, సెల్ డీడ్, బాండ్ పేపర్లు, 14 లక్షల పైగా నగదు స్వాధీనం చేసుకున్నారు. సామాన్య పేద కుటుంబాలకు చెందిన వారి అవసరాలను ఆసరాగా చేసుకొని ఫైనాన్స్ పేరుతో వారి వద్ద నుండి అధిక వడ్డీలు వసూలు చేస్తూ, ఆర్థికంగా మరింత ఇబ్బందులకు గురిచేస్తున్న అక్రమ వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హెచ్చరించారు.

# కెసిఆర్ సభకు ప్రతి వ్యక్తి కథానాయకులై కదలి రావాలి

**ఎల్కతుర్తి బహిరంగ సభ జనసముద్రం కావాలి**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

హుజురాబాద్, ఏప్రిల్ 17 ( జనం సాక్షి) :



బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో తలపెట్టిన బహిరంగ సభకు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ కథానాయకులై కదలి రావాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం హుజురాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గం నుంచి సుమారు లక్ష మంది తరలిరావాలని ఆయన అన్నారు. ఎల్కతుర్తి సభ జనసంద్రంగా మారాలన్నారు. బీఆర్ఎస్ పార్టీకి హుజురాబాద్ కంచుకోట అని అన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే ఎక్కువ మంది హాజరై హుజురాబాద్ సత్తా చాటాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు వదిలిపెట్టేదే లేదని అన్నారు. హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే తనపై కేసులు నమోదు చేస్తున్నారని, ఎన్ని కేసులు పెట్టిన ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు పోరాటానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లోనే ప్రజలనుంచి భారీ వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేసి ప్రభుత్వ పట్టణానికి పునాదిరాయి వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాల పట్ల రాష్ట్ర ప్రజలు విరక్తి చెంది ఉన్నారని, రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ దే అధికారం అని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండారెడ్డి, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# దేవాదుల ద్వారా నీళ్లిచ్చింది కేసీఆర్ ప్రభుత్వం

**కడియం దేవాదుల సృష్టికర్త ఎలా అవుతాడు?**

**జనగాం ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి**

స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :



దేవాదుల ప్రాజెక్టు కడియం సృష్టి అంటూ ఆయన చెబుతుండటం తప్పుడు ప్రచారమని, దేవాదులలో రాయి పడిందే తప్ప, తట్టెడు మట్టికూడా తీయని కడియం శ్రీహరి దేవాదుల సృష్టికర్త ఎలా అవుతాడని జనగామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి నిలదీశారు.ఈ నెల 27వ తేదీన వరంగల్ లో జరిగే బీ అర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కోసం స్టేషన్ ఘనపూర్ మండలా సన్నాహక సమావేశం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్ అధ్యక్ష తన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ2004 నుండి 2024 వరకు కడియం చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. శిలాఫలకంపై కడియం పేరు చూపిస్తే ముక్కు నెలకు రాస్తా అంటూ వ్యాఖ్యానించా రు. ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేసిన కడియం బూతులు మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు. స్టేషన్ ఘనపూర్ ప్రాంతానికి కడియం ఒక్కఎకరానికి కూడా నీళ్లు తేలేద న్నారు. దేవాదుల ద్వారా నీళ్లిచ్చింది కేసీఆర్ ప్రభుత్వ మని, కాంగ్రెస్ 40 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చిందని,కేసీఆర్ ప్రభుత్వం అయితే 5లక్షల ఎకరాల కు పైగా సాగు నీరందించింది అని వివరించారు. మరో ముఖ్య అతిథి తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటి కొండ రాజయ్య మాట్లాడుతూ

బీఆర్ఎస్ రజతోత్సవ సభలో రెండు మండలాల నుండి సుమారుగా 6 వేలమందికి తగ్గకుండా పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు.రాబోవు రోజుల్లో మీరు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు, నేను పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎప్పుడూమీకు అండగా ఉంటామ ని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి, నాయకులు ఆకుల కుమార్, అక్కెన పెళ్లి బాలరాజు పాల్గొన్నారు.

# ఏషియావన్ డిప్లొమాటిక్ ఎక్సలెన్స్ అవార్డు

**డాక్టర్ నవాబు మీర్ నసీర్ అలీఖాన్‌కు ప్రదానం**

హైదరాబాద్, ఏప్రిల్ 17 (జనంసాక్షి)




: భారత్, కజకిస్తాన్ దేశాల మధ్య వాణిజ్యం, పర్యాటకం, సాంస్కృతిక సంబంధాలు మెరుగుపర చడంలో డాక్టర్ నవాబు మీర్ నసీర్ అలీఖాన్ చేసిన కృషికి గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక 2024 - 25 ఏషియావన్ డిప్లొమాటిక్ ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేశారు. ఈయన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల కు హైదరాబాద్‌లో కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ కాన్సల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ అవార్డును సౌదీ అరేబియా, ఇండియా, థాయిలాండ్ 20 సమ్మిట్ (ఎస్ఐటీ20) సందర్భంగా న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన 25వ ఏషియన్ బిజినెస్ అండ్ సోషల్ ఫోరమ్‌లో ఇచ్చారు. ఈ అవార్డును డాక్టర్ అలీఖాన్ తరపున డిల్లీలోని కజకిస్తాన్ రాయబార కార్యాలయం రెండో కార్యదర్శి, సీనియర్ దౌత్యవేత్త యెర్మెక్ ఐట్మాగంబెటోవ్ స్వీకరించారు. డాక్టర్ అలీఖాన్ భారత్, కజకిస్తాన్ మధ్య రాజనీతి సంబంధాలను బలోపేతం చేయడంలో, కొత్త సహకార అవకాశాలు అన్వేషించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ హెల్త్‌కేర్, ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు డాక్టర్ జేసీ చౌదరి, ఆకాష్ హెల్త్‌కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ (ద్వారక) మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆశిష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# 19న చలో దారుస్సలాంను విజయవంతం చేయండి

కరీంనగర్, ఏప్రిల్ 17 (జనంసాక్షి)

**వక్ఫ్ సవరణ బిల్లు వ్యతిరేక బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరండి**

**ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపు**



ఈనెల 19న హైదరాబాద్ మహానగరంలో ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయం దారుసలాం గ్రౌండ్లో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన భారీ బహిరంగ సభకు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని యావత్తు ఎంఐఎం పార్టీ నాయకులు శ్రేణులు పార్టీల కతీతంగా ముస్లింలందరూ ఏకమై, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి తమ నిరసనను తెలిపేందుకు లక్షలాదిగా హాజరై విజయవంతం చేయాలని, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ భారీ బహిరంగ సభ కు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు జాతీయ అధ్యక్షుడు మౌలాన ఖాలీద్ సైఫుల్లా రహ్మానీ అధ్యక్షత వహిస్తారన్నారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ పిలుపు మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని ఎంఐఎం పార్టీ శ్రేణులు, నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం సంఘాల ప్రతినిధులు, ఉలేమా, హుఫ్ఫాజ్, మస్జిద్ ఇమాం,

మౌజన్లు, రాబోయే ముస్లిం పిల్లల భవిష్యత్ కోసం శాంతియుత నిరసన తెలిపేందుకు, లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. దాదాపు 500 వాహనాలలో 3000 మందిని కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

# దెబ్బతిన్న పంటల నివేదిక అందచేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):



అకాల వర్షాలకు దెబ్బ తిన్న వ్యవసాయ, వాణిజ్య పంటల నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ, ఉద్యాన అధికారులను ఆదేశించారు . గురువారం ఐడిఓసి కార్యాల యంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల నివేదిక రూపకల్పనపై వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట నష్టం అంచనాలు ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. పంట నష్టం జరిగిన రైతులకు పరిహారం అందజేసేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్, జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల నిరసన

చౌటుప్పల్, ఏప్రిల్ 17(జనం సాక్షి):




రోజురోజుకీ న్యాయావాదుల మీద దాడులు పెరిగిపోతున్నాయని వెంటనే న్యాయవాదుల సంరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూర్యాపేట కోర్టు న్యాయవాది ఎం.కిషోర్ మీద ప్రైవేట్ వ్యక్తుల దాడిని ఖండిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ కోర్టు ముందు న్యాయవాదులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటాచలపతి మాట్లాడుతూ దాడులకు పాల్పడుతున్న వారిపై కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల మీద దాడులు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాపోలు వేణు, కోశాధికారి జల్లా రమేష్,లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్, లేడీ రిప్రజెంటేటివ్ జ్యోతి,కార్యవర్గ సభ్యులు ఖయ్యూం పాషా, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, తాడూరి పరమేష్, శ్రీశ్కెలం,కానుగు వెంకటయ్య, గర్దాస్ రాఘవేంద్ర ,భరత్ చంద్ర, మేడి సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఐఎంఏ కృషి



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి)

:సూర్యాపేటలో డాక్టర్లు లేకుండా నడిపిస్తున్న వైద్యశాలల విషయంలో రాజీలేదని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఐఎంఏ కృషి చేస్తుందని సీనియర్ డాక్టర్ రామ్మూర్తి అన్నారు.సూర్యాపేటలో డాక్టర్ లేకుండా నడిపిస్తున్న వైద్యశాలల విషయమై గురువారం జిల్లా ఎస్పీకి ఐఎంఏ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనేజ్మెంట్ నిర్వహణలో డాక్టర్లు లేకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రుల విషయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి, జిల్లా ఎస్పీకి వినతి పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు.నేడు జిల్లా కలెక్టర్ ను కూడా కలిసి ఈ ఆసుపత్రుల విషయంలో చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ

వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సూర్యాపేట ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విభాగం ఎలాంటి రాజీ లేకుండా ముందుకు పోతుందని చెప్పారు.క్వాలిఫైడ్ డాక్టర్ల ద్వారానే ప్రజలకు వైద్యం అందేలా తమ వంతుగా కృషి చేస్తామన్నారు.నకిలీ డాక్టర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు యశ్వంత్ రెడ్డి, కిరణ్, ఎల్.రమేష్ నాయక్, తెలంగాణ మెడికల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ రాజీవ్ పాల్గొన్నారు.

# అపార్ట్మెంట్ పైనుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య

ఆర్మూర్, ఏప్రిల్ 17 (జనం సాక్షి)



:ఆర్మూర్ పట్టణంలోని కొటార్మూర్ లో గల మహాలక్ష్మి అపార్ట్మెంట్ ఐదవ అంతస్తు నుంచి దూకి చిట్యాల నీత (16) అనే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడినట్లు సిఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. మహాలక్ష్మి అపార్ట్మెంట్ లో ఫంక్షన్ కోసం వచ్చిన నీత బుధవారం రాత్రి 10 గంటలకు అపార్ట్మెంట్ లోని ఐదవ అంతస్తు నుంచి కిందికి దూకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పాలిటెక్నిక్ చదువుతున్న నీత కడుపునొప్పి బాధ భరించలేక ఐదవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# సూర్య, శ్రేయస్, పృథ్వీషా తప్పనిసరిగా ఆడాల్సిందే



**ముంబై (జనంసాక్షి) :** ముంబై క్రికెట్ అసోసియేషన్ సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్ సహా ముంబై ఆటగాళ్లందరికీ కొత్తగా ఆదేశాలను జారీ చేసింది. ఇక నుంచి ముంబై తరపున క్రికెట్ ఆడే ఆటగాళ్లందరూ ముంబై టీ20 లీగ్‌లో పాల్గొనడం తప్పనిసరి అని ఎంసీఏ తెలిపింది. ఐపీఎల్ ఆవిర్భావం తర్వాత ఎన్నో టీ20 లీగ్‌లు పుట్టుకొచ్చిన సంగతి తెలిసిందే. ముంబై టీ20 లీగ్ కూడా అలాంటిదే. ముంబై క్రికెట్ అసోసియేషన్ కూడా గత రెండు సీజన్లుగా టీ20 ముంబై లీగ్ ను నిర్వహిస్తోంది. ఈక్రమంలోనే మే 26 నుంచి జూన్ 5 వరకు మూడో ఎడిషన్ నిర్వహించేందుకు ఎంసీఏ షెడ్యూల్ ను ఖరారు చేసింది. టీ20 ముంబై లీగ్ కు సంబంధించి ఈ సీజన్ ను ప్రత్యేకంగా నిలిపిందుకు గానూ.. దేశవాళీ క్రికెట్ లో ముంబైకి ఆడుతున్న టీమిండియా స్టార్లందరినీ రంగంలోకి దింపాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే అజింక్య రహానే, సూర్య కుమార్, శ్రేయాస్ అయ్యర్, శివం దూబే, పృథ్వీ షా వంటి ఆటగాళ్లు ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక కాకపోతే, వారు ఈ లీగ్ లో ఆడాల్సి ఉంటుందని ముంబై క్రికెట్ అసోసియేషన్ కొత్త ఆర్డర్ జారీ చేసింది. వీలైతే రోహిత్ శర్మను కూడా రంగంలోకి దింపి ఈ టీ20 ముంబై లీగ్ కు మరింత ప్రాచుర్యం కల్పించాలని యోచనలో ముంబై క్రికెట్ అసోసియేషన్ ఉన్నట్లు తెలుస్తోంది. ముంబై క్రికెట్ అసోసియేషన్ అందరు ఆటగాళ్లు టీ-20 ముంబై లీగ్‌లో ఆడటం తప్పనిసరి చేసింది. భారత జాతీయ జట్టులో భాగమైన సూర్యకుమార్ యాదవ్, శ్రేయాస్ అయ్యర్, శార్దూల్ ఠాకూర్, శివం దూబే సహా అందరు ఆటగాళ్లను కూడా ఈ లీగ్‌లో ఆడాలని ఆదేశించారు. దీనికి సంబంధించి ఎంసీఏ ఒక ప్రకటన విడుదల చేస్తూ, "ముంబైలోని అందరు భారత ఆటగాళ్లు టీ-20 ముంబై లీగ్‌లో ఆడవలసి ఉంటుందని సమాచారం అందింది. ఈ లీగ్ ఐపీఎల్ తర్వాత వెంటనే ప్రారంభం కానుంది. భారత జట్టు తరపున ఆడుతున్న లేదా గాయపడిన ఆటగాళ్లకు మాత్రమే మినహాయింపు ఇవ్వబడుతుంది" అని పేర్కొంది. టీ20 ముంబై లీగ్‌లో ఆడే ప్రతి భారతీయ ఆటగాడికి రూ.15 లక్షలు ఇస్తామని.. ఇది వేలంలో వచ్చిన డబ్బు నుంచి వేరుగా ఉంటుందని ఎంసీఏ తెలిపింది. "టోర్నమెంట్‌లో పాల్గొన్నందుకు భారత ఆటగాళ్లకు అసోసియేషన్ విడిగా రూ. 15 లక్షలు ఇస్తుంది. ఇది కాకుండా, వారు వేలం నుండి విడిగా సంపాదిస్తారు. మేము బేస్ ధర, ఇతర వివరాలపై పని చేస్తున్నాము" అని ఎంసీఏ తెలిపింది. రాబోయే లీగ్‌లో పాల్గొనడానికి దాదాపు 2800 మంది స్థానిక ఆటగాళ్లు నమోదు చేసుకున్నారు. టీ-20 ముంబై లీగ్ వేలం మే నెలలో జరగనుంది. మే 26 నుండి టోర్నమెంట్‌ను ప్రారంభించాలని అసోసియేషన్ పరిశీలిస్తోంది, దీని టైటిల్ మ్యాచ్ జూన్ 5 న జరగవచ్చు.

# జట్టులో కీలకమైన బాధ్యతలు అందుకున్నా..

- అర్షదీప్ సింగ్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ (జనంసాక్షి) :** ఐపీఎల్ 2025లో భాగంగా మరో కీలక పోరుకు రంగం సిద్ధమైంది. ఆర్సీబీ వర్సెస్ పంజాబ్ కింగ్స్ తలపడేందుకు రెడీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ కీలక పేసర్ అర్షదీప్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పంజాబ్ జట్టుతో తన ప్రయాణం ఎలా సాగుతోంది, కెరీర్ ప్రారంభంలోనే జట్టు తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగించింది, సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్ కు తాను ఎలా ఫీల్ అవుతాడో అన్నీ చెప్పుకొచ్చాడు. 'కాండిడ్ విత్ కింగ్స్' అనే కార్యక్రమంలో వీటి గురించి మాట్లాడాడు. తన కెరీర్ ప్రారంభ దశ నుంచే జట్టులో కీలకమైన బాధ్యతలు అందుకున్నట్లు అర్షదీప్ సింగ్ తెలిపాడు. "పంజాబ్ కింగ్స్‌కు వచ్చిన తొలి సంవత్సరం మినహా.. ఆ తర్వాత అంత నాకు నేను ఓ సీనియర్ లా భావిస్తూ కెరీర్ లో ముందుకు సాగాను. గత ఏడు సంవత్సరాలుగా ఈ జట్టుతో నాకు మంచి అనుబంధం ఏర్పడింది. తొలి ఏడాది గడిచాక.. నాకు పెద్ద బాధ్యతలు అప్పగించారని నాకు నేనే అనుకుంటూ ఆడటం ప్రారంభించాను. ఇది నన్ను ఆటగాడిగా, వ్యక్తిగా ఎదగడానికి ఎంతగానో సాయపడింది." అని పేర్కొన్నాడు. కెరీర్ ప్రారంభంలోనే వృద్ధి చెందడం.. ఆట పట్ల తన విధానాన్ని, దృక్పథాన్ని ఎంతో మార్చిందని.. ముఖ్యంగా తీవ్ర ఒత్తిడి పరిస్థితుల్లో ఎలా ఉండాలనేది నేర్పించిందో వివరించాడు: "నా పాత్రలో వృద్ధి, కెరీర్ లో ఎదుగుదల త్వరగా వచ్చింది. దీంతో కీలక సమయాల్లో తప్పులు ఎలా చేయకుండా ఉండాలో తెలుసుకున్నాను. పక్కా ప్రణాళిక ప్రకారం పని చేయకపోతే జట్టు తీవ్ర ఇబ్బందుల్లో పడుతుందని తెలుసుకున్నాను. అందుకే తక్కువ సమయంలోనే బాధ్యతాయుతంగా మారి, నన్ను నేను సీనియర్‌గా భావించుకోవడం, వారిలా ఆలోచించడం ప్రారంభించాను." అని చెప్పుకొచ్చాడు. సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్‌ను తాను ఎలా స్వీకరిస్తాడో చెప్పాడు అర్షదీప్ సింగ్.

# ఢిల్లీ క్యాపిటల్స్‌కు బీసీసీఐ షాక్



**న్యూఢిల్లీ (జనంసాక్షి) :** ఢిల్లీ క్యాపిటల్స్ బుధవారం సూపర్ ఓవర్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. అయితే ఈ మ్యాచ్ తర్వాత బీసీసీఐ ఢిల్లీ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్‌పై భారీ జరిమానా విధించింది. మ్యాచ్ జరుగుతున్న టైంలో అంపైర్‌తో ఆయన వాదించారు, ఆ వీడియో కూడా వైరల్ అయింది. దీంతో చర్యలు తీసుకున్న బీసీసీఐ మునాఫ్ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరినామా విధించింది. ఐపీఎల్ విడుదల చేసిన ప్రకటనలో," బుధవారం అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీలో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్ సమయంలో ఐపీఎల్ నియమాలను ఉల్లంఘించినందుకు ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్‌పై మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించారు. అతనికి ఒక డిమెరిట్ పాయింట్ కూడా ఇచ్చారు. ఆట స్ఫూర్తికి వ్యతిరేకంగా మునాఫ్ పటేల్ ఆర్టికల్ 2.20 కింద లెవెల్ 1 నేరం చేసినట్లు అంగీకరించాడు. మ్యాచ్ రెఫరీ శిక్షను అతను అంగీకరించాడు. నియమాల లెవెల్ 1 ఉల్లంఘనకు, మ్యాచ్ రెఫరీ తీర్పే ఫైనల్."వీడియోలో మునాఫ్ పటేల్ నాలుగో అంపైర్‌తో ఏదో విషయం గురించి అసంతృప్తిగా ఉన్నట్లు, బిగ్గరగా వాదించినట్లు కనిపిస్తోంది. మునాఫ్ బౌండరీ లైన్‌లో కూర్చొని ఉన్నాడు, ఢిల్లీ ఆటగాళ్ళు కొందరు డ్రింక్ బాటిల్స్‌తో నిలబడి ఉన్నారు. డ్రింక్స్‌తో ఆటగాళ్లను గ్రౌండ్‌లోకి అనుమతి ఇవ్వకపోవడంపై మునాఫ్ అంపైర్‌తో వాగ్వాదానికి దిగినట్టు తెలుస్తోంది. వాళ్ల ద్వారా కీలకమైన సందేశాన్ని మైదానంలో ఉన్న కెప్టెన్‌కు చేరవేయాలనుకున్నాడు కానీ అది వీలుపడలేదు. అయితే ఢిల్లీ క్యాపిటల్స్ తమ అద్భుతమైన బౌలింగ్ ద్వారా ఈ మ్యాచ్‌ను గెలుచుకుంది. రాజస్థాన్ చివరి ఓవర్‌లో గెలవడానికి 9 పరుగులు అవసరం, కానీ స్టార్క్ భయంకరమైన బౌలింగ్‌తో జట్టు విజయాన్ని అడ్డుకున్నాడు. ఆ తర్వాత జరిగిన సూపర్ ఓవర్‌లో స్టార్క్ కేవలం 11 పరుగులు ఇచ్చాడు, దాన్ని ఢిల్లీ 4 బంతుల్లో ఛేదించి అద్భుతమైన విజయం సాధించింది.సూపర్ ఓవర్‌లో రాజస్థాన్ రాయల్స్ ను ఢిల్లీ క్యాపిటల్స్ ఓడించింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో, ఢిల్లీ మొదట ఆడి 188 పరుగులు చేసింది, దానికి ప్రతిస్పందనగా యశస్వి జైస్వాల్, నితీష్ రాణా రాజస్థాన్ జట్టు తరపున అర్ధ సెంచరీలు సాధించారు. కానీ తర్వాత బ్యాటర్లు సరిగా ఆడకపోవడంతో నిర్ణీత 20 ఓవర్లలో 188 పరుగులు మాత్రమే చేయగలిగింది. అటువంటి పరిస్థితిలో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లింది. దీనిలో రాజస్థాన్‌ను ఢిల్లీ 2 పరుగుల తేడాతో ఓడించింది.మ్యాచ్ తర్వాత మాట్లాడిన సంజూ సామ్‌సన్ మాట్లాడుతూ.. ఈ ఓటమిపై ప్రభావం ఎలా ఉంటుందో రేపు చూద్దామన్నాడు. నిజంగా బాగా బౌలింగ్ చేసామని. అయితే ఢిల్లీ కొన్ని సార్లు ఆధిపత్యం చూపిందని తెలిపాడు. మ్యాచ్ ఇలా సూపర్ ఓవర్ రావడానికి బౌలర్లు, ఫీల్డర్లదే క్రెడిట్ అన్నారు. కచ్చితంగా గెలుస్తామని అనుకున్న టైంలో స్టార్క్ వేసిన ఓవర్ మ్యాచ్‌ను మార్చేసిందని అభిప్రాయపడ్డాడు. సూపర్ ఓవర్‌కు మ్యాచ్ వచ్చేసరికి గట్టిగానే కొట్టాలని నిర్ణయించాం. కానీ అంతకంటే కఠినమైన ప్లాన్ వాళ్ల వద్ద ఉంది. మా నుంచి మ్యాచ్‌ను స్టార్క్ లాక్కున్నాడని అన్నాడు.

# స్టార్క్ వల్లే ఓడిపోయే మ్యాచ్‌లో గెలిచాం

- ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్



**న్యూఢిల్లీ (జనంసాక్షి) :** మిచెల్ స్టార్క్ అద్భుత బౌలింగ్‌తోనే ఓడిపోయే మ్యాచ్‌లో విజయం సాధించామని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ అన్నాడు. అద్భుతమైన యార్కర్లతో మిచెల్ స్టార్క్ తమకు విజయాన్ని అందించాడని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో బుధవారం సూపర్ ఓవర్‌కు దారి తీసిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన అక్షర్ పటేల్.. ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో గెలవడం సంతోషంగా ఉందని చెప్పాడు.'అంతా బాగుంది. ముగింపు అదిరింది. మాకు దక్కిన ఆరంభం.. పవర్ ప్లేలో మేం ధారళంగా పరుగులివ్వడంతో.. మేం కాస్త దూకుడుగా బ్యాటింగ్ చేయాల్సిందని నేను భావించా. కానీ టైమ్ ఔట్‌లో కేఎల్ రాహుల్, పోరెల్.. పిచ్ బ్యాటింగ్‌కు కఠినంగా ఉందని చెప్పారు. 12, 13వ ఓవర్‌లో మాకు మూమెంటమ్ లభించింది. చివరికి మేం మంచి లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందు ఉంచాం. వికెట్ కాస్త స్టిక్కీగా ఉంది. కొత్త బ్యాటర్లకు వేగంగా పరుగులు చేయడం కష్టమైంది.రాజస్థాన్ పవర్ ప్లేలో వేగంగా పరుగులు చేసింది. దాంతో మాలో కాస్త ఆందోళన నెలకొంది. మేం వెంటనే టైమ్ ఔట్ తీసుకున్నాం. మా వాళ్లకు ఒక్కటే చెప్పా. ఈ లక్ష్యాన్ని ఛేధించడం వారికి అంత సులువు కాదు. బౌండరీలు కొట్టడం చాలా కష్టం. కాబట్టి మనం మనమీద నమ్మకం ఉంచి వికెట్ తీసే ప్రయత్నం చేయాలి. నేను చెప్పినట్లుగానే సెట్ బ్యాటర్లు ఔటైన తర్వాత మాకు కొన్ని వికెట్లు దక్కాయి. కొత్త బ్యాటర్లు కంగారు పడ్డారు. వేగంగా పరుగులు చేయాలనే ఆలోచనతో మూల్యం చెల్లించుకున్నారు.ఈ ఏడాది నేను పెద్దగా రాణించలేదు. కానీ జట్టు విజయాలు సాధిస్తుండటంతో నా ఆత్మవిశ్వాసం సన్నగిల్ల లేదు. కానీ నేను నాయకుడిగా జట్టు విజయాల్లో భాగం కావాలని భావించాను. నేను నా విధానంపై ఫోకస్ పెట్టాను. దాంతో ఈ రోజు బ్యాటింగ్, బౌలింగ్‌లో రాణించగలిగాను. ఫైనల్ ఓవర్‌లో స్టార్క్ మాత్రమే రాణించగలడని నేను నమ్మాను. అతనే మమ్మల్ని గేమ్‌లోకి తీసుకొచ్చాడు. అతను 20వ ఓవర్‌తో పాటు సూపర్ ఓవర్ బౌలింగ్ చేశాడు. 12 బంతులకు 12 యార్కర్లు వేసాడు. అందుకే అతను ఆస్ట్రేలియా లెజెండ్ అయ్యాడు. గత మ్యాచ్ ఓడిపోవడం మాకు కలిసొచ్చింది.'అని అక్షర్ పటేల్ చెప్పుకొచ్చాడు. 18వ ఓవర్‌లో క్రీజులో సెట్ అయిన నితీష్ రాణాను ఔట్ చేసి మిచెల్ స్టార్క్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ ఓవర్‌లో 8 పరుగులు మాత్రమే ఇచ్చిన అతను ఆఖరి ఓవర్‌లో 9 పరుగులు ఇవ్వకుండా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కచ్చితమైన యార్కర్లతో మ్యాచ్‌ను టైగా మార్చాడు. సూపర్ ఓవర్‌లోనూ యార్కర్లతో రాజస్థాన్ బ్యాటర్లను ఒత్తిడికి గురి చేసి ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 188 పరుగులు చేసింది. అభిషేక్ పోరెల్(37 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 49), కేఎల్ రాహుల్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(2/32) రెండు వికెట్లు తీయగా.. మహీష్ తీక్షణ(1/40), వానిందు హసరంగా(1/38) చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 188 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(37 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 51), నితీష్ రాణా(28 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఢిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్(1/23), కుల్దీప్ యాదవ్(1/33), మిచెల్ స్టార్క్(1/36) తలో వికెట్ తీసారు.




# పదవి ఫస్ట్ పార్టీ నెక్స్ట్

## మేయర్ నీరజ రాజకీయ ప్రయాణంపై జనం వ్యంగ్యాస్త్రాలు

- భవిష్యత్తు చక్కబెట్టుకోవడంపైనే దృష్టంతా..
- ప్రధాన ప్రతిపక్షం ఆరోపణలకు సమధానాలేవీ..?

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :**

**రాజకీయాల్లో ఒక నాయకుడికి గుర్తింపు తన పదవే. అలాంటి పదవి కోసం నాయకులు ఇంతకైనా దిగజారుతారు. నమ్ముకున్న కార్యకర్తలను, ఉన్నత పదవులు ఇచ్చి గౌరవించిన పార్టీని సైతం తృణప్రాయంగా వదిలేసి అధికార దాహంతో పార్టీ మారతారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ ఖమ్మం మేయర్ నీరజ అని ఖమ్మంలో విస్తృత చర్చ సాగుతోంది. నాడు తెలుగుదేశం పార్టీలో ఉన్న, నిన్న బీఆర్ఎస్ పార్టీలో మేయర్ పదవి చేజిక్కించుకున్నా, అదే పదవిని కాపాడుకునేందుకు నేడు కాంగ్రెస్ పార్టీలోకి బిటి బ్యాచులా రంగ ప్రవేశం చేసినా ఆ పదవి కోసమే. మరో సంవత్సరకాలంలో మేయర్ పదవి కాలం పూర్తవుతున్నప్పటికీ ఆమె పదవిని కాపాడుకునేందుకు, రాజకీయంగా తన భవిష్యత్తును చక్కబెట్టుకునేందుకు నాటి మంత్రి అజయ్, పార్టీ బీఆర్ఎస్ ను మోసం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.**

మేయర్ నీరజ అధికార కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ పూర్తిస్థాయిలో ఆ పార్టీ కార్యకర్తల మారలేకపోయారనేది ఖమ్మంలో జరుగుతున్న ఒక చర్చ. పార్టీలో మొదటి నుండి ఉన్న కార్యకర్తలను కలుపుకొని పోవడంలో ఆమె వెనుకబడ్డారు. మేయర్ వైఖరితో మహిళా కార్యకర్తలు, నాయకులు కొందరు విసుగు చెందడమే కాకుండా ఆమె నాయకత్వం పట్ల విముఖత వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నాటి అధికార పార్టీకి ఎదురొడ్డి పోరాడటమే కాకుండా, కేసులను సైతం ఎదుర్కొన్న పలువురు మహిళ నేతలను సైతం ఆమె లెక్క చేయడం లేదని జనంసాక్షి వద్ద ఆవేదన వెలిబుచ్చారు. మేయర్ పదవిలో ఆయా నాయకులతో కలిసి డివిజన్లో పర్యటించే మంచి సాంప్రదాయాన్ని సైతం ఆమె అంతగా పాటించడం లేదు. దీనివల్ల ఖమ్మంలో మేయర్ నీరజకు, పాత కాంగ్రెస్ కాపులకు మధ్య పూడ్చలేని అగాధం ఏర్పడినట్లు కింది స్థాయి కార్యకర్తల్లో సైతం చర్చ సాగుతోంది.

**పార్టీ వాయిస్ నిల్**

సహజంగా రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సర్వసాధారణం. ముఖ్యంగా తమ పార్టీపై ప్రత్యర్థి వర్గం విమర్శలు చేసినప్పుడు అధికార పార్టీ వారు ఆ విమర్శలను తిప్పి కొట్టాలి. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడమే కాకుండా ప్రభుత్వాన్ని రక్షించే ప్రయత్నం చేయాలి. అయితే ఖమ్మంలో మాత్రం పార్టీ వాయిస్ వినిపించడంలో వెనుకబడిపోయింది. స్వయంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యర్థుల విమర్శలకు సమాధానం చెప్పటం మినహాయిస్తే, బాధ్యతాయుతమైన మేయర్ పదవిలో ఉన్న నీరజ మాత్రం బిఆర్ఎస్ పై ఎలాంటి రాజకీయ విమర్శలు చేయడం లేదనేది బహిరంగ సత్యం. అందుకు కారణం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీపై ఆమెకి ఉన్న వ్యక్తిగత అభిమానం కూడా కారణం కావచ్చనేది ప్రజల్లో సాగుతున్న ప్రచారం. తనకు మేయర్ పదవి ఇచ్చారన్న కృతజ్ఞత ఆమెలో ఇంకా ఉందనడానికి ఇదొక నిదర్శనంగా నిలుస్తోంది. ఈ పరిస్థితులు ఇలానే కొనసాగితే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి మరి నీ ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

# బిజెపిని ఓడించడమే మా ప్రథమ లక్ష్యం

- కేసులతో కాంగ్రెస్ అగ్రనేతలను ఇరికించేయత్నం
- ఈడీ కార్యాలయం ముందు ధర్నాలో మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్, ఏప్రిల్17 (జనంసాక్షి) :** బీజేపీని ఓడగొట్టడమే మా లక్ష్యం అని కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చెప్పారు. నేషనల్ హెరాల్డ్ కేసు చార్జ్‌షీట్‌లో రాహుల్ గాంధీ, సోనియాగాంధీల పేర్లు చేర్చడంపై కాంగ్రెస్ శ్రేణులు అగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వెంకట్, మాజీ ఎంపీ విహెచ్‌తో పాటు- తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ తప్పుడు వ్యవహారాలపై పోరాటం చేస్తుందని ప్రకటించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోడీకి తగిన సందేశాన్ని పంపినట్లు ఆమె తెలిపారు. మోడీ సర్కార్ కక్షపూరిత రాజకీయాలు చేస్తూ, రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చింది. ఇప్పుడు దేశంలో ఆందోళన పరిస్థితి నెలకొంది. భవిష్యత్తు తరానికి మంచి జరుగుతుందో లేదో అనే భయం ప్రజల మదిలో పెరిగిందన్నారు. కుంభమేళా సందర్భంలో కూడా కుల వివక్ష చూపించారని మండిపడ్డారు. హిందూ రాష్ట్రంలో పేద గుడిసెలో నివసించే ప్రజలను చెత్త వేసేదగ్గర, డంపింగ్ యార్డ్ వద్ద ఉంచుతారు. ఈ సమయములో వారు హిందువులా కాకుండా మానవత్వాన్ని కోల్పోతారని ఆమె అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడినప్పుడు, కేంద్రం వారిని ఈడీ కేసులతో వేధించడంతో పాటు విచారణలు పెట్టి హరితమైన పరిస్థితులను తయారు చేస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కులగణన , ఎస్సీ వర్గీకరణలాగా రాహుల్ గాంధీ దేశమంతటా ఇదే విధానం కోరుకుంటు-న్నారని ఆమె తెలిపారు. ఈ దేశంలో సమానత్వాన్ని, సామాజిక న్యాయం అందించాలంటే కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె అన్నారు. నేషనల్ హెరల్డ్, ఒక నాన్ ప్రాఫిట్ సంస్థగా, అవినీతి లావాదేవీలు జరపలేదని చెప్పడం వాస్తవమేనని, కానీ ఈడీ మాత్రం మనీలాండరింగ్ కేసులు ఎక్కించేసిందని ఆమె మండిపడ్డారు. ఇటు-వంటి పరిస్థితులు గతంలో కూడా ఉండే, అప్పట్లో ఇందిరా గాంధీ పోరాటం చేశారు. ఇప్పుడు మన వంతు అని ఆమె వ్యాఖ్యానించారు. ట్రంప్ నిర్ణయాలపై మోడీ ఎందుకు మౌనంగా ఉంటు-న్నారు? ఆయన ట్రంప్ స్నేహితుడే కదా. అయితే, ట్రంప్ నిర్ణయాలతో దేశానికి నష్టం జరుగుతుంటే మోడీ ఎందుకు మాట్లాడకుండానే ఉంటారు? అని ఆమె ప్రశ్నించారు. ధనికుడు అయినా, పేదుడు అయినా, వారి ఓటు- విలువ ఒక్కటే అని, సామాజిక న్యాయం అందరికీ సమానంగా అందాలంటే, కొత్త నినాదంతో ముందుకు సాగాలన్నారు అదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆమె తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా పోరాటమని ఆమె ఉద్ఘాటించారు.

# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్‌మార్కెట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్17 (జనంసాక్షి) :** భారత స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాలతో ముగిశాయి. ఈ ఉదయం నుంచీ ఏకబిగిన పెరుగుతూ పోయాయి. ఉదయం సెన్సెక్స్, నిఫ్టీ, సూచీలు స్వల్ప నష్టాల్లో ఉన్నా.. తర్వాత నుంచి భారీగా పరుగులు పెట్టాయి. ఒక దశలో నిఫ్టీ 23,861 పాయింట్ల దగ్గర గరిష్టాన్ని తాకింది. సెన్సెక్స్ 78, 566 పాయింట్ల గరిష్టానికి వెళ్లింది. మార్కెట్లు- ముగిసే సమయానికి సెన్సెక్స్ 1508.91 పాయింట్లు- (1.96 శాతం) లాభంతో.. 78,553.20 వద్ద, నిఫ్టీ 414.45 పాయిం(1.77శాతం) లాభంతో.. 23,851.65 పాయింట్ల వద్ద నిలిచాయి. బ్యాంక్ నిఫ్టీ 1,172.45 పాయింట్లు- పెరిగింది. ఆటో, ఫార్మా, ఫైనాన్షియల్ కంపెనీ స్టాక్స్ భారీ ర్యాలీ తీశాయి. దాదాపు 2340 షేర్లు ఇవాళ పుంజుకోవడం విశేషం. 1468 షేర్లు క్షీణించాయి. 149 షేర్ల విలువలో ఎలాంటి మార్పు లేకుండా స్తబ్దుగా ఉన్నాయి. టెలికాం, ÷ఖ బ్యాంక్, ఆయిల్ గ్యాస్, ఫార్మా, ఆటో, ఎనర్జీ, ప్రైవేట్ బ్యాంక్ 1-2 శాతం పెరిగాయి. అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ఇఊ÷ూ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.5 శాతం పెరిగాయి. భారతీ ఎయిర్-టె-ల్, ఒఈఒఈఒ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎటర్నల్ నిఫ్టీలో ప్రధానంగా లాభాలను ఆర్జించగా, విప్రో, హీరో మోటోకార్ప్, -టె-క్ మహీంద్రా, కోల్ ఇండియా ఇంకా జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నష్టపోయాయి.

# ఎకో టూరిజంపై వేగంగా అడుగులు వేయండి

- పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు అవసరం
- అటవీ శాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం
- తెలంగాణ సెక్రటేరియట్‌లో హరిత నిధి రివ్యూ సమావేశం



**హైదరాబాద్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** తెలంగాణలో ఎకో టూరిజంపై వేగంగా అడుగులు వేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆదేశించారు. విదేశీయులను కూడా ఆకర్షించే విధంగా ప్రణాళికలు రూపకల్పన చేయాలని సూచించారు. దీనికి సంబంధించి అటవీ, టూరిజం, పరిశ్రమల శాఖలతో కూడా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు కీలకమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. గురువారం తెలంగాణ సచివాలయంలోని అటవీ మంత్రి శాఖ పేషిలో 'తెలంగాణ హరిత నిధి' రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్(హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్ఎం డోబ్రియాల్, పీసీసీఎఫ్(వైల్డ్ లైఫ్) ఏలూ సింగ్ మేరు, డాక్టర్ సువర్ణ(క్యాంపా), సీసీఎఫ్ డాక్టర్ జి. రామలింగం(సోషల్ ఫారెస్టు), డాక్టర్ బీమా నాయక్, డాక్టర్ ప్రభాకర్,(సీసీఎఫ్), పలు జిల్లాల డీఎఫ్ఓలు, ఆర్థిక శాఖ సహా ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హరితనిధి వినియోగంపై సమగ్ర చర్చించారు. నర్సరీలను ఏర్పాటు చేయడం, మొక్కలు నాటడం, నీళ్ల పోయడం, సంరక్షించడం, మొక్కల లెక్కలు తేల్చడం, పచ్చదనంపై అవగాహన పెంచే కార్యక్రమాలు, ప్రణాళికల రూపకల్పన, అమలు, పర్యవేక్షణ వంటి అవసరాలకు మంత్రి సురేఖ ప్రత్యేక సూచనలు చేశారు. 2024-25 హరిత నిధి బడ్జెట్, 2025-26 బడ్జెట్ మీద మంత్రి అనుమతులను అధికారులు స్వీకరించారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ... కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి, మన రాష్ట్రం పట్ల చాలా సానుకూలంగా ఉన్నారని గుర్తు చేశారు. ఏమైనా పెండింగ్ అంశాలు ఉంటే త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫారెస్ట్ ఫైర్స్ మీద కూడా సమావేశంలో చర్చ జరగ్గా వాటిని తగ్గించేందుకు ప్రస్తుతం అవలంభిస్తున్న విధానాలపై మంత్రి ఆరా తీశారు. వీటిపై రానున్న రోజుల్లో మరింత శాస్త్రీయంగా ముందుకు వెళ్ళేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.

**వానరాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు**

రాష్ట్రంలో వానరాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఒకసారి వనాలను వీడిన వానరాలు మళ్ళీ అడవి బాట పట్టవని, అందువల్ల వాటి కోసం కొన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. హరిత నిధిలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీలలో ఇచ్చే మొక్కల్లో ఎక్కువగా వానరాలు తినే మొక్కలు అందజేయాలని సూచించారు. దాని వల్ల వాటిని సంరక్షించినట్లు అవుతుందని చెప్పారు. ఈ విషయంపై సమగ్రంగా నివేదికలు తయారు చేసుకోని ముందుకు వెళ్ళాలని అన్నారు.

# ప్రజల దృష్టి మరల్చేందుకే..

- బీజేపీ కక్షపూరిత రాజకీయాలు సరికాదు
- టీపీసీసీ ధర్నాలో మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే భారతీయ జనతా పార్టీ(బీజేపీ) కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఈడీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. 12 ఏళ్ల కిందటి కేసును ఇప్పుడు తెరపైకి తీసుకురావడం వెనుకున్న ఆంతర్యమేంటని ప్రశ్నించారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ధరల పెరుగుదల, అంతర్జాతీయ స్థాయిలో తగ్గుతున్న రూపాయి విలువ, నిరుద్యోగం తదితర సమస్యలపై నిలదీస్తున్నందుకే కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను బీజేపీ టార్గెట్ చేసిందన్నారు. స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను పణంగా పెట్టిన గాంధీ కుటుంబంపై రాజకీయ దురుద్దేశంతోనే తప్పుడు కేసులు పెట్టారన్నారు. పార్టీ ఆత్మస్థైర్యం దెబ్బ తీసేలా రాజకీయ ప్రతీకార చర్యలకు పాల్పడుతుందన్నారు. కక్షాపూరిత రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఎన్ని కేసులు పెట్టినా.. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

# వెయ్యి కిలోల బంగారాన్ని కరిగించారు

- దేవాలయాల్లో భక్తుల కానుకగా ఇచ్చిన పసిడిని కరిగించి డిపాజిట్
- తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం



**చెన్నై, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** తమిళనాడులోని వివిధ ఆలయాలకు చెందిన బంగారాన్ని ప్రభుత్వం కడ్డీల రూపంలోకి మార్చింది. దీనిని ఆయా బ్యాంకుల్లో నిల్వ చేశారు. 21 ఆలయాలకు భక్తులు సమర్పించిన, నిరుపయోగంగా ఉన్న 1,000 కిలోలకు పైగా బంగారు వస్తువులను కరిగించినట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. వాటిని 24 క్యారట్ల కడ్డీలుగా మార్చి బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు- తెలిపింది. తద్వారా ఏటా రూ.17.81 కోట్లు వడ్డీ రూపంలో ఆదాయం వస్తోందని ప్రభుత్వం వెల్లడించింది. పెట్టుబడి ద్వారా వచ్చే వడ్డీని సంబంధిత ఆలయాల అభివృద్ధికే వినియోగిస్తామని తమిళనాడు ప్రభుత్వం పేర్కొంది. హిందూ , దేవాదాయ శాఖకు సంబంధించిన ఓ విధానపర పత్రాన్ని మంత్రి శేఖర్ బాబు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు ఒకరు చొప్పున ముగ్గురు రిటైర్డ్ న్యాయమూర్తులతో కమిటీలను ఏర్పాటు- చేశామన్నారు. తిరుచ్చిరాపల్లి జిల్లాలోని మరియమ్మన్ ఆలయం నుంచి గరిష్ఠంగా 424 కేజీల బంగారం వచ్చినట్లు- ప్రభుత్వం వెల్లడించింది. హెచ్ఆర్‌సీఈ శాఖ నియంత్రణలో ఉన్న ఆలయాల్లో నిరుపయోగంగా ఉన్న వెండి వస్తువులను కూడా కరిగించేందుకు అనుమతి ఇచ్చామని తెలిపింది. నిరుపయోగంగా ఉన్న వెండి, బంగారాలతో వడ్డీ ద్వారా ఆదాయం సమకూర్చాలన్నదే తమ లక్ష్యమని ప్రభుత్వం వెల్లడించింది. దీంతో ఆలయాల అభివృద్ధికి అవకాశం ఏర్పడనుందని పేర్కొంది.

# అకారణంగా సిజేరియన్లు చేస్తున్న ప్రయివేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** అకారణంగా సిజేరియన్లు చేస్తున్న ప్రయివేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కోటీలోని టీజీఎంఎస్‌డీసీ కార్యాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇందుకోసం సి - సెక్షన్ ఆడిట్‌ను మరింత పక్కడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ దవాఖాన్లలో నార్మల్ డెలివరీల సంఖ్యను మరింత పెంచాలన్నారు. నార్మల్ డెలివరీ వల్ల కలిగే లాభాలను, సి సెక్షన్ వల్ల జరిగే నష్టాలను యాంటి నాటల్ చెకప్స్ సమయం నుంచే గర్భిణులకు, వారి కుటుంబ సభ్యులకు వివరించాలన్నారు. నార్మల్ డెలివరీల సంఖ్య పెంచేందుకు, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పనిచేస్తున్న నర్సులకు మిడ్ వైఫరీ ట్రైనింగ్ ఇప్పించాలని సూచించారు. మాతా, శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో వసతులను మరింత మెరుగు పర్చాలని, ప్రభుత్వ హాస్పిటళ్లలో డెలివరీ చేయించుకునేలా గర్భిణులను ప్రోత్సహించాలని ఆదేశించారు. ఎండలు, అధిక ఉష్ణోగ్రతల వల్ల హాస్పిటల్స్‌లో గర్భిణులు, బాలింతలు, పిల్లలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని హాస్పిటల్స్‌లో ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన వార్డులలో ఏసీలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫైర్ సేఫ్టీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియపై మంత్రి ఆరా తీశారు. గతేడాది 8 వేలకు పైగా పోస్టులను భర్తీ చేశామని, మరో 6200లకు పైగా పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఇందులో డాక్టర్, ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్, మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంట్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ తదితర పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులన్నింటికీ రాత పరీక్షలు పూర్తి కాగా, వెంటనే ఫలితాలు విడుదల చేసి, నెల రోజుల్లో భర్తీ ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర సిబ్బందికి సకాలంలో ప్రమోషన్లు ఇవ్వాలని అధికారులకు మంత్రి సూచించారు. ప్రమోషన్ల ద్వారా ఖాళీ అయిన పోస్టుల భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు.

# ఢిల్లీలో సింగరేణి సిఎండి సమావేశం

(ప్రత్యేక ప్రతినిధి/ జనంసాక్షి)

గురువారం ఢిల్లీ లో జరిగిన సీఎం పీఎఫ్ బోర్డు సమావేశంలో కొత్తకాపు లక్ష్మారెడ్డి కనీస పెన్షన్ ను 5 వేలకు పెంచాలని, ఎప్టిఎల్ 1971 పింఛను దారులకు ప్రస్తుతమున్న వేయి రూ.కనీస పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.పరిశీలిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.ఈటిఎల్ (ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్) లో పెట్టుబడుల శాతాన్ని 7 నుండి 10 వరకు పెంచేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సీఎంపిఎఫ్ హెడ్డాఫీస్ లో కూడా పెట్టుబడులను అజమాయిషీ చేసే యంత్రాంగం కూడా ఉండాలని సూచించారు.నూటికి నూరు శాతం ఆన్లైన్ పద్ధతి అమలు అయ్యేటట్లు చూడాలని కోరగా,వచ్చే మే నెలాఖరు వరకు పూర్తయ్యేటట్లు చూస్తామని బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి చెప్పారు. కోలిండియ నిర్ణయించినట్లు సింగరేణి యాజమాన్యం కూడా పెన్షన్ ఫండ్ లో ప్రతి బొగ్గు టన్ను పైన 20 రూ.జమచేయాలని బోర్డు సభ్యులందరూ సూచించగా,సింగరేణి సిఎండి బలరాం నాయక్ అంగీకరించారు.

# జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

- దాల్మియా సిమెంట్ ఆస్తులను అటాచ్ చేసిన ఇడి

**అమరావతి, ఏప్రిల్17 (జనంసాక్షి) :** జగన్ అక్రమాస్తుల కేసులో కీలకపరిణామం చోటుచేసుకుంది. దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌అటాచ్ చేసింది. రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తెలిపింది. కడప జిల్లాలో 417 హెక్టార్ల సున్నపురాయి గనులను అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు లీజుకిచ్చింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నాయని సీబీఐ గతంలోనే ఆరోపించింది. జగన్‌తో కలిసి దాల్మియా సిమెంట్స్ అక్రమంగా సున్నపురాయి గనుల లీజులు పొందినట్లు సీబీఐ 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ధి పొందినట్లు అందులో పేర్కొంది. రఘురామ్ సిమెంట్స్‌లో రూ.95 కోట్ల విలువైన షేర్లు, రూ.55 కోట్లు- హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు- అభియోగం మోపింది. సీబీఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన అస్తులను అటాచ్ చేసింది.

# మోడీ పర్యటనతో ఏర్పాట్లలో ఏపీ ప్రభుత్వం

- మే 2న పనుల పునఃప్రారంభానికి రానున్న ప్రధాని

**అమరావతి, ఏప్రిల్17 (జనంసాక్షి) :** రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించ నున్నారు. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీ-ని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు- చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రముఖులు, ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని వెల్లడించారు.

# దుబాయి హతుల వారసులకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు

- జపాన్ పర్యటన నుంచి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి
- మృత దేహాలను త్వరగా స్వదేశానికి తెప్పించాలని అధికారులను ఆదేశించిన సీఎం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఇటీవల దుబాయిలో హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ యువకుల కుటుంబ సభ్యులకు ఔట్ సోర్సింగ్ లో ఉద్యోగాలు ఇవ్వాలని జపాన్ పర్యటన నుంచి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన అష్టపు ప్రేమ్ సాగర్ తో పాటు, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేట కు చెందిన స్వర్గం శ్రీనివాస్ లు దుబాయి లో హత్యకు గురైన విషయం తెలిసిందే. దుబాయి నుంచి మృత దేహాలను త్వరగా స్వదేశానికి తెప్పించడానికి చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దుబాయి లోని భారత రాయబార కార్యాలయానికి, ఢిల్లీ లోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖలు రాశారు. ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్ బృందం, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి లు మృతుల కుటుంబాలను పరామర్శించారు.

# గాంధీలది త్యాగాల కుటుంబం

- వారిపై ఛార్జిషీట్ దుర్మార్గం
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్




**హైదరాబాద్, ఏప్రిల్17 (జనంసాక్షి) :** దేశాభివృద్ధి కోసమే త్యాగం చేసిన గాంధీ కుటుంబం నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో కక్ష సాధింపులకు గురవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలర్పించి, దేశంలో ప్రజాస్వామికంగా పరిపాలన కొనసాగించిన కాంగ్రెస్ నాయకత్వం అవినీతికి పాల్పడదలుచుకుంటే వారి చేతిలో ఉన్న అధికారంతో గాంధీ కుటుంబం ఎక్కడో ఉండేదని అన్నారు. హైదరాబాద్ ఇడి కార్యాలయంముందు ధర్నాలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాజకీయంగా కాంగ్రెస్‌ను ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు నరేంద్రమోదీ పాల్పడుతున్నారని విమర్శించారు. తమ పార్టీ అగ్రనేతలు అడిగిన ప్రశ్నలకు మోదీ జవాబు చెప్పలేక కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలనే కుట్రతో ఇలాంటి వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ, ఈడీల మీద ఆధారపడే మోదీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. మిత్రపక్షాలకు సంబంధించిన నేతలు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా, రాజకీయంగా ప్రత్యర్థులను కక్ష సాధింపు చేసే ధోరణి మంచిది కాదని హితవు పలికారు. దేశం మొత్తం గాంధీ కుటుంబానికి అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక చార్జిషీట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీని చేర్చడంపై కాంగ్రెస్ నేత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనకు పిలుపునిచ్చింది.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370